www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 06 శనివారం, సెప్టెంబర్ 28, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

### 36 మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు

- మృతుల్లో ఆరుగురు చిన్నారులు ఉన్నట్లు గుర్తింపు
- క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు
- ఘటనపై సిఎం స్టాలిన్ ఆగ్రహం..సహాయక చర్యలకు ఆదేశం
- ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి


2లో



## 16న ప్రధాని మోడీ రాక - కర్నూలులో జిఎస్టీపై ర్యాలీ

**అమరావతి, సెప్టెంబర్ 27:-** ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. శ్రీశైలం మల్లికార్జునస్వామిని ఆయన దర్శించుకోనున్నారు. కర్నూలులో మోదీతో కలిసి కూటమి నేతల రోడ్‌షో ఉండనుంది. జీఎస్టీ సంస్కరణలపై మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు మోదీ పర్యటన వివరాలను మంత్రి నారా లోకేశ్ శాసనమండలి లాబీలో మంత్రులు, ఎమ్మెల్సీల వద్ద ప్రస్తావించారు.

## హైదరాబాద్ వరద బాధితులకు అండ

### జనసేన కార్యకర్తలకు పవన్ ఆదేశం


2లో



## ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

- పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక
- గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వరద
- మూసీ ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన
- ఎంజిబిఎస్ సందర్శించి పరిస్థితిపై ఆరా



**హైదరాబాద్,సెప్టెంబర్27:** భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో మూసీనది ఉధృతంగా ప్రవహిస్తున్నది. హిమాయత్‌సాగర్ గేట్లు- ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. దీంతో బాపూఘాట్ నుంచి దిగువ ప్రాంతాలను వరద ముంచెత్తింది. పురానాపూల్ వద్ద 13 అడుగుల మేర ప్రమాదకరంగా మూసీ ప్రవహిస్తున్నది. ఎంజీబీఎస్‌ను వరద చుట్టుముట్టింది. బస్టాండ్ లోపలికి వెళ్లే రెండు బ్రిడ్జిలపై నుంచి వరద ప్రవహించింది. బస్టాండ్‌లో ప్లాట్‌ఫామ్‌లు వరద నీటితో మునిగిపోయాయి. చాదర్‌ఘాట్ లోయర్ బ్రిడ్జి పైనుంచి మూసీ వరద ప్రవహిస్తున్నది. ముసారంబాగ్ బ్రిడ్జి పైనుంచి మిగతా2లో...

## ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

- ఓట్ చోరీపై గ్రామాల్లో సంతకాల సేకరణ
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,సెప్టెంబర్27:** ఓటు చోరీతోనే మూడోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చారని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అదే ఓటు చోరీతో మూడోసారి కూడా ప్రధాని కాగలిగారని, ఓటుచోరీ జరిగిందనడానికి మిగతా2లో...

## బిసి రిజర్వేషన్లపై జివో

### - హైకోర్టులో విచారణ


2లో


2లో

## తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

- ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయి
- ప్రపంచ నగరాలతో పోటీపడుతున్న హైదరాబాద్
- టూరిజం కంక్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

## తెలంగాణలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

- నగర పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్
- హోంశాఖ ప్రత్యేక కార్యదర్శిగా సివి ఆనంద్
- ఆర్టీసీ ఎండిగా నాగిరెడ్డి నియామకం


2లో

## కుట్రపూరిత చర్యలతోనే ఎంజిబిఎస్ మునక

- వరద ప్రమాదం ఉన్నా వదలని జంటజలాశయాల నీరు
- పరివాహక ప్రజలను భయానికి గురిచేసేందుకు గేట్లు ఎత్తివేత
- మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,సెప్టెంబర్27:** సీఎం రేవంత్‌రెడ్డి పథకం ప్రకారమే ఎంజీబీఎస్‌ను ముంచారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. మూసీ ప్రాజెక్టు కోసమే సీఎం కిరాతకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరద హెచ్చరికలు ఉన్నా జలాశయాల నుంచి నీరు విడుదల చేయలేదని, ఉద్దేశ పూర్వకంగానే జంట జలాశయాల నుంచి నీరు వదల్లేదని ఆక్షేపించారు. మూసీ ప్రాంత వాసులను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు తెరిచారని విమర్శించారు. ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎంజీ బస్టాండ్ ఎందుకు మునిగిందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇకపోతే ఏ వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బాకీ పడ్డదో.. రేవంత్ సర్కార్‌ను నిలదీసి అడిగేందుకే ఈ బాకీ కార్డులకు రూపకల్పన చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర స్థాయి నాయకుల నుండి క్షేత్ర స్థాయి నాయకుల వరకు, అందరం రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఈ బాకీ కార్డులను తీసుకెళ్లి ఇస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల చేసిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి, ప్రజలను చైతన్య పరిచేందుకు ఈ బాకీ కార్డుల ద్వారా వినూత్న నిరసన కార్యక్రమం, ప్రచారం చేపట్టినట్లు- పేర్కొన్నారు. 100 రోజులు కాదు 700 రోజులైనా హామీలు అమలు చేయడం లేదు. వివిధ వర్గాలకు ఎంత బాకీ ఉన్నారో ఇందులో వివరించాం. 8 లక్షల పెండ్లిలు అయ్యాయి.. ఇప్పటి వరకు తులం బంగారం జాడనే లేదు. తొలి కేబినెట్ సమావేశంలోనే దీనిపై హామీ చట్టం తెస్తామన్నారు. కానీ ఆ ఊసే లేదన్నారు కేటీఆర్. మిగతా2లో...

## సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

- ఇంగ్లీష్ ఒక్కటే ఉంటే ఉద్యోగం రాదు
- యువతలో స్కిల్స్ కోసమే టాటా కన్సల్టెన్సీతో చర్చలు
- వారి సహకారంతోనే ఎటిసి సెంటర్లు ఏర్పాటు
- స్కిల్ ఉంటే జపాన్, జర్మనీల్లో ఉద్యోగావకాశాలు
- మల్లేపల్లి ఎటిసి సెంటర్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్






**హైదరాబాద్,సెప్టెంబర్ 27:**

కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ.3.50 లక్షలు జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈరోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు.

మిగతా2లో...

# హైదరాబాద్ వరద బాధితులకు అండ

## ● జనసేన కార్యకర్తలకు పవన్ ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 27:-** హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవాలని అభిమానులకు ఏపీ డిప్యూటీ- సీఎం, సినీనటుడు పవన్ కల్యాణ్ సూచించారు. జనసేన తెలంగాణ నాయకులు, శ్రేణులకు ఈమేరకు దిశానిర్దేశం చేశారు. వరద బాధితులకు ధైర్యం చెప్పి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. మూసీ వరద కారణంగా ఎంజీబీఎస్‌తో పాటు- పరిసరాలు నీటమునిగాయని పేర్కొన్నా రు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందని వివరిం చారు. ప్రభుత్వ సూచనలు, వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచించారు

# తెలంగాణలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 27:-** తెలంగాణలో భారీగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. ఆర్టీసీ ఎండిగా ఉన్న సజ్జన్నార్ తిరిగి నగర కమిషనర్‌గా నియమితులు అయ్యారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, ఫౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ అదనపు డిజీగా అనిల్ కుమార్, మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహన్, విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్ హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జి. వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ, ఏసీబీ జాయిం ట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా రవి గుప్తా నియమితులయ్యారు. తెలంగాణ డీజీపీగా ఇప్పటికే బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం నియమి ంచింది. అయితే, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు ఇటీవల వివాదాస్పదంగా మారింది. దీంతో అతడిపై తాజాగా బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్‌గా హరితను నియమించారు. ఇక, హైదరాబాద్ సీపీగా పని చేసిన సివిఆనంద్‌ను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. అతడికి హోంశాఖ సెక్రెటరీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# కుట్రపూరిత చర్యలతోనే ఎంజిబిఎస్ మునక

(మొదటి పేజీ తరువాయి)

అంగ వస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయింది అన్నట్టు పాలన ఉందన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ లేదు. కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు, ఆటో అన్నలకు దాదాపు రూ.24 వేలు, మహిళలకు నెలకు రూ.2500.. పెళ్లైన ఆడబిడ్డలకు తులం బంగారం, వృద్ధులకు నెలకు రూ.4 వేలు, చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిం దన్నారు.చాలా మందికి గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇవ్వడం లేదు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు.. ఉద్యమకారులకు 250 చ.గజాల స్థలం జాడే లేదు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఊసే లేదు. ఇలా తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలకు, ఈ కాంగ్రెస్ పడిన బాకీని తెలుపుతాం. మా మీద కేసులు పెట్టిన భయపడం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

# బిసి రిజర్వేషన్లపై జివో..హైకోర్టులో విచారణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 27:-** బీసీ రిజర్వేషన్ జీవో పై దాఖలైన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు శనివారం విచారణ జరిగింది. పిటిషనర్ తరఫున న్యాయవాది మయూర్ రెడ్డి వాదనలు వినిపించారు . అయితే, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున వర్చువల్‌గా అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సెక్షన్ 286 కింద 50శాతం మించరాదని పిటిషనర్స్ వాదించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు కూడా ఉన్నాయని న్యాయవాది మయూర్ రెడ్డి గుర్తుచేశారు. కాగా, అసెంబ్లీలో బీసీ బిల్ కోసం తీర్మానం చేశామని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. గవర్నర్ దగ్గర బిల్ పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ తీర్మానం ఫైనల్ చేసిందని.. అసెంబ్లీకి ఆ అధికారం ఉందని ఏజీ ఉద్ఘాటించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరపాలని ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి అవసరం లేదని ఏజీ స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఏజీకి 15 నిమిషాలు సమయం ఇచ్చింది హైకోర్టు. ప్రభుత్వం నిర్ణయం చెప్పాలని ఆదేశించింది. అక్టోబర్ 8వ తేదీ వరకు ఎన్నికలు నోటిఫికేషన్ ఇచ్చిన మెరిట్ ప్రకారం కేసు విచారిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది.

# ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ఇదే నిదర్శనమన్నారు. ఓటుచోరీని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బయటపెట్టారని చెప్పుకొచ్చారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు- చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ తాను సంతకం పెడుతున్నానని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కనీసం వందకి తగ్గకుండా సంతకాలను టీ-పీసీసీ చేపడుతుందని తెలిపారు. ఓట్ చోరీకి బీజేపీ పాల్పడిందని ఆరోపించారు. ఇవా(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఓటు- చోరీతోనే తెలంగాణలో బీజేపీ 8 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచారని తాను పాదయాత్రలో చెప్పానని అన్నారు. ఓటు- చోరీపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకు ఎందుకు స్పందించ లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంపీ ఈటల రాజేందర్ మూడు లక్షల ఓట్ల గెలుపు వెనుక ఓటు- చోరీ ఉందని ఆరోపించారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతమని చెప్పుకొచ్చారు మహేష్ ఓటు- చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటు-కి దెబ్బ తగులుతోందని చెప్పుకొచ్చారు.

# నేడు గ్రూప్-2 ఫలితాలు విడుదల

**హైదరాబాద్, సెప్టెంబర్ 27:-** తెలంగాణ గ్రూప్-2 అభ్యర్థులకు శుభవార్త వచ్చింది.. గ్రూప్-2 ఫలితాలు విడుదలు ముహూర్తం ఖరారైంది. ఆదివారం గ్రూప్-2 ఫలితాలు విడుదల కాబోతున్నాయి. 783 పోస్టుల తుది ఫలితాలను ఆదివారం మధ్యాహ్నం రిలీజ్ చేయాలని టీజీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. దసరా పండుగలోపే తుది ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందజేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

**చెన్నై, సెప్టెంబర్ 27:-** తమిళనాడులో గోరం జరిగింది. టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 36 మంది మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాల య్యాయి. క్షతగాత్రులను కరూర్ ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో పలువురు చిన్నారులు ఉన్నట్టు స్థానిక ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అనుకున్న సమయానికి ఆరు గంటలు ఆలస్యంగా వేదిక వద్దకు విజయ్ చేరుకోవడంతో ఆయనను చూసేందుకు ఒక్కసారిగా అభిమానులు ఎగబడ్డారు. దీంతో ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్నట్టు- తెలుస్తోంది. రాత్రి 7:45 గంటలకు ఈ తొక్కిసలాట చోటుచేసుకుంది. ర్యాలీలో 30,000 మందికి పైగా జనం పాల్గొన్నట్టు- చెబుతున్నారు. విజయ్‌ను చూసేందుకు ఒక భవంతి పిట్టగోడపై పలువురు చేరడంతో పిట్టగోడ కుప్పకూలిందని, దీంతో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. దీంతో కొంత గందరగోళం, తొక్కిసలాట జరిగిందని తెలుస్తోంది. దీంతో విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. వేదిక పైనుంచి తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో పాల్గొనేందుకు కరూర్‌కు మధ్యాహ్నం రావాలల్సి ఉంది. ఆలస్యంగా రావడంతో ఉదయం నుంచి వేచిచూస్తున్నజనం ఒక్కసారిగా ఎగబడడంతో తొక్కిసలాట చోటు-చేసుకుంది. కరూర్‌లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు 31 మంది మృతి చెందినట్టు- సమాచారం. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు-తెలుస్తోంది. వీరిలో పార్టీ కార్యకర్తలతోపాటు ఆరుగురు చిన్నారులు కూడా ఉన్నారు. పదివేల మందితో ర్యాలీకోసం టివికె అనుమతి తీసుకుంది. అయితే కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో వారిని నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో తొక్కిసలాట పరిస్థితి ఏర్పడింది. అనేక మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితి గమనించిన ఆయన.. ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. భారీ సమూహంలో అతికష్టం మీద అక్కడికి చేరుకున్న అంబులెన్సుల్లో బాధితులను ఆసుపత్రులకు తరలించారు. జనం భారీగా తరలిరావడంతో అంబులెన్స్‌లు వెళ్లడానికి కూడా దారిలేకుండా పోయింది. ఈ క్రమంలో తోణ సాయం అందక పలువురు మరణించారు. తమిళనాడులో తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. కరూర్‌లో ప్రచార సభలో దురదృష్టకర సంఘటన తీవ్రంగా కలచివేసింది. బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కష్ట సమయంలో వారికి మనోధైర్యం అందించాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'కరూర్ నుంచి వస్తోన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అన్ని రకాల సాయం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి, కలెక్టర్‌కు సూచించా. కరూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా. వైద్యులు, పోలీసులకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నానని ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇదిలావుటే పరిస్థితిని సమీక్షించేందుకు నేడు కరూర్‌కు సిఎం స్టాలిన్ రానున్నారు.

# సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ నగరంలోని మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 65 ఏటీసీలను వర్చువల్ గా ప్రారంభింప చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను ఏటీసీలుగా ప్రభుత్వం మార్చింది.. చదవుతో పాటు-విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించాలి అన్నారు. స్టూడెంట్స్‌కు చదువుతో పాటు- నైపుణ్యం కూడా అవసరం.. యువతలో నైపుణ్యాలు పెంపు కోసం టాటా సంస్థతో చర్చలు జరిపామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యల కోసమే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 2,400 కోట్ల ఖర్చు పెట్టి ఏటీసీలను అందుబాటులోకి తెచ్చాం.. సంకల్పం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.. టాటా సహకారంతో ఏటీ-సీలను అభివృద్ధి చేశామన్నారు. సరైన స్కిల్ ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు నాతో చెప్పారు.. త్వరలోనే మరో 53 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.. భవిష్యత్ లో మొత్తం 116 ఏటీసీలనను నెలకొల్పబోతున్నామని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఇంజనీరింగ్ పట్టా కూడా నాలుక గీసుకోవడానికి పనికి రాదు అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. సాంకేతకి నైపుణ్యం ఉంటే జపాన్,జర్మనీలు కళ్లకు అద్దుకుని తీసుకుం టున్నారని అన్నారు. అయితే, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేళ్లు ఏం జరగలేదు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ నైపుణ్యం ఉంటే సరిపోదన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు.. చైనా, జపాన్ లాంటి దేశాలు మన ముందు మోకరిల్లే పరిస్థితులు వస్తాయి.. చదుదు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని ఆయన తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ కోర్సులతోనే ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు అని సూచించారు. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2 వేల స్టయిఫండ్ ఇస్తామన్నారు. విద్యార్థులే గంజాయి వ్యాపారం చేసే పరిస్థితి వచ్చింది.. వ్యసనాల బారిన పడితే తల్లిదండ్రుల బాధను మీరు అంచనా వేయలేరని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువతలో స్కిల్స్ పెంచడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు- వివరించారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీల్లో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కానీ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ యువతలో లేవు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు అన్నారు. రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు-చేశాం. ఒక్కొక్క దాంట్లో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు. వీటిలో శిక్షణ పొందుతున్న అందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. నిరుద్యోగుల పోరాటం వల్లే మనకు తెలంగాణ సాకారమైంది. రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ , స్కిల్, స్పోర్ట్స్ యూనివర్శిటీలకు శ్రీకారం చుట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయని.. టెక్నికల్ స్కిల్స్ లేకపోతే ఈ రోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి ఉందన్నారు. కార్పొరేట్ కంపెనీల్లో కూడా లేని ఎక్విప్మెంట్ ఏటీసీల్లో ఉందన్నారు. ఒక్కో ఏటీసీలో 170 నుంచి 200 మంది జాయిన్ అవుతారని తెలిపారు. ఏటీసీల్లో -ట్రైనింగ్ తీసుకున్నవారిలో 90 శాతం మందికి మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే యువతకు నిరుద్యోగుల పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కానీ సొంత రాష్ట్రంలో పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం, టాటా గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటు- చేసిన 65 ఏటీ-సీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

(మొదటి పేజీ తరువాయి)

10 అడుగుల ఎత్తులో వరద పారుతున్నది. మూసీ చుట్టుపక్కల కాలనీలు, బస్తీల్లోకి వరద ముంచెత్తింది. భారీ వర్షాలతో హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ ఏకంగా 13 ఫీట్ల ఎత్తుతో పొంగిపొర్లుతోంది. గడిచిన 30 ఏళ్లలో మూసీకి ఈ స్థాయిలో వరద రావడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. మూసీ వరద తాకిడికి పలు ప్రాంతాల్లో గుడులు కూడా మునిగిపోయాయి. పురానాపూల్ దగ్గర ఓ శివాలయంలో పూజారి కుటుంబం చిక్కుకుంది. వాళ్లు తమను ఆదుకోవాలని ఆర్తనాదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రా, జీహెచ్‌ఎంసీ సిబ్బంది వారికి అల్పాహారం అందించారు. వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్‌కు వెళ్లే రెండు వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దాంతో ఆ బస్టాండును అధికారులు తాత్కాలికంగా మూసేశారు. మరోవైపు చాదర్‌ఘాట్ వద్ద చిన్నవంతెనపై వరద ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో ఆ వంతెనపై నుంచి రాకపోకలను నిలిపేశారు. దాంతో పెద్ద వంతెన పైనుంచే రాకపోకలు కొనసాగుతున్నాయి. ఫలితంగా చాదర్‌ఘాట్ పరిసర ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు మూసారాంబాగ్ వద్ద మూసీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దాంతో అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిని అధికారులు మూసేశారు. మూసారాంబాగ్ ÷ాత వంతెనపై 10 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. నిర్మాణంలో ఉన్న వంతెనను కూడా తాకుతూ వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో వరద నీటిలో కొత్త వంతెన నిర్మాణ సామాగ్రి కొట్టు-కుపోయింది. మూసీ నది ఉప్పొంగి ప్రవహించడంతో దీంతో హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రెవెన్యూ, హైడ్రా, ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు .ఎంజీబీఎస్‌కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.హైదరాబాద్‌లోని జంట జలశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. నగరంలోని మహాత్మాగాంధీ బస్సు స్టేషన్‌కు వరద ప్రవాహం పోటెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి హైడ్రా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

**హైదరాబాద్, సెప్టెంబర్ 27:-** తెలం గాణలో నూతన టూరిజం పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్‌కు మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ- పడుతోంది. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి.. మీకు అండగా ఉండటంతో పాటు-, లాభాలను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం అన్నారు.హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో సీఎం పాల్గొని ప్రసంగించారు. 'గోల్కొండ, రామోజీ ఫిల్మ్‌సిటీ- వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. ఎకో, మెడికల్, హెల్త్ -టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించాం. హైదరాబాద్ ఓల్డ్ సిటీ- కాదు.. ఒరిజినల్ సిటీ-. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ.. హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించి.. ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఎలాంటి ఢోకా లేదన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ అత్యంత అనుకూలమైన నగరం అని అన్నారు. పౌరులకు అత్యుత్తమ భద్రత కల్పిస్తున్నామని సిఎం రేవంత్ చెప్పారు. పదేండ్లు టూరిజానికి పాలసీ లేదన్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ వచ్చాక సమగ్ర పాలసీ తెచ్చామన్నారు. ఏ రాష్ట్రానికి లేని టూరిజం స్పాట్లు- తెలంగాణకు ఉన్నాయన్నారు. ఎకో,హెల్త్, మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించాని నిర్ణయించామని తెలిపారు. తెలంగాణలో పెట్టు-బడులు పెడితే.. భద్రత కల్పించే బాధ్యత తమదేనన్నారు. టెంపుల్ టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు

# ములుగు జిల్లాకు ప్రత్యేక హెలికాప్టర్ తక్షణమే ఏర్పాటు చేయాలి


**మంత్రి సీతక్క కి విజ్ఞప్తి సిపిఎం నాయకులు గుండెబోయిన రవి గౌడ్**




**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (పీపుల్స్ న్యూస్):** జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల భారీ వర్షాలకు వాగులు పొంగి పొర్లు తున్నా దృష్ట్యా ప్రాణనష్టం జరుగకుండా తక్షణమే జిల్లా కు ప్రత్యేక హెలికాప్టర్ ఏర్పాటు చేయాలనీ సిపిఎం నాయకులు గుండెబోయిన రవిగౌడ్ శిశు సంక్షేమ శాఖ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క గారికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అయన మాట్లాడు తూ ప్రతి సంవత్సరం జిల్లా లో అత్యావసరదృష్ట్యా వాగు లు దాటుతుండగా ప్రమాదవాశాత్తు పశుకాపరులు ప్రజలు వాగులో కొట్టుకొని పోవడం జరుగుతుందని రవిగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి పరి వాహక మండలాలు అయిన తాడ్వాయి ఏటూరునాగారం. మంగపేట. వాజేడు. వెంకటాపూర్ మండలాల లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని రవిగౌడ్ కోరారు. జిల్లాలో డేంజర్ జోన్ వాగు లు ఉన్నందున ప్రజల ప్రాణ రక్షణ కోసం తక్షణమే ప్రత్యేక హెలికాప్టర్ ఏర్పాటు చేయాలనీ గుండెబోయిన రవిగౌడ్ మంత్రి గారిని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులుబిక్కినేని కొండల్ రావు. జనగాం కుమార్. సల్లూరి వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని గార్డెన్ కాదు - పిచ్చి మొక్కలు చెత్తకుప్పలు

**రామప్ప దేవాలయం ముందు గార్డెన్ దుర్భర పరిస్థితి**
**ఆరు నెలలుగా గార్డెన్ కు పరిశుభ్రత కరువు**
**అధికారుల నిర్లక్ష్యంపై భక్తుల పెదవి విరుపు**
**(పాలంపేట రామప్ప)**









**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27( పీపుల్స్ న్యూస్)** :వెంకటాపూర్ (రామప్ప) అధికారుల నిర్లక్ష్యంతో రామప్ప దేవాలయం ప్రాంగణంలోని గార్డెన్ అంద విహీనంగా తయారైంది గత ఆరు నెలల నుండి గార్డెన్ గురించి పట్టించుకునే నాధుడే లేడని భక్తులు పాలంపేట గ్రామస్తులు ఆరోపిస్తున్నారు ప్రపంచ వారసత్వ కట్టడాల లో ఒకటైన రామప్ప దేవాలయం ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు పొందుతూ రామప్పకు రెట్టింపు భక్తులు పర్యాటకులు వస్తున్నారు శిల్పకల సంపదను చూసి మంత్రముగ్ధులై భక్తులు పరవశిస్తున్నప్పటికీ అభివృద్ధి మాత్రం నత్తనడకన సాగుతున్నట్లు భక్తులు ఆరోపిస్తున్నారు భక్తుల సౌకర్యార్థం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సమకూరుస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంలో రామప్ప గార్డెన్ వికారంగా తయారైందని భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు సరైన సమయంలో గార్డెన్ కటింగ్ చేయకపోవడం వలన వేపుగా పెరగడంతో గడ్డిలో విష సర్పాలు సైతం తిరుగుతున్నాయని భక్తులు భయపడుతున్నారు దేవాలయం దర్శనానంతరం సేద తీరడానికి గార్డెన్లో కూర్చుండటానికి వీలు లేకుండా అంతా బురదమయం బురదలో పిచ్చి చెట్లు చెత్త చెదారం ఉండటంతో జంకుతున్నారు రామప్ప దేవాలయం పరిధిలోని ఆయా పలు శాఖల సమన్వయ లోపం వల్లనో లేక అధికారుల ఉదాసీనత వలన కానీ రామప్ప గార్డెన్ పిచ్చి మొక్కల వనంలా తయారైంది అశోక్ హనుమకొండ బీ కేంద్ర ప్రభుత్వం రామప్ప దేవాలయానికి కోట్ల నిధులు ఇస్తున్నప్పటికీ వాటిని అధికారులు దేవాలయం తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చక్కదిద్దాలి గార్డెన్ మొత్తం పిచ్చి మొక్కలు బురదతో అపరిశుభ్రంగా ఉన్నది అన్నపూర్ణ హనుమకొండ బీ పిల్లలకు దసరా సెలవులు వస్తే రామప్ప దేవాలయం దర్శించుకోవడానికి వచ్చాము దేవాలయం శిల్పకళ చాలా అద్భుతంగా ఉంది మళ్లీ మళ్లీ వచ్చి చూడాలనిపిస్తుంది కానీ దేవాలయం ముందు గార్డెన్ లో సేద తీయడానికి భయంగా అనిపించింది ప్రధాని మోడీ నాయకత్వంలో రామప్ప దేవాలయానికి ప్రసాద్ స్కీం కింద కోట్ల నిధులు సమకూర్చినారు కొద్దిపాటి నిధులతో గార్డెన్ ను సుందరంగా తీర్చిదిద్దవచ్చు. ఇల్లు ,బడి ,గుడి ,ఇవి అందంగా ఉంటేనే ఆహ్లాదం, ఆనందం, విజ్ఞానం, వస్తుంది అధికారులు అలసత్వం వీడి రామప్ప దేవాలయమును అభివృద్ధిపరిచి విద్యార్థులకు పర్యాటకులకు ఆహ్లాదాన్ని ఆనందాన్ని పంచాలి

# బస్తీ, కాలనీలలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాం

**కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్**





**అడ్డగుట్ట, సెప్టెంబర్ 27, (పీపుల్స్ న్యూస్ ) :** భారీ వర్షాల నేపథ్యంలో బస్తీ, కాలనీలలో తలెత్తుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. తుకారం గేట్ రియో పాయింట్ హొటల్ వద్ద జరుగుతున్న డ్రైనేజీ మరమ్మత్తు పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉండడంతో సదరు సమస్యకు సాధ్యమైనంత త్వరగా శాశ్వత పరిష్కారాన్ని చూపే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ జలమండలి డీజీఎం విద్యాసాగర్, సెక్షన్ మేనేజర్ ప్రవంతిలకు సూచించారు. అడ్డగుట్ట సి సెక్షన్ మజీద్,ఆర్ఆర్ సీ మైదానం పరిసర ప్రాంతాల్లో, అడ్డగుట్ట చౌరస్తా నుండి తుకారం గేట్ పోలీస్ స్టేషన్ వైపు వెళ్లే దారిలో నిత్యం డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కావున వాటికి తక్షణమే శాశ్వత పరిష్కారాన్ని చూపించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు

# అంగన్వాడి ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**విడతల వారీగా సంక్షేమ ఫలాల అందజేత.**
**బతుకమ్మ అంటేనే మహిళల పండుగ.**
**పేదలకు రేషన్ కార్డు ఎంతో కీలకం.**
**అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు.**
**రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది.**
**వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి.**
**రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**









**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (పీపుల్స్ న్యూస్):** రాష్ట్రంలోని అంగన్వాడి, ఆశా వర్కర్ల సమస్యలను విడతలవారీగా పరిష్కరించ డానికి కృషి చేస్తానని, బతుకమ్మ పండుగ మహిళలకు ఎంతో గొప్పదని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు అదనపు కలెక్టర్ సి. హెచ్. మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి మంత్రి ఏకరూప దుస్తులను (యూనిఫామ్) పంపిణీ చేశారు. అంతకు ముందు గిరిజన భవన్ లో ములుగు, మల్లంపల్లి మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భాల్లో మంత్రి మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలలను మూసివేసే అవకాశం ఉందని ప్రచారంలో నిజం లేదని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అదనంగా పాఠశాలలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారని వివరించారు. నూతన పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా కారుణ్య నియామకాలు చేపట్టడానికి సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారని, అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న సిబ్బంది బాధ్యతాయుతంగా విధులను నిర్వహిస్తూ పిల్లలకు మంచి పౌష్టికాహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి సిబ్బంది తమ స్వంత పిల్లలు లాగానే చూసుకోవాలని, ఏకరూప దుస్తులు అందని సిబ్బందికి త్వరలో అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాల సభ్యులు విజయవంతంగా పలు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారని అన్నారు. సోలార్ ప్లాంట్లు, ఆటోలు, వాహనాలు, బస్సుల కొనుగోలు కోసం బడ్డీలేని రుణాలను అందజేస్తు న్నామని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగుతున్నారని తెలిపారు. ప్రతి మహిళా సంఘంలో చేరి ప్రభుత్వం అందించే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘం అంటే భరోసా అని, తోటి సభ్యులు కష్టసుఖాల్లో తోడుంటారని తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు పది మందికి ఉపాధినిచ్చే స్థాయికి ఎదిగాయని అన్నారు. ములుగు నియోజకవర్గంలో రేషన్ ఇప్పటికే అర్హులను గుర్తించి పదివేల కు పైగా రేషన్ కార్డులను పంపిణీ చేశామని, నూతన కార్డులను పంపిణీ చేయడమే కాకుండా వారికి సన్న బియ్యం అందిస్తున్నామని, రాష్ట్రంలోని పేదలందరికీ 200 యూనిట్ల ఉచిత కరెంటు అందజేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను



చూసి ప్రభుత్వానికి అండగా నిలవాలని సీతక్క కోరారు. అనంతరం డి ఎల్ ఆర్ గార్డెన్ లో మహిళలు, గెజిటెడ్ సంఘం ఏర్పాటు చేసిన బతుకమ్మ లతో మహిళల తో కలసి మంత్రి బతుకమ్మ ఆడినారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూఓ తుల రవి, డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేనీ, ప్రజా ప్రతినిధులు, సిడిపిఓలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, రేషన్ కార్డు లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రత్యేక బతుకమ్మ



**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**





**భూపాల పల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (పీపుల్స్ న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఔన్నత్యానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు (శనివారం) సాయంత్రం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంతో పాటు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలతో, కలెక్టరేట్లో వివిధ శాఖల మహిళా ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే బతుకమ్మ ఆడారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ.., ప్రపంచ సంస్కృతిని సాంప్రదాయాలు తెలంగాణ ప్రత్యేకతను చాటుతోందని అన్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతి తో ముడిపడి ఉన్న ఒక ప్రత్యేకమైన పండుగ అని అన్నారు. తెలంగాణ సామూహిక జీవన విధానానికి, ప్రజల ఐక్యతకు బతుకమ్మ పండుగ నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఎంగిలి పూల నుండి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులలో ఆడబిడ్డలు అందరూ కలిసి బతుకమ్మ పాటలతో పండుగ జరుపుకుంటారని, ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. అదేవిధంగా, భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు



**రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగిన ప్రక్రియ.**





**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27( పీపుల్స్ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఛాంబర్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి అదనపు జిల్లా ఎన్నికల అధికారి ఎం. సంపత్ రావు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి. సి., అన్ రిజర్వ్డ్ కేటాయింపు జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగింది. జిల్లాలో మొత్తం 10 జెడ్.పి.టి.సి. స్థానాలకు గాను, జెడ్.పి.టి.సి. కొరకు 03 ఎస్. టి., 02 ఎస్. సి., 04 బి. సి., 01 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 05 స్థానాలు మహిళలకు లాటరీ పద్ధతిన కేటాయించడం జరిగింది. జిల్లాలో ఎం. పి. పి. మొత్తం 09 స్థానాలకు గాను 04 ఎస్. టి., 01 ఎస్. సి., 03 బి. సి., 01సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 03 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను గజిట్ లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉత్తరా ఖండ్ లో క్రికెట్ ఆడుతున్న కౌండిన్య బలగం

**పాలకుర్తి రేవంత్ గౌడ్**





**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (పీపుల్స్ న్యూస్) :** ఉత్తరా ఖండ్ లోని హరి ద్వారా లోఅండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ కుఎంపీక అయి ఆడుతున్న పాలకుర్తి రేవంత్ గౌడ్ మధు శ్రీకలగౌడ్ కాటాపూర్ విజయం సాధించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ నుండి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము పండుగ తరువాత జిల్లా కేంద్రం లో సంఘం ఆధ్వర్యంలో రేవంత్ గౌడ్ ను ఘనంగా సన్మానం చేయడం జరుగుతుంది గతం లో టెన్త్ ఇంటర్ లో మెరిట్ మార్కులు సాధించిన రేవంత్ గౌడ్ ను జిల్లా కేంద్రం లో సన్మానం చేయడం జరిగింది ఇదే స్ఫూర్తితో మరెన్నో విజయాలు సాధించాలని ప్రతి ఒక్కరం కోరుకుందాం. జయహో రేవంత్ గౌడ్

## డిజిపి కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు




**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో,సెప్టెంబర్ 27, (పీపుల్స్ న్యూస్ ) :** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఆవిర్భావానికి కృషి చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డిజిపిలు మహేష్ ఎం. భగవత్, అనిల్ కుమార్, శాంతి భద్రతల ఏఐజి రమణ కుమార్ తదితరులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ వందనం సమర్పించారు.అనంతరం స్వాతంత్ర్య సమరయోధుడి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిజిపి కార్యాలయానికి చెందిన పలువురు ఉన్నతాధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.



**రాచకొండ, క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 27, (పీపుల్స్ న్యూస్ ) :** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శనివారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ నేరడ్మేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాచకొండ సిపి సుధీర్ బాబు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## డిజిపి కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు




**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 27, (పీపుల్స్ న్యూస్ ) :** బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా శనివారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.డిజిపి కార్యాలయంలోని మహిళా సిబ్బంది, మహిళా పోలీస్ అధికారులు ఉత్సాహం గా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలను రాష్ట్ర డైరెక్టర్ జనరల్ పోలీస్ డాక్టర్ జితేందర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. అడిషనల్ డిజిపి స్వాతి లక్రా ఈ సందర్భంగా మహిళ సిబ్బందితో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాంతిభద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం భగవత్, పర్సనల్ అడిషనల్ డిజిపి అనిల్ కుమార్, పి అండ్ ఎల్ ఐజిపి ఎం. రమేశ్ , అడ్మిన్ ఏఐజి నాగరాజు, డిజిపి కార్యాలయ సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 5 ఏళ్ల తర్వాత మంజీరా బ్యారేజ్‌కి ఈ స్థాయి వరద

**సంగారెడ్డి, సెప్టెంబర్ 27 :** ఇరవై ఐదేళ్ల తర్వాత మంజీరా బ్యారేజ్‌కి ఆ స్థాయి వరద వచ్చిందని హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి చెప్పారు. సంగారెడ్డిలో ఆయన ఇవాళ వరద పరిస్థితి మీద ప్రెస్ మీట్ నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి వరద పరిస్థితులపై నిరంతరం సమీక్ష చేస్తున్నారని తెలిపారు.వికారాబాద్ జిల్లాలో భారీ వర్షాలతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్లకు భారీగా వరద వచ్చిందని, ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో ఇన్ ఫ్లో తగ్గిందని ఆయన వెల్లడించారు. భారీ వరదకు సంగారెడ్డిలోని మంజీరా బ్యారేజ్ ఫిల్టర్ బెడ్ నీట మునిగిందని వాటర్ బోర్డ్ ఎండీ చెప్పారు.

## మూసీ పరివాహక ప్రాంతాల్లో హైడ్రా సహాయక చర్యలు

**హైదరాబాద్, సెప్టెంబరు 27 :** తెలంగాణతో పాటు హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వానలు దంచికొడుతుండటంతో మూసీ పరివాహక ప్రాంతాలకు వరద భారీగా పోటెత్తింది. హైదరా బాద్‌లోని జంట జలశయాల గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు అధికారులు. నగరంలోని మహాత్మా గాంధీ బస్సు స్టేషన్‌కు వరద ప్రవాహం పోటెత్తడంతో ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యా రు. అధికారులు వెంటనే రంగం లోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ (శనివారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.మూసీ పరివాహక ప్రాంతాల్లో హైడ్రా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## కలెక్టరేట్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు






### పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (పీపుల్స్ న్యూస్):** కలెక్టరేట్ ఆవరణం లో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా స్థాయి లో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసపు ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, తదితరులతో పాటు యావత్ జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభతో ఉట్టిపడింది. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి,గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు, టి జి ఓ, టి ఎన్ జి ఓ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. కలెక్టర్ గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 7.00 గంటల వరకు కూడా ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో, అందంగా అలంకరించుకుని నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా సరికొత్త శోభను సంతరించుకుని అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. దాండియా, కోలాటాలు, బతుకమ్మ ఆటపాటలతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది. ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై మరోసారి హైకోర్టును ఆశ్రయించిన మాధవరెడ్డి



**హైదరాబాద్:** బీసీ రిజర్వేషన్ల పెంపుపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డి మరోసారి రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన్ని ఆశ్రయించారు. మూడు రోజుల క్రితం రిజర్వేషన్లపై ఆయన పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా పిటిషన్ ఎలా వేశారని హైకోర్టు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కొట్టివేసింది. అయితే బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ శుక్రవారం జీవో విడుదల చేసింది. దీనిని సవాల్ చేస్తూ మాధవరెడ్డి మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. హౌస్ మోషన్ పిటిషన్‌కు అనుమతి కోరారు. దీంతో హైకోర్టు రిజిస్ట్రీకి దీనిని పరిశీలిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని కోరుతూ సెప్టెంబర్ 23న హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. మేడ్చల్ మలాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డి, సిద్దిపేట జిల్లా చిన్నకోడూరుకు చెందిన జలపల్లి మల్లవ్వ దాఖలు చేశారు. స్థానిక సంస్థలకు నిర్వహించబోయే ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ వ్యతిరేకమని పిటిషనర్లు పేరొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను వెలువరించే ప్రయత్నాల్లో ఉన్నదని తెలిపారు. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285ఏ ప్రకారం రాష్ట్రప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి ఇప్పుడున్న విధంగానే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఆ సెక్షన్‌ను తొలగించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని శాసనసభ తీర్మానం చేయడం చెల్లదని ప్రకటించాలని కోరారు. ఈ మేరకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నదని తెలిపారు. ఈ కేసులో ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, పంచాయతీరాజ్ శాఖ, సాధారణ పరిపాలన శాఖల ముఖ్యకార్యదర్శులు, రాష్ట్ర ఎన్నికల సంఘం, మేడ్చల్ మలాజిగిరి, సిద్దిపేట కలెక్టర్లను పేరొన్నారు.పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు జరగాలి.'పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285ఏలో పేరొన్న రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇవ్వాలి. ప్రస్తుతం బీసీలకు 28 శాతం, ఎస్సీలకు 15, ఎస్టీలకు 9 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. ఇదే విషయాన్ని పంచాయతీరాజ్ చట్టం కూడా స్పష్టం చేస్తున్నది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు 50 శాతం వరకే రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. అయితే, బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం వల్ల మొత్తం రిజర్వేషన్లు 68 శాతానికి పెరుగుతాయి. అది సుప్రీంకోర్టు తీర్పుకు, రాజ్యాంగానికి వ్యతిరేకం అవుతుంది. కే కృష్ణమూర్తి వర్సెస్ కేంద్రం కేసులో ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285ఏ తొలగింపునకు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు అసెంబ్లీ తీర్మానం చేసింది.ఈ తీర్మానానికి గవర్నర్/రాష్ట్రపతి ఆమోదం ఇంకా లభించలేదు. రాజ్యాంగంలోని 9వ షెడ్యూలు కింద 42 శాతం రిజర్వేషన్లను ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ నిర్ణయం కీలకం కానుంది. ఇలా చేస్తే న్యాయ సమీక్ష నుంచి మినహాయింపునకు వీలుంటుందో లేదో తేల్చాలి. ఈ విధంగానే తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. అదేవిధంగా తెలంగాణలో కూడా అమలు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం ఉన్నది. తమిళనాడు కల్పించిన రిజర్వేషన్ల వివాదం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. రిజర్వేషన్లను పెంచుతూ బీహార్ రాష్ట్రం తీసుకువచ్చిన విధానాన్ని న్యాయస్థానం కొట్టేసింది. ఈ పరిస్థితుల్లో తెలంగాణ సరార్ చేసే ప్రయత్నాలు కూడా చెల్లుబాటు కావు. కాబట్టి పాత విధానంలోని రిజర్వేషన్లకు అనుగుణంగానే ఎన్నికలు నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలి' అని పిటిషనర్లు హైకోర్టును కోరారు.ఈ వ్యాజ్యంపై సెప్టెంబర్ 24న న్యాయమూర్తి జస్టిస్ కే లక్ష్మణ్ విచారణ జరిపారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఏదైనా ఆర్డర్ ఇచ్చిందా అని పిటిషన్‌ను ప్రశ్నించారు. వివిధ పేపర్లలో వచ్చిన కథనాల ఆధారంగా పిటిషన్లు వేయడం ఏందని మండిపడ్డారు. మీడియా వార్తల ఆధారంగా పిటిషన్లు వేయడం సరికాదని పిటిషన్‌ను కొట్టివేశారు.

## హైదరాబాద్ సీపీగా సజ్జనార్ తెలంగాణలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీపీ) గా వీసీ సజ్జనార్ నియమితులయ్యారు. ప్రస్తుత సీపీ.. సీవీ ఆనంద్ హోం సెక్రెటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. తెలంగాణలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్ లను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శనివారం ప్రకటన విడుదల చేసింది.. కాగా.. గతంలో కూడా సజ్జనార్ హైదరాబాద్ సీపీగా పనిచేశారు.ఐపీఎస్‌ల బదిలీలు ఇలా.హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా విజయ్‌కుమార్, హోంశాఖ సెక్రటరీగా సీవీ ఆనంద్, ఎండీగా నాగిరెడ్డి, ఫైర్ డీజీగా విక్రమ్‌సింగ్, ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా రఘునందన్‌రావు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, గ్రేహౌండ్స్ ఏడీజీగా అనిల్ కుమార్, హైదరాబాద్ క్రైమ్స్ అడిషనల్ సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ అడిషనల్ శాంతిభద్రతల తఫ్సీర్ ఇక్బాల్, వెస్ట్‌జోన్ డీసీపీగా అనురాధ, సిద్దిపేట సీపీగా విజయ్ కుమార్, నారాయణపేట ఎస్పీగా వినీత్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, మాదాపూర్ డీసీపీగా రీతిరాజ్ నియమితులయ్యారు.తెలంగాణ ప్రభుత్వం సురేంద్ర మోహన్‌కు వ్యవసాయశాఖ బాధ్యతలు అప్పగించింది. అలాగే రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా హరిత, స్పెషల్ సెక్రటరీగా సందీప్‌కుమార్ ఝా, పౌరసరఫరాల కమిషనర్‌గా స్టీఫెన్ రవీంద్ర,పొలిటికల్‌సెక్రటరీగా రిజ్వీ నియమితులయ్యారు.



## ఏపీలో పర్యాటక రంగానికి ఇండస్ట్రీ స్టేటస్: మంత్రి కందుల



**అమరావతి, సెప్టెంబర్ 27:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ప్రశ్నోత్తరాల్లో భాగంగా గోవా తరహాలో చీరాల ప్రాంతంలో బీచ్ టూరిజం అభివృద్ధిపై చీరాల ఎమ్మెల్యే కొండయ్య ప్రశ్నించారు. దీనిపై పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమాధానం ఇచ్చారు. బీచ్ పర్యాటకానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. 10 వేల 640 కోట్ల రూపాయలు పర్యాటక రంగంలో పెట్టుబడులు తెచ్చామన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో పర్యాట ప్రాంతాల్లో 50 వేల గదులు ఉండాలనేది లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు మేరకు పర్యాటక పాలసీని రూపొందించామని చెప్పారు.పర్యాటకానికి పరిశ్రమ హోదా ఇచ్చామని.. దీని వల్ల పర్యాటక ప్రాజెక్టులకు రాయితీలు ఇచ్చే అవకాశం ఏర్పడిందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో హోం స్టేలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తూన్నామని వెల్లడించారు. పర్యాటక రంగంలో లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం టూరిజంపై శ్రద్ధ పెట్టలేదని విమర్శించారు. 2028కి హోటల్ రూంల సంఖ్య 50 వేలకు పెరుగుతాయన్నారు. టూరిజంలో ఉద్యోగాల కల్పన తమ పాలసీ అని స్పష్టం చేశారు.2024- 29 ప్రత్యేక టూరిజం పాలసీ అమలులోకి వచ్చిందన్నారు. ఏపీలో పర్యాటక రంగానికి ఇండస్ట్రీ స్టేటస్ వచ్చిందన్నారు. ప్రతి రాష్ట్రం నుంచి ఏపీలో పెట్టుబడులు కోసం ముందుకు వస్తున్నారని వెల్లడించారు. గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో హోమ్ స్టే ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామని.. స్థానికాంగా ఉన్న ఇంటి యజమానులకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. కార్వాన్‌లను ఉపయోగించి... టూరిజం అభివృద్ధి చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్యేలపై ప్రభుత్వ విప్ ఫైర్




**అమరావతి, సెప్టెంబర్ 27:** వైసీపీ ఎమ్మెల్యేలపై ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవి రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. రాష్ట్రంలోని సమస్యలపై చర్చించేందుకు సభకు రాని వైసీపీ సభ్యుల. జీతాల కోసం మాత్రం దొంగచాటుగా వస్తున్నారంటూ మండిప డ్డారు. ప్రజల పట్ల, వారి సమస్యల పట్ల వైసీపీ ఎమ్మెల్యేలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు మొదలైనప్పటి నుంచి సభకు రాని.. ఆ పార్టీ సభ్యులు జీతాలు తీసుకోడానికి మాత్రం దొంగచాటుగా వస్తారా అంటూ రెడ్డప్పగారి మాధవి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. వైసీపీ ఎమ్మెల్యేలకు దొంగచాటు సంతకాలపైనే శ్రద్ధ ఉందంటూ ఎద్దేవా చేశారు. తమ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం సభకు రావాలనే చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. జీతాల కోసం మాత్రం దొంగచాటుగా సంతకాలు పెట్టిపోతున్నారని ఫైర్ అయ్యారు. వైసీపీ ఎమ్యెల్యేలు సభలో ఇక దొంగచాటుగా సంతకాలు పెట్టి తప్పించుకోలేరన్నారన్నారు. ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్ ద్వారా ఎంతసేపు సభలో ఉన్నారో తెలిసిపోతుందని చెప్పారు. సభకు రాకుండా దొంగ సంతకాలు చేసినవారి జాబితా తమ వద్ద ఉందని ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవిరెడ్డి పేర్కొన్నారు.

## శ్రీశైలం జలాశయానికి పెరిగిన వరద 10 గేట్లు ఎత్తి నీటి విడుదల



**శ్రీశైలం :** ఏపీలోని నంద్యాల జిల్లాలో ఉన్న శ్రీశైలం జలాశయానికి వరద పోటేత్తుతుంది. ఎగువ భాగాన కురుస్తున్న భారీ వర్షాల వల్ల జలాశయానికి జూరాల సుంకేశుల ప్రాజెక్టుల నుంచి బారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో ముందు జాగ్రత్తగా అధికారులు 10 గేట్లను 12 అడుగుల ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 4,04,658 క్యూసెక్కుల నీరు వస్తుండగా 3,81,392 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 5 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,237 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు . ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 883 అడుగుల వరకు నీరు ఉంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు గాను 204.35 టీఎంసీల నీరు నిలువ ఉందని సంబంధిత అధికారులు వెల్లడించారు.

## కాఫీ గోలతో విలువైన ప్రశ్నలు రాకుండా చేశారు



**అమరావతి, సెప్టెంబర్ 27:** ఏపీ శాసనమండలిలో కాఫీ రగడపై మహిళ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందించారు. కాఫీ, టీల కోసం మండలిలో వైసీపీ దెబ్బలాడటం దౌర్భాగ్యమని మండిపడ్డారు. శాసనసభలో ప్రశ్నలకు వైసీపీకి అవకాశం ఉన్నా రావట్లేదని.. మండలికి వచ్చిన వారు కాఫీ, టీల కోసం దెబ్బలాడటం సిగ్గుచేటంటూ వ్యాఖ్యలు చేశారు. ఇవాళ వైసీపీ కాఫీ, టీ కోసం చేసిన గొడవ వల్ల మండలిలో ప్రశ్నలే రాకుండా పోయాయని అన్నారు. ప్రభుత్వ భూములు సాగు చేస్తున్న ఎస్టీలకు పట్టాలు ఇచ్చే విలువైన ప్రశ్నకు వైసీపీ తమ కాఫీ గోలతో సభ ముందుకు రాకుండా చేశారని ఫైర్ అయ్యారు.వైసీపీ చంపిన చంద్రయ్య కొడుక్కి ఉద్యోగం ఇవ్వటాన్ని తప్పుపట్టటం దుర్మార్గమన్నారు. వివేకా కూతురు సునీతను వైసీపీ వదిలేసినట్లుగా.. ప్రాణాలు కోల్పోయిన తమ కార్యకర్తల బిడ్డల్ని వదిలేయలేమని స్పష్టం చేశారు. 'వైసీపీ హయాంలో నేను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు నా హ్యాండ్ బ్యాగ్ మొత్తం తీసి తనిఖీ చేశారు. ఓ మహిళ సభ్యురాలి హ్యాండ్ బ్యాగ్ తనిఖీ చేయటం ప్రోటోకాలా' అంటూ గుమ్మడి సంధ్యారాణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కాగా... ఈరోజు కాఫీ విషయంలో మండలిలో రగడ చోటు చేసుకుంది. అసెంబ్లీకి ఒకలా... మండలిలో ఒకలా కాఫీలు, భోజనాలు ఇస్తున్నారంటూ వైసీపీ ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. అయితే దీనిపై మంత్రి పయ్యావు మాట్లాడుతూ శాసనసభ, మండలిలో కాఫీ, భోజనాల విషయంలో తేడా ఏం లేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ సభ్యులు ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ఆందోళన కొనసాగించారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొనడంతో ఛైర్మన్ మోషేన్ రాజు సభను కాసేపు వాయిదా వేయాల్సి ఉంది.

## సినీనటులపై వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న కామినేని



**అమరావతి, సెప్టెంబర్ 27:** సినీ నటులపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ సభలో వివరణ ఇచ్చారు. రెండు రోజుల క్రితం గత ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి వద్దకు వెళ్లిన సినిమా నటులను అవమానించారంటూ తాను చేసి వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు కామినేని ప్రకటించారు. ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని ఆయన కోరారు. దీనిపై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు స్పందిస్తూ.. ఇది మంచి పరిణామం అంటూ వ్యాఖ్యానించారు.ఈ విషయంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడితో మాట్లాడి ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తామని చెప్పారు. కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలపై ఆ తరువాత హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్నాయి. ఈ క్రమంలో కామినేని తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని రికార్డుల నుంచి తొలగించాలని చెప్పడటంతో వివాదానికి తెరపడినట్లైంది.జనసేన ఎమ్మెల్యేల స్పందన.సినీనటులపై చేసిన వ్యాఖ్యలను కామినేని ఉపసంహరించుకోవడంపై జనసేన ఎమ్మెల్యేలు సుందరపు విజయ్ కుమార్, బొలిశెట్టి శ్రీనివాస్ స్పందించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. సభలో కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు.. ఆ తర్వాత పరిణామాలు చూశామన్నారు. సభలో లేని వ్యక్తుల గురించి మాట్లాడటం సరికాదనే అభిప్రాయంతో ఎమ్మెల్యే కామినేని ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని చెప్పడం హర్షణీయమన్నారు. కామినేని ఆరోజు చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారని తెలిపారు. సభలో ప్రజా సమస్యల మీద మాట్లాడానికి మాత్రమే తమకు సమయం ఉంటుందని వెల్లడించారు. కేవలం రాష్ట్ర ప్రజల కోసం, అభివృద్ధి కోసం మాత్రమే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జనసేన ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు.

## ఛైర్మన్‌ను ఎప్పుడూ గౌరవస్తాం మంత్రి పయ్యావుల క్లారిటీ



**అమరావతి, సెప్టెంబర్ 27:** విరామం ఏపీ శాసనమండలి సమావేశాలు తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రొటోకాల్ వివాదంపై చర్చించిన అంశాలను శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సభలో వివరించారు. 'మా స్కూలే డిఫరెంట్ స్కూల్..ఛైర్మన్‌ను ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురి చేయాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి ఎప్పుడూ లేదని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఛైర్మన్ ప్రొటోకాల్ విషయంలో పొరపాట్లు జరిగాయేమోననే విషయాన్ని పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. మా స్కూల్‌లో ట్రైనింగే డిఫరెంట్. మీరు ఆ స్కూలు కాదు కాబట్టి ప్రజాస్వామ్యం అంటే మీకు నవ్వులాటగా ఉంటుంది' అంటూ వైసీపీ సభ్యులను ఉద్దేశించి పయ్యావుల మాట్లాడారు. అత్యున్నత స్థానంలో ఉన్న ఛైర్మన్ స్థానాన్ని తాము, తమ ప్రభుత్వం ఎప్పుడూ గౌరవిస్తుందని స్పష్టం చేశారు. ఛైర్మన్‌ను ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురి చేయాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి ఎప్పుడూ లేదన్నారు. ఛైర్మన్ ప్రొటోకాల్ విషయంలో పొరపాట్లు జరిగాయేమోననే విషయాన్ని పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. ఇకపై ప్రొటోకాల్ పరంగా సమస్యలు పునరావృతంగా కాకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి పయ్యవుల కేశవ్ చెప్పారు.ప్రభుత్వానికి ధన్యవాదాలు: మండలి ఛైర్మన్తన సమస్యపై సానుకూలంగా సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వానికి మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ధన్యవాదాలు తెలియజేశారు. మనం వ్యవస్థను, వ్యక్తులను, సమాజాన్ని ఎప్పూడూ గౌరవించాలని సూచించారు. ఇదే విషయాన్ని అధికారులకూ తెలియజేస్తున్నాని మండలి ఛైర్మన్ మోషన్ రాజు పేర్కొన్నారు.

## వైసీపీ హయాంలోని ఇళ్ల స్థలాలపై అసెంబ్లీలో వాడివేడీ చర్చ.



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గత వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలపై చర్చ జరిగింది. దీనిపై నియోజకవర్గం వారిగా.. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు వారి స్వరం వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడారు.. గత సీఎం జగన్ సెంటు భూమి పేదలకు ఇచ్చి.. తన కారు గ్యారేజికి 3సెంట్లు భూమిని కేటాయించుకున్నారని ఆరోపించారు. కనిగిరి మండలంలో ఇచ్చిన సెంటు భూమి ఊరికి చివరన ఇచ్చారని గుర్తు చేశారు. జ్యోతిరావు పూలే స్కూలుకు స్థలం అడిగితే వాటర్ బాడీస్ అని ఇవ్వడానికి వీల్లేదు అన్నారని మండిపడ్డారు. కొన్ని గ్రామాల్లో ఒక సెంటు పేదలకు ఇచ్చి, మూడు సెంట్లలో వైసీపీ నాయకులు ఇళ్లు కట్టుకున్నారని మండిపడ్డారు. దీనిపై చర్యలు తీసుకోవాలని ఆయన అసెంబ్లీలో కోరారు.అనంతరం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వైసీపీ నాయకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో మార్కాపురం పట్టణానికి 8 కిలోమీటర్లు దూరంలో ఒక లే అవుట్, 10 కిలో మీటర్లు దూరంలో మరో లేఅవుట్ వేశారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని విమర్శించారు. వైసీపీ ఇచ్చిన ఇళ్లలో స్కామ్‌లు, అవినీతి తప్ప ఏమి లేదని విమర్శించారు. వైసీపీ నాయకులు ఆ ఇళ్లను, స్థలాలను బ్లాక్‌లో అమ్ముకున్నారని ఆరోపించారు. సత్తెనపల్లిలో నివాసయోగ్యం కాని చోట సెంటు భూమి ఇచ్చారని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ధ్వజమెత్తారు. అక్కడి వారి వద్ద నిరుపయోగంగా ఉన్న భూమి తీసుకొని వేరే చోట ఇస్తారా.. అని నిలదీశారు. వైసీపీ పేదలకు ఇచ్చిన భూముల్లో రాళ్లు, రప్పలు ఉన్నాయని ఎమ్మెల్యే మాధవీ రెడ్డి మండిపడ్డారు. అవేవి చూడకుండా.. గత నాయకులు వారి స్వలాభం కోసం రిజిస్ట్రేషన్‌లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిని కఠినంగా శిక్షించి బాధితులకు ప్రత్యమ్నాయ స్థలాలు చూపాలని ఆమె కోరారు.ఎమ్మెల్యేల వాదనలు విన్న.. మంత్రి కొలను పార్థసారథి సమాధానం ఇచ్చారు. ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్లను గత ప్రభుత్వం రద్దు చేసిందని పేర్కొన్నారు. కొన్ని చోట్ల 25 కిలోమీటర్లు దూరంలో కూడా గత వైసీపీ ప్రభుత్వం ఇళ్లను ఇచ్చిందని ఆరోపించారు. త్వరలోనే లబ్ధిదారులతో మాట్లాడి వారి ఇష్టపూర్వకంగా ఆస్థలాలకు ప్రత్యమ్నాయం చూపాలని భావిస్తున్నామని మంత్రి పార్థసారథి వివరించారు.

## ఆ దోపిడీని రికవరీ చేయాలన్న సోమిరెడ్డి



**అమరావతి, సెప్టెంబర్ 27:** శాసనసభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో అక్రమ తవ్వకాలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సభలో ప్రశ్నించారు. గత అసెంబ్లీలో కూడా ఈ అంశంపై మాట్లాడానని.. దోపిడీ చేసిన వారిలో కొందరు అరెస్ట్ అయ్యారని తెలిపారు. తానే ఆధారాలను అందజేసినట్లు చెప్పారు. డిసెంబర్ 7, 2023లో హైకోర్టు నుంచి డైరెక్షన్ తెచ్చారని.. వారికి రెన్యూ వల్ ప్రాసెస్ చేయండి, ఇల్లీగల్ మైనింగ్‌పై చర్య తీసుకోండి అని అన్నారని గుర్తుచేశారు. డిసెంబర్ 16న తాను నిరాహార దీక్షకు కూర్చోవడంతో 17న తనపై హిజ్రాలను పంపి దీక్షను భగ్నం చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రధాని కార్యాలయానికి కూడా జీపీఎస్ లోకేషన్లు, ఎవిడెన్స్‌లు పంపించామని వెల్లడించారు. డిసెంబర్ 21న ప్రధాని ఆఫీసుకు వెళితే జనవరి 1న క్లియర్‌గా ఏపీ సెక్రటేరియట్‌కు పంపారని.. కేంద్రం ఎంటర్ అయ్యాక ఇల్లీగల్ మైనింగ్ ఆపారని చెప్పుకొచ్చారు. అయితే వందల కోట్లు జరిగిన నాటి దోపిడీని రికవరీ చేయాల్సిన అవసరం ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. అక్రమ మైనింగ్ చేసిన వారికి విక్రమ పురి యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ ఇచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసులు కూడా 13 ఏళ్లు అయిపోయిందని. ఈ కేసులో రికవరీ చేయాలని కోరారు. రుస్తుం మైన్స్ వారికి రెన్యూవల్ చేయాలని వారిని ఆదుకోవాలని.. ఎందుకంటే ఆయన ఈ విషయంలో బాధుతుడని ఎమ్మెల్యే సోమిరెడ్డి చెప్పుకొచ్చారు.ఇనుమును దోచేశారు: కాల్వ శ్రీనివాసులుమాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాయదుర్గం నియోజకవర్గంలో ఓబులాపురం మైనింగ్ కంపెనీ పెద్ద ఎత్తున ఇనుప ఖనిజం నిల్వ చేసిందన్నారు. పెద్ద ఎత్తున వైసీపీకి చెందిన నాయకులు ఈ ఇనుప ఖనిజాన్ని తరలించారని వార్తలు వచ్చాయని అన్నారు. 2019-24 మధ్య లక్ష మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజాన్ని అక్రమంగా తరలించారని ఆరోపించారు. దాని విలువ రూ.30 కోట్లు ఉంటుందన్నారు. సీబీఐ సీజ్ చేసిన ఇనుమును దోచేశారని ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ మధ్య కాలంలో రెండు సార్లు సీబీఐ సీజ్ చేసిన యంత్రాలు ఎత్తుకెళ్లాలని చూశారన్నారు. అతను గతంలో ఓఎంసీకి వాహనాలు సరఫరా చేసిన వ్యక్తి అని ఈ ప్రభుత్వం కూడా నిర్ధారించిందని తెలిపారు. ఈ దోపిడీదారులను శిక్షించాలని కోరుతున్నా మని. తమ ప్రాంతంలో ఈ దొంగలను పట్టించి జైలులో పెడతామని చెప్పామని.. కాబట్టి ప్రభుత్వ ప్రతిష్టను కాపాడాలని మంత్రిని కోరుతున్నామన్నారు కాల్వ శ్రీనివాసులు.ఇనుము మాయంపై విచారణ: మంత్రి కొల్లు రవీంద్రదీనిపై మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిస్తూ.. క్వార్ట్జ్‌ను కేంద్రం మేజర్ మినరల్ జాబితాలో చేర్చాక దాని అక్రమ తవ్వకం పెరిగిందని.. దీనికి సంబంధిచి విచారణ చేసి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ సహా పలువురిని అరెస్టు చేయడం కూడా జరిగిందని తెలిపారు. ఇంకా ఈ కేసులు ముగ్గురిని అరెస్టు చేయాల్సి ఉందని అన్నారు. వీరు సుమారు 250 కోట్ల రూపాయల మేర క్వార్ట్జ్ తవ్వేశారని తేలిందన్నారు. ఈ విషయంపై వివరాలు తీసుకుని రికవరీ చేయడానికి కూడా అధికారులకు చట్టపరంగా ఆదేశాలు ఇస్తామని చెప్పారు. ఓబులాపురం మైనింగ్ విషయంలో సీబీఐ సీజ్ చేసిన ఖనిజాన్ని మాయం చేసిన ఆరోపణలపైనా విచారణ చేయించి చర్యలకు ఆదేశాలు ఇస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## ఆటో డ్రైవర్లకు ఏటా రూ.15వేలు




ఏపీలో ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందించేందుకు ఏపీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఆటోడ్రైవర్లకు ఏటా రూ.15వేలు ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సాక్షిగా ఒక ప్రకటన చేశారు. ఆటో డ్రైవర్ల కోసం అక్టోబర్ 4వ తేదీన 'ఆటో డ్రైవర్ సేవలో' పేరుతో ఒక పథకాన్ని తీసుకొస్తున్నామని ప్రకటించారు. దసరా సందర్భంగా ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందించే పథకాన్ని ప్రారంభిస్తామని గతంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.కాగా, ఈ పథకాన్ని నాలుగో తేదీ నుంచి ప్రారంభించబోతున్నామని తాజాగా అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అక్టోబర్ 4వ తేదీన 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 7, 2023లో హైకోర్టు నుంచి డైరెక్షన్ తెచ్చారని.. వారికి రెన్యూ వల్ ప్రాసెస్ చేయండి, ఇల్లీగల్ మైనింగ్‌పై చర్య తీసుకోండి అని అన్నారని గుర్తుచేశారు. డిసెంబర్ 16న తాను నిరాహార దీక్షకు కూర్చోవడంతో 17న తనపై హిజ్రాలను పంపి దీక్షను భగ్నం చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రధాని కార్యాలయానికి కూడా జీపీఎస్ లోకేషన్లు, ఎవిడెన్స్‌లు పంపించామని వెల్లడించారుచాలా ఆలోచించి ఈ పేరు పెట్టామని చెప్పారు. ఈ పథకం కింద ప్రతి ఏడాది రూ.15వేలు అందజేస్తామని ప్రకటించారు. ఈ పథకం కింద 2,90,234 మందిని అర్హులుగా గుర్తించామని తెలిపారు. సొంత ఆటో రిక్షా, మోటర్ క్యాబ్ మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఈ ఆర్థికసాయం వర్తిస్తుందని పేర్కొన్నారు. ఏదైనా కారణాలతో ఎవరినైనా లబ్ధిదారుల జాబితాలో చేర్చకపోతే.. వారి సమస్యలను పరిష్కరించి లబ్ధిదారుల జాబితాలో పేరు చేస్తామని తెలిపారు. ఈ పథకంం కోసం రూ.435 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.

ఆదివారం, సెప్టెంబర్ 28, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఐ లవ్ మహమ్మద్ ఆందోళనలు

**రాయ్‌బరేలీ:** ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో ఐ లవ్ మహమ్మద్ ఆందోళనకు పిలుపునిచ్చిన స్థానిక ముస్లిం పూజారి, ఇత్తెహద్ ఇ మిల్లత్ కౌన్సిల్ చీఫ్ తౌకీర్ రాజాను అరెస్టు చేశారు. శనివారం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఐ లవ్ మహమ్మద్ క్యాంపేన్‌కు మద్దతు ఇచ్చేవాళ్లు భారీ సంఖ్యలో హాజరుకావాలని తౌకీర్ రాజా పిలుపునిచ్చారు. దీంతో శుక్రవారం ప్రార్థనల తర్వాత భారీగా ఆయన ఇంటి ముందు జనం గుమ్మిగూడారు. ప్రస్తుతం పోలీసులు ఆయన్ను విచారిస్తున్నారు.శుక్రవారం రాళ్లు రువ్విన స్థానికులపై పోలీసుల లాఠీఛార్జ్ చేశారు. ఈ ఘటనలో పది మంది పోలీసులు గాయపడ్డారు. రాజా ఇంటి ముందు ప్లకార్డులతో జనం భారీగా గుమ్మికూడి నినాదాలు చేశారు. దానికి సంబంధించిన వీడియోను రిలీజ్ చేశారు. బరేలీ ఘటనతో లింకున్న 8 మందిని అరెస్టు చేశారు. 50 మందిని కస్టడీలోకి తీసుకున్నారు. గుర్తు తెలియని 1700 మందిపై కేసు ఫైల్ చేశారు.ఐ లవ్ మహమ్మద్ ప్రచారం దేశవ్యాప్తంగా వ్యాపించింది. గుజరాత్‌లోని గాంధీనగర్ జిల్లాలో ముస్లింలు కొన్ని షాపులు, వాహనాలను ధ్వంసం చేశారు. కర్నాటకలోని దేవనగిరిలో కూడా ఐ లవ్ మహమ్మద్ పోస్టర్లు వెలిశాయి. దీంతో అక్కడ రెండు గ్రూపుల మధ్య రాళ్లు రువ్వే సంఘటనలు జరిగాయి. యూపీలోని ఉన్నావో, మహారాజ్‌ఘంజ్, లక్నో, కౌషాంబిలో కూడా అల్లర్లు చోటుచేసుకున్నాయి. ఈద్ మిలాద్ ఉన్న నబి సందర్భంగా సెప్టెంబర్ 4వ తేదీన యూపీలోని కాన్పూర్‌లో ర్యాలీ సమయంలో ఐ లవ్ మహమ్మద్ పోస్టర్ వెలిసింది. ర్యాలీ రూట్లో ఉన్న ఓ టెంటుకు ఐ లవ్ మహమ్మద్ పోస్టర్ వేశారు. హిందువుల పండుగల చేసుకుంటున్న ప్రదేశంలో కావాలనే ముస్లింలు ఆ పోస్టర్‌ను పెట్టినట్లు హిందూ గ్రూపులు ఆరోపించాయి. దీంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ నెలకొన్నది. తమ పోస్టర్లను చింపేసినట్లు హిందువులు ఆరోపించారు. అయితే మహమ్మద్ ప్రవక్త పట్ల తమ ప్రేమను వ్యక్తం చేస్తుంటే మమ్మల్ని టార్గెట్ చేస్తున్నారని ముస్లింలు పేర్కొన్నారు. ఆ తర్వాత సోషల్ మీడియాలో ఐ లవ్ మహమ్మద్ ట్రెండింగ్ అయ్యింది.వారణాసిలో ఐ లవ్ మహమ్మద్‌కు వ్యతిరేకంగా పోస్టర్లు వేశారు. ఐ లవ్ మహదేవ్ అని ప్లకార్డులు పెట్టారు.శుక్రవారం ప్రార్థనల అనంతరం పెద్దఎత్తున కొత్వాలి ఏరియాలోని మసీదు వెలుపల జనం గుమిగూడారు. 'ఐ లవ్ మహమ్మద్' పోస్టర్లు పట్టుకుని పోలీసులతో ఘర్షణకు దిగారు. రజా ప్రతిపాదించిన ప్రదర్శనకు పోలీసులు అనుమతి నిరాకరించడం, చివరి నిమిషంలో ప్రదర్శన నిలిచిపోవడంతో ఆ గుంపు రెచ్చిపోయినట్టు చెబుతున్నారు.జైలుకు రజాహింసాత్మక ఘటనల అనంతరం రజాతో సహా 8 మందిని జైలుకు పంపినట్టు పోలీసులు తెలిపారు. రాళ్లు రువ్వడంతో పాటు విధ్వంసానికి పాల్పడిన మొత్తం 39 మందిని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. వీరిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయి. ఘటనా స్థలి నుంచి పిస్తోళ్లు, పెట్రోల్ బాటిల్స్, బాటన్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నట్టు బరేలీ ఎస్ఎస్?పీ అనురాగ్ ఆర్య తెలిపారు.గాయపడిన 22 మంది పోలీసులుశుక్రవారంనాడు జరిగిన హింసాత్మక దాడుల్లో 22 మంది పోలీసు సిబ్బంది గాయపడినట్టు ఎస్ఎస్‌పీ వివరించారు. వీరిలో పలువురు మారణాయుధాల కారణంగా గాయపడ్డారని, మెడికల్ పరీక్షలు జరుపుతున్నామని చెప్పారు. ఆందోళనకారులు కాల్పులు జరిపారనేది నిస్సందేహమన్నారు. 2500 మంది నుంచి 3000 మంది గుర్తుతెలియని వ్యక్తులు ఇందులో పాల్గొన్నారని, వారిని గుర్తించి పనిలో ఉన్నామని వివరించారు. నదీమ్ అనే వ్యక్తి ఫోన్ కాల్స్, వాట్సాప్‌తో పలువురితో కాంటాక్ట్ జరిపినట్టు తెలిసిందని, ప్రస్తుతం పరారీలో ఉన్న అతని కోసం గాలిస్తున్నామని చెప్పారు.




# అన్ని పార్టీలతో సఖ్యతగానే ఉన్నాం ఏ కూటమి నుంచీ ఆహ్వానం రాలేదు

**చెన్నై:** అన్ని పార్టీలతోనూ డీఎండీకే స్నేహపూర్వకంగానే మెలగుతోందని, అయినప్పటికీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పొత్తుపై చర్చించేందుకు ఇప్పటి వరకు ఏ కూటమి నుంచి కూడా తమకు ఆహ్వానం అందలేదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమలత అన్నారు. శనివారం కోయంబేడులోని పార్టీ కార్యాలయం వద్ద తన ప్రచార వాహనాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ జనవరి 9న కడలూరులో పార్టీ మహానాడు జరుపనున్నామని, ఆ సభలోనే ఏ కూటమితో పొత్తుపెట్టుకుంటామనే విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తానన్నారు. నటుడు విజయ్ రాకతో రాష్ట్ర రాజకీయాల్లో తప్పకుండా మార్పు వస్తుందన్నారు. ఇటీవల సీఎం స్టాలిన్‌అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన తర్వాత తాను ఆయన నివాసానికి వెళ్ళి పరామర్శించానని,మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి కుటుంబ సభ్యులు, తమ కుటుంబ సభ్యుల మధ్య ఎన్నో యేళ్లుగా సన్నిహిత సంబంధాలున్నాయని, కెప్టెన్‌తో తన వివాహాన్ని జరిపింది కరుణానిధే అనే విషయం అందరికీ తెలిసిందేనని ఆమె చెప్పారు. విజయ్ సినిమాలలో రాణించినట్లు రాజకీయాల్లో రాణించడం సులువైన విషయం కాదని చెప్పారు.



# మా విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరు

**చెన్నై:** వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) ధీమా వ్యక్తం చేశారు. మాజీ సీఎం, ప్రతిపక్షనేత ఈపీఎస్ 'మక్కలై కాప్పోం-తమిళగత్తై మీడ్పోం' అనే నినాదంతో చేపట్టిన ప్రచారయాత్ర శుక్రవారం కరూర్ జిల్లాలోని అరవకురిచ్చి అసెంబ్లీ నియోజకవర్గం మీదుగా సాగింది. కరూర్ వేలుస్వామి మఠం జంక్షన్‌లో జరిగిన రోడ్‌షోలో ఈపీఎస్ మాట్లాడుతూ.తన ప్రచార సభకు పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలను చూస్తుంటే అప్పుడే ఎన్నికల్లో గెలిచినంత ఆనందంగా ఉందన్నారు. ఈ సభ ప్రతిపక్షాలను తప్పకుండా వణికిస్తుందని, 2026లో జరగనున్న ఎన్నికల్లో అన్నాడీఎంకే నేతృత్వంలో ఏర్పడే కూటమి అధికార పీఠమెక్కుతుందని, దీనిని ఏ శక్తి అడ్డుకోలేదని ఆయన ధీమా వ్యక్తంచేశారు. నట చక్రవర్తి శివాజీ గణేశన్ కంటే అవినీతి మంత్రిగా న్యాయస్థానం చేత చివాట్లు తిన్న సెంథిల్‌బాలాజీ బాగా నటిస్తారని,ఆయన ఎన్నికల సమయంలో ఓటర్లకు నగదు, నగలు పంపిణీ చేసి గెలవడం అలవాటుగా మార్చుకున్నారని విమర్శించారు. కొత్త పథకాల పేరుతో డీఎంకే పాలకులు ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని, కరూర్‌లో తాజాగా డిప్యూటీ సీఎం ఉదయనిధి ప్రారంభించిన బస్‌స్టేషన్ నిర్మాణంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని, దీంతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై అన్నాడీఎంకే అధికారంలోకి వచ్చాక చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈపీఎస్ హెచ్చరించారు.



# టెరిటోరియల్ కౌన్సిల్ ఎన్నికల్లో బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ క్లీన్ స్వీప్

**గౌహతి:** అస్సాంలో జరిగిన బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్ (బీటీసీ) ఎన్నికల్లో హగ్రామా మొహిలరీ నేతృత్వంలోని బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీపీఎఫ్) క్లీన్ స్వీప్ చేసింది. 40 స్థానాలకు గాను 28 సీట్లు గెలుచుకున్నది. గత కౌన్సిల్‌లో కూటమి భాగస్వాములైన యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్ (యూపీపీఎల్) ఏడు, బీజేపీ ఐదు స్థానాల్లో విజయం సాధించాయి. అయితే గతంలో గెలిచిన 12, 9 స్థానాల కంటే ఈసారి తక్కువ సీట్లతో సరిపెట్టుకున్నాయి. గాయకుడు జుబీన్ గార్గ్ మరణం కారణంగా ఎన్నికలకు మూడు రోజుల ముందు ప్రచారాన్ని రద్దు చేయడం బీజేపీకి ఎదురుదెబ్బ తగిలింది.కాగా, కోక్రాఝర్, చిరాంగ్, బక్సా, ఉదల్గురి, తముల్పూర్ అనే ఐదు జిల్లాలతో కూడిన 40 మంది సభ్యులున్న బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్ (బీటీసీ)కు సెప్టెంబర్ 22న ఎన్నికలు జరిగాయి. బీపీఎఫ్ చీఫ్ మొహిలరీ, దేబర్‌గావ్ నియోజకవర్గం నుంచి గెలిచారు. అయితే యూపీపీఎల్‌లో చేరిన మాజీ సహచరుడు ఖంపా బోర్గోయరీ చేతిలో చిరాంగ్‌ద్వార్ స్థానాన్ని కోల్పోయారు. గోయిమారి స్థానంలో బీటీసీ చీఫ్ ప్రమోద్ బోరో గెలిచారు. బీపీఎఫ్‌కు చెందిన ప్రకాష్ బసుమతరి చేతిలో డోట్మాలో ఓడిపోయారు. బోడోలాండ్ టెరిటోరియల్ రీజియన్ (బీటీఆర్) తదుపరి కౌన్సిల్‌ను ఎన్డీయే ఏర్పాటు చేస్తుందని అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ తెలిపారు.మరోవైపు 2020 జనవరి 27న ఢిల్లీలో జరిగిన బోడో ఒప్పందంపై సంతకం తర్వాత ఇది రెండవ కౌన్సిల్ ఎన్నికలు. 2020 ఎన్నికల్లో 17 సీట్లతో ఏకైక అతిపెద్ద పార్టీగా బీపీఎఫ్ అవతరించింది. అయితే 12 స్థానాల్లో గెలిచిన యూపీపీల్, 9 స్థానాల్లో రాణించిన బీజేపీ, ఒక్క సీటులో గెలిచిన గణ సురక్ష పార్టీ (జీఎస్పీ)తో కలిసి కౌన్సిల్‌ను ఏర్పాటు చేసింది. అంతకు ముందు మూడేళ్లు వరుసగా కౌన్సిల్‌కు నేతృత్వం వహించిన బీపీఎఫ్ కూడా ఎన్డీయే కూటమిలో చేరింది. 2020 ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక స్థానాన్ని మాత్రమే గెలుచుకున్నది. ఆ పార్టీ నుంచి ఎన్నికైన సభ్యుడు ఆ తరువాత బీజేపీలో చేరాడు. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరూ గెలువలేదు.




# ఆర్ఎస్ఎస్‌కు నేటితో వందేళ్లు దేశవ్యాప్తంగా సంబరాలు



**నాగపూర్ :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ఏర్పాటు చేసి నేటికి వందేళ్లు అయ్యింది. డాక్టర్ కేశవ్ బలిరాం హెడ్గేవర్ ఈ సంస్థను ప్రారంభించారు. ఆయనతో పాటు మరో 17 మంది దీనిలో భాగస్వామ్యులయ్యారు. సెప్టెంబర్ 27, 1925 విజయదశమి రోజున ఆర్ఎస్ఎస్‌ను స్టార్ట్ చేశారు. వందేళ్ల సందర్భంగా ఏడాది పాటు సంబరాలు నిర్వహించనున్నారు. ఆర్ఎస్ఎస్‌కు దేశవ్యాప్తంగా 83 వేల శాఖలు ఉన్నాయి. లక్షల సంఖ్యలో వాలంటీర్లు ఉన్నారు. హిందువుల్లో ఐక్యత, షణ,క్యారెక్టర్ నిర్మాణం ఉద్దేశంతో హెడ్గేవర్ ఆ సంస్థను ప్రారంభించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పేరును ఓటింగ్ ద్వారా 1926లో ఫైనలైజ్ చేశారు. జరిపాపట్కా మండల్, భారతోదారక్ మండల్ పేర్ల కోసం ఓటింగ్ జరిగింది. నాగపూర్‌లో ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాల యం ఉన్నది. ఆ తర్వాత వార్ధాలో తొలి శాఖను ప్రారంభించారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా విస్తరించింది.

# సోనమ్ వాంగ్‌చుక్‌కు పాక్ అధికారితో సంబంధాలు

**లద్దాఖ్ :** లద్దాఖ్ లో హింసను రెచ్చగొట్టారన్న ఆరోపణలతో వాతావరణ పరిరక్షణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు నిన్న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. జాతీయ భద్రతా చట్టం(ఎన్ఎస్ఏ) కింద అరెస్టు చేసి జోధ్‌పూర్ సెంట్రల్ జైలుకు తరలించారు. ఆయన అరెస్ట్ నేపథ్యంలో తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. వాంగ్‌చుక్‌కు దాయాది దేశం పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాదు పాక్‌తోపాటూ మన పొరుగు దేశం బంగ్లాదేశ్‌ను కూడా ఆయన సందర్శించినట్లు లద్దాఖ్ డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ తెలిపారు.లెహ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ.. పాక్‌కు చెందిన ఇంటెలిజెన్స్ అధికారిఒకరితో వాంగ్‌చుక్‌కు సంబంధాలు ఉన్నట్లు తెలిపారు. అతడితో వాంగ్‌చుక్‌కు సంబంధాలు ఉన్నట్లు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని వివరించారు. అంతేకాదు పాక్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి వాంగ్‌చుక్ హాజరైనట్లు కూడా తేలింది. అతను బంగ్లాదేశ్‌ను కూడా సందర్శించినట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయాలపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోందని డీజీపీ వెల్లడించారు. సోనమ్ వాంగ్‌చుక్‌కు రెచ్చగొట్టే చరిత్ర ఉందని.. ఎఫ్‌సీఆర్ఏ నిధుల ఉల్లంఘనకు సంబంధించి కూడా దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలంటూ వాంగ్‌చుక్ నాయకత్వంలో నిరాహార దీక్ష చేస్తున్న 15 మందిలో ఇద్దరు వ్యక్తుల ఆరోగ్యం క్షీణించడంతో వారిని సెప్టెంబర్ 10న దవాఖానకు తరలించిన దరిమిలా ఎల్ఏబీ యువజన విభాగం బంద్‌కి పిలుపు ఇచ్చింది. మంగళవారం తన 15 రోజుల దీక్షను విరమించిన వాంగ్‌చుక్ హింసకు పాల్పడవద్దని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అయితే ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో పోలీసులు లాఠీలకు పనిచెప్పాల్సి వచ్చింది. ఆ తర్వాత లెహ్‌లో బీజేపీ కార్యాలయానికి నిప్పు పెట్టిన ఆందోళనకారులు దాని ఎదుట నిలిపి ఉన్న భద్రతా సిబ్బంది వాహనాన్ని దగ్ధం చేశారు. ఈ అల్లర్లకు వాంగ్‌చుక్‌కే కారణమని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఆయన్ని పోలీసులు అరెస్ట్ చేశారు




# వాంగ్‌చుక్‌కు పాక్‌తో సంబంధాలు లద్దాఖ్ హింసపై డీజీపీ ప్రకటన

**లెహ్:** కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్‌కు రాష్ట్రహోదా కల్పించాలనే డిమాండ్‌తో ఇటీవల నిరాహార దీక్ష జరిపిన పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కు పాకిస్థాన్‌తో సంబంధాలున్నాయని లద్దాఖ్ డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ శనివారంనాడు తెలిపారు. పొరుగుదేశాల్లో ఆయన జరిపిన పర్యటనలపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు.లెహ్‌లో నిరసనలను రెచ్చగొట్టారంటూ వాంగ్‌చుక్‌ను జాతీయ భద్రతా చట్టంకింద శుక్రవారంనాడు అరెస్టు చేశారు. అనంతరం రాజస్థాన్‌లోని జోథ్‌పూర్ సెంట్రల్ జైలుకు ఆయనను తరలించారు.పట్టుబడిన పాక్ ఇంటెలిజెన్స్ అధికారిడిజీపీ జామ్వాల్ శనివారంనాడు లెహ్‌లో జరిపిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పాక్ ఇంటెలిజెన్స్ అధికారిని ఇటీవల పోలీసులు అరెస్టు చేసారని, అతను వాంగ్‌చుక్‌తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపుతూ వచ్చారని ఆరోపించారు. 'సరిహద్దుల వెంబడి సమాచారాన్ని పంపుతున్న పాక్ పీఐఓని ఇటీవల మేము అరెస్టు చేసాం. అందుకు సంబంధించిన రికార్డులు మా దగ్గర ఉన్నాయి. ఆయన (వాంగ్‌చుక్) పాకిస్థాన్‌లో జరిగిన డాన్ ఈవెంట్‌కు హాజరయ్యారు. బంగ్లాదేశ్‌లో కూడా పర్యటించారు. ఇవన్నీ అనేక ప్రశ్నలకు తావిస్తున్నాయి. ప్రస్తుతం వీటన్నింటిపై విచారణ జరుపుతున్నాం' అని చెప్పారు.ఈనెల 24న లెహ్‌లో నిరసనల సందర్భంగా హింసను వాంగ్‌చుక్ రెచ్చగొట్టారని కూడా డీజీపీ ఆరోపించారు. ఆందోళనకారులు పలు వాహనాలకు, స్థానిక బీజేపీ కార్యాలయానికి నిప్పుపెట్టారు. పెద్దఎత్తున చెలరేగిన ఈ హింసాకాండలో నలుగురు మృతిచెందగా, సుమారు 80 మంది గాయపడ్డారు.



# మావోల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ధ్వంసం



**మెట్టగూడ, సెప్టెంబర్ 27:** ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా మెట్టగూడా అటవీ ప్రాంతంలో ఉన్న మావోయిస్టుల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని భద్రతా దళాలు ఇవాళ ధ్వంసం చేశాయి. ఫ్యాక్టరీ నుండి భారీ ఎత్తున విస్ఫోటక పదార్థాలు, యంత్రాలు స్వాధీనం చేసుకున్నాయి.ఆపరేషన్ కొనసాగుతున్న సమయంలో మావోయిస్టులు పెద్ద లాంచర్ తయారీలో నిమగ్నమై ఉన్నట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. ఎస్పీ కిరణ్ చవాన్ నాయకత్వంలో భద్రతా బలగాలు భారీ ఆపరేషన్ నిర్వహించి ఈ మేరకు విజయం సాధించాయి.సుక్మా జిల్లా దళాలు, కోబ్రా 203 టీం సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్ క్యాంప్ మెట్టగూడ ప్రాంతంలో జరిగింది. భద్రతా సిబ్బంది పెద్ద ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలు, భారీ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో నిలువు మిల్లింగ్ యంత్రం, %దీ+యా% లాంచర్, షెల్లు, పైపులు ఉన్నాయి.

# పాలస్తీనాకు మద్దతు ఇవ్వడమంటే.యూదులను చంపడమే: నెతన్యహూ

**న్యూయార్క్:** ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యహూప్రసంగిస్తున్న సమయంలో కొన్ని దేశాల ప్రతినిధులు వాకౌట్ చేశారు. ఈ ఘటన శుక్రవారం జరిగింది. కొన్ని దేశాల ప్రతినిధులు మాత్రం నెతన్యహూ మాట్లాడుతున్న సమయంలో లేచి నిలబడి చప్పట్లు కొట్టారు. పాలస్తీనాకు ప్రత్యేక హోదా ఇవ్వాలని వాదిస్తున్న పశ్చిమ దేశాలను నెతన్యహూ తప్పుపట్టారు. యూదులను ఊచకోత కోసేందుకు పశ్చిమ దేశాలు ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు.గాజాలో రెండేళ్లుగా దాడి చేస్తున్న ఇజ్రాయిల్‌ను ఆపేందుకు ప్రపంచ దేశాలు ప్రయత్నిస్తున్నాయి. అమెరికా కూడా తన వంతు ప్రయత్నంగా దౌత్యపరమైన చర్చల ద్వారా ఇజ్రాయిల్ దూకుడు అడ్డుకునే ప్రయత్నం చేసింది. కానీ ఆ ప్రయత్నాలు ఫలించడం లేదు. ఫ్రాన్స్, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా దేశాలకు చెందిన ప్రతినిధులు పాలస్తీనా హోదా ఇవ్వాలని వాదిస్తున్న పశ్చిమ దేశాలను నెతన్యహూ స్టేట్‌కు ఆమోదం తెలిపారని, హమాస్ నేరాలను చూసి కూడా వాళ్లు మద్దతు ఇచ్చారని నెతన్యహూ ఆరోపించారు.పాలస్తీనాకు మద్దతు ఇవ్వడం అంటే యూదుల్ని చంపడమే అని ఆయన అన్నారు. ఇజ్రాయిల్ దాడుల వల్ల గాజ లో రెండేళ్ల నుంచి 65 వేల మంది మరణించినట్లు తెలుస్తోంది.



# మూసీ విశ్వరూపం!



ఈ నగరానికి ఏమయ్యింది...ఎందుకిలా వణుకుతోంది. హైదరాబాద్ పరిస్థితి ఇంత దారుణంగా తయారు కావడానికి కారణం ఎవరు. మూసీ ఉప్పొంగడంతో కాలనీలు అన్నీ నీట మునిగాయి. మూసీ పరివాహకం ఉప్పొంగి ప్రవహిస్తోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ వద్ద మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది. మూసీలో నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి భారీగా వరద చేరింది. బస్టాండ్ పరిసర ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. శుక్రవారం కురిసిన వర్షానికి ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ వంతెనలపై నుంచి మూసీ ఉప్పొంగి ప్రవహిస్తోంది. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఇకపోతే నిరంతరాయంగా మూసీ ప్రవహిస్తే హైదరాబాద్‌కు కళ వస్తుంది. నగరం మధ్యలో నది ప్రవహిస్తే ఎంత సుందరంగా ఉంటుందో ఇప్పుడు కళ్లకు కనిపిస్తోంది. వరుసగా కొన్నిరోజుల నుంచి కురుస్తున్న వానల కారణంగా మూసీ ఉప్పొంగుతోంది. ఇప్పుడే హైడ్రా ఎందుకన్న చర్చ జరగాలి. మూసీ ప్రక్షాళన ఎందుకన్న చర్చ జరగాలి.ఎక్కడిక్కడ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో నాలాలు ఉప్పొంగు తున్నాయి. హైదరాబాద్ రోడ్లు వాగులను తలపిస్తున్నాయి. ఇప్పుడు మూసీ ఉధృతితో చుట్టుపక్కల ఆక్రమణలు కొట్టుకు పోయాయి. హైడ్రా దాడులతో అనేక మంచి పనులు జరిగాయి. ఆక్రమణల చెరవీడుతోంది. బతుకమ్మకుంట కొంతయినా కళ సంతరించుకుంది. నాలాలపై ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయాల్సి ఉంది. హైడ్రా ఎంతగా దూకుడు ప్రదర్శిస్తే ప్రభుత్వంపై అంతగా వ్యతిరేకత వస్తుందన్న భావనలో బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఉన్నాయి. అందుకే పేదలకు మద్దతుగా మాట్లాడుతున్నాయి. అగ్గి రాజేసేలా మాట్లాడుతున్నాయి. ఎక్కడ లేని మొసలి కన్నీరు కారుస్తున్నాయి. ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరుకుంటున్నాయి. ఆక్రమణలు కూల్చాల్సిందే అని ఆనాడు కెసిఆర్ గట్టిగానే అన్నారు. దీనికి సమాధానం చెప్పాలని మరోవైపు కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఎవరికి వారు రాజకీయ కోణంలో తమకు లాభమా కాదా అనన ధోరణిలో మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో దశాబ్దాలుగా మూసీ ఆక్రమణలు జరిగాయి. ఓ నది కాస్తా.. చిన్న మురికి కాలువగా మారిపోయింది. ఇప్పుడు అది ఎలా ఉండేదో తాజా వరదలతో స్పష్టంగా తెలుస్తోంది. మూసీ ప్రవాహంతో అందులో ఉన్న వారు బయటకు రాక తప్పలేదు. అక్కడి నిర్వాసితులకు నష్టపరిహారం...పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. అయినా అక్కడ కూల్చివేతల వల్ల జరిగే నెగెటివ్ ప్రచారం అంతా ఇంతా కాదు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అయితే అందరికన్నా బిఆర్ఎస్ రాజకీయ లబ్ది పొందేలా చూస్తున్నది. వివిధ అంశాలపై ఎదురుదాడి చేయడం ద్వారా తమపై వచ్చిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హైడ్రాతో రేవంత్‌రెడ్డికి చెడ్డపేరు వస్తుందని, అది తమకు కలసి వస్తుందని భావిస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఇప్పుడు విపక్ష బీఆర్ఎస్ ఏకపక్ష దాడి చేస్తోంది. కూల్చివేతల కారణంగా ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చారని అంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. తదుపరి మూసీ పరివాహక ప్రాంతాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. అయితే చాలా కాలంగా మూసీని ఆక్రమించుకుని ఉంటున్నారు కాబట్టి వరదలు వస్తే ఏమిటో ఇప్పుడు తెలిసి వస్తోంది. విపక్షాలు రాజకీయం చేయకుండా మూసీ ప్రవాహాలను చూడాలి. మూసారాం బాగ్ బ్రిడ్జి మూసేసారు. చాదర్‌ఘాట్ బ్రిడ్జి మూసేసారు. మూసీ ఉప్పొంగడంతో పలుచోట్ల రాకపోకలునిలిచి పోయాయి. అందుకే హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల ఉపయోగం ఏమిటో ప్రజలకు ఖచ్చితంగా తెలుసని ధీమాగా ఉన్నారు. నిజంగా మూసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి.. అనుకున్న విధంగా ప్రాజెక్టును పట్టాలెక్కిస్తే.. రివర్ సిటీగా హైదరాబాద్ మారిపోతుంది. బ్యూటిఫుల్ లుక్ వస్తుంది. చెరువులు, నాలాల ఆక్రమణలు లేకపోతే.. ఎంత వర్షం పడినా ముంపు ఉండదు. ఐదేళ్ల కిందట హైదరాబాద్‌లో అతి భారీ వర్షం కురిసింది. ఎంత అంటే.. ఎప్పుడూ నీళ్లు చూడని రోడ్లు కూడా నదుల్లా పారాయి. పదుల సంఖ్యలో జనం కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లోని సగం ఇళ్లు నీట మునిగాయి. అంత వరద వందేళ్లలో రాలేదని అప్పటి ప్రభుత్వం చెప్పింది. నాలాలు కబ్జాకు గురయ్యాయని.. చెరువుల్ని కబ్జా చేశారని అన్నింటినీ క్లియర్ చేసి..మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని ప్రకటించారు. ఇప్పుడు అంతకుమించి వర్షం పడింది. మూసీ గర్జిస్తోంది. హైదరాబాద్ అంతటా రోడ్లు వాగుల్లా మారుతున్నాయి. గతేడాది వరదల కారణంగా ఖమ్మం, విజయవాడ ప్రజలు ఎంతగా నష్టపోయారో చూశాం. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసు కోవాలి. ఖచ్చితంగా చెరువుల్ని.. నాలాల్ని.. కాపాడుకోవా లని ప్రజలు కూడా కోరుకుంటున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి మద్దతు లభిస్తోంది. మూసీ విషయంలో నిరుపేదలకు ప్రత్యామ్నా యం చూపించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది కాబట్టి.. అక్కడా వ్యతిరేకత రాదని.. వచ్చినా మిగతా ప్రజల మద్దతు ఎక్కువ ఉంటు ందని భావిస్తున్నారు. ఈ వరదలతో అయినా మూసీ ఆక్రమణ దారులు కళ్లు తెరవాలి.

# వంటింట్లో నూనెల మంట

## పెరిగిన వంటనూనెల ధరలు

## అంతగా కనిపించని జిఎస్టీ ప్రభావం



**న్యూఢిల్లీ,సెప్టెంబర్27:** పండుగ సీజన్‌లో వంటనూనెలు మంటపెడుతున్నాయి. వంట చేసుకోవాలంటేనే ఆలోచించాల్సి వస్తోంది. జిఎస్టీ తగ్గి ధరలు దిగివస్తాయనుకుంటున్న వేళ వంటనూనెలు మంటపుట్టిస్తున్నాయి. దసరా, దీపావళి వంటి కీలక పండుగల సమయంలో వంట నూనెల ధరలుభారీగా పెరగడం ఆందోళనకు గురి చేసింది. లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ ఏకంగా 172 రూపాయలకు చేరింది. జిఎసటీ రేట్లు తగ్గించిన సమయంలో దిగిరావాల్సిన నూనెలు మండుతున్నాయి. ఈ మధ్య కాలంలో 142 వరకు ఉన్న సన్‌ఫ్లవర్ ధర ఏకంగా 30 రూపాయలు పెరిగింది. ఇలా ఒక్కటేమిటి..అన్ని నిత్యావసర ధరలు భారీగా పెరిగాయి. వీటికి తోడు నిత్యం వాడే నూనె ధరలు పెరగడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ అధికారిక గణాంకాల ప్రకారం, ఈ నెల రోజుల్లో ఆవనూనె ధరలు 9.10 శాతం, పామాయిల్ ధరలు 14.16 శాతం పెరిగాయి. నెల రోజుల్లో, ఆవనూనె ధర ఇటు రిటైల్ మార్కెట్‌లో అటు ఆన్‌లైన్ కిరాణా కంపెనీల పోర్టల్స్‌లో 26 శాతం పెరిగింది. నెల రోజుల క్రితం ఆన్‌లైన్ కిరాణా పోర్టల్‌లో లీటరు ఆవనూనె రూ.139 కి లభించగా, ఇప్పుడు దీని ధర లీటరుకు రూ.230 కి చేరుకుంది. అంటే గత నెలలో ధరలు 26.61 శాతం పెరిగాయి. మస్టర్డ్ ఆయిల్‌ను ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో వంటనూనెగా ఉపయోగిస్తారు. ప్రభుత్వ లెక్కలు కూడా ఎడిబుల్ ఆయిల్ ధరల పెరుగుదల నిజమేనని చెబుతున్నాయి. దిగుమతి సుంకాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనివల్లే వంటనూనెల దిగుమతులు ఖరీదయ్యాయి. క్రూడ్ సోయాబీన్ ఆయిల్, క్రూడ్ పామాయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్నిపెంచింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల పామాయిల్ నుంచి సోయా వరకు అన్ని రకాల వంటనూనెల ఖరీదయ్యాయి. దేశీయ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దిగుమతి సుంకాన్ని పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ, రేట్ల పెంపు ప్రభావం నేరుగా సామాన్య జనంపై పడింది. నూనెలను ఎక్కువగా వినియోగించే పండుగ సీజన్‌లో, సరైన టైమ్ చూసి సర్కారు దెబ్బకొట్టింది.



# బంగారం ఆల్ టైమ్ రికార్డు..

# తులం రూ.1,18,900

పది గ్రాముల పసిడి ధర రూ.1,18,900 ఒక్క రోజే రూ.2,700 పెరిగిన రేటు కిలో వెండి రూ.3,220 పెరిగి రూ.1,39,600కి చేరిక న్యూఢిల్లీ : బంగారం, వెండి ధరలు రోజు రోజుకీ పరుగులు పెడుతూనే ఉ న్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో మం గళవారం 10 గ్రాముల పసిడి ధర ఏకంగా రూ.2700 పెరిగి రూ. 1,18,900కు చేరుకుంది. సురక్షితమైన ఆస్తిగా ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరగడం, అమెరికా హెచ్1బి వీసా పెంపు నేపథ్యంలో రూపాయి విలువ భారీగా పడిపోవ డం వంటివి బంగారం ధర పెరుగుదలకు కారణవుతున్నాయి. ఆల్ ఇండి యా సరఫ అసోసియేషన్ ప్రకారం, క్రితం రోజు 99.9 శాతం స్వచ్ఛత బంగారం ధర రూ.1,16,200 (10 గ్రాములు) వద్ద ముగిసింది. స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత పసిడి రికార్డు స్థాయిలో రూ. 1,18,300 (10 గ్రాములు)కు చేరింది.ఇది సోమవారం రూ.1,15,650 ధరతో పోలిస్తే రూ.2,650 వద్ద ముగిసింది. ట్రేడర్ల ప్రకారం, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ గణనీయంగా పడిపోయింది. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 10 గ్రాముల బంగారం ధర దాదాపు రూ.39,950 (50.60 శాతం) పెరిగింది. 2024 డిసెంబర్ 31న పసిడి ధర రూ.78,950 వద్ద ఉంది. ఇక వెండి కూడా బంగారం బాటలోనే పయనిస్తోంది. మంగళవారం కిలో వెండి ధర రూ.3,220 పెరిగి రూ.1,39,600 కు చేరుకుంది. సోమవారం రోజు ఇది

# ఐక్యరాజ్యసమితిలో మరోమారు పాక్ ప్రేలాపనలు



## సింధూ జలాల కట్టడి అంతర్జాతీయ ఉల్లంఘనగా వెల్లడి

## గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్27:** ఐక్యరాజ్యసమితి వేదికగా దాయాది పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టిగా బదులిచ్చింది. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సంగిస్తూ.. ఈ ఏడాది ప్రారంభంలో భారత్ నుంచి ప్రేరేపిత దాడిని ఎదుర్కొన్నామంటూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపి వేయడంపై ప్రస్తావించారు. తమ సైన్యం అద్భుతమైన నైపుణ్యం, ధైర్యం, చతురతతో భారత్ దాడిని తిప్పికొట్టాయంటూ చెప్పుకొచ్చారు. భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపివేయడాన్ని యుద్ధ చర్యగా అభివర్ణించారు. ఆయన వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతోందని పేర్కొంది. పాక్ ప్రధాని వ్యాఖ్యలపై భారత దౌత్యవేత్త పేటల్ గ్లహోత్ స్పందిస్తూ.. తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెప్పడానికి సిగ్గుపడదు. అయితే, ఏ స్థాయిలోనూ వాస్తవాలను వారి అబద్ధాలు దాచలేవు. ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో మునిగిపోయింది. ఉగ్రవాదంపై యుద్ధంలో భాగస్వామిగా నటిస్తూనే.. ఒక దశాబ్దం పాటూ ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించింది' అంటూ వ్యాఖ్యానించారు. పాక్ ప్రాయోజిత ఉగ్రవాద సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ జమ్ము కశ్మీర్‌లో ఊచకోతకు పాల్పడింది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. మే 10న యుద్ధం ముగించాలంటూ పాక్ సైన్యమే భారత్‌ను వేడుకుంది. కానీ వాళ్లు (పాక్‌ను ఉద్దేశిస్తూ) మేము యుద్ధంలో గెలిచాము అంటూ, శాంతిని నెలకొల్పామంటూ చెప్పుకుంటు-న్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన రన్‌వేలు, హ్యాంగర్లను పాక్ విజయంగా భావిస్తే.. దాయాది దేశం దాన్ని ఆస్వాదించొచ్చు. భారత్‌లోని అమాయక పౌరులపై జరిగిన దాడికి పాక్ బాధ్యత వహించాలి. పాక్ నిజంగా శాంతిని కోరుకుంటే.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ఆపి భారత్ కోరుకున్న ఉగ్రవాదులను అప్పగించాలి. అణు బెదిరింపులతో ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని భారత్ ఎప్పటికీ సహించదు. అలాంటి వాటికి తలొగ్గదు' అని పేటల్ గ్లహోత్ స్పష్టం చేశారు. అంతకుముందు ఐరాసలో పాక్ ప్రధాని మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేందుకు ట్రంప్ సాహసోపేత చొరవ ప్రశంసనీయమన్నారు. ట్రంప్ చర్యలు, నిర్ణయాలతో దక్షిణాసియాలో పెద్ద ముప్పు తప్పిందని వ్యాఖ్యానించారు. ప్రపంచ వ్యాప్తంగా పలు వివాదాల ముగింపునకు ట్రంప్ నిజాయితీగా కృషి చేస్తున్నారంటూ చెప్పుకొచ్చారు. ఆయన ప్రపంచంలో శాంతి ఉండాలని కోరుకుంటు-న్నారని వ్యాఖ్యానించారు. ఆయన జోక్యం చేసుకోకపోయి ఉంటే భారత్-పాక్‌ల మధ్య పూర్తిస్థాయి యుద్ధం జరిగేదంటూ చెప్పుకొచ్చారు. దక్షిణాసియాలో శాంతి స్థాపనకు ట్రంప్ చేసిన విశేష కృషికి గాను పాక్.. ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేసినట్లు- పాక్ ప్రధాని చెప్పారు. అనంతరం సింధు జలాలు, కశ్మీర్ అంశంపై షరీఫ్ మాట్లాడుతూ.. సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా రద్దు చేసిందని వ్యాఖ్యానించారు. 'సింధు నది జలాల విషయంలో భారత్ తీసుకున్న చర్యలు అంతర్జాతీయ చట్టాల్ని ఉల్లంఘిస్తున్నాయి.

# లడఖ్‌లో అల్లర్లను రెచ్చగొట్టిన సోనమ్ వాంగ్ చుక్‌కు పాక్‌తో సంబంధాలు



కేంద్రపాలిత ప్రాంతమైన లడఖ్ కు ప్రత్యేక రాష్ట్ర హెూదా కోరుతూ నిరాహారదీక్ష చేసిన సోనమ్ వాంగ్ చుక్ కు పాకిస్తాన్ తో సంబంధాలు ఉన్నాయని డిజీపీ ఎస్ డి సింగ్ జమ్వాల్ శనివారం నాడు పేర్కొన్నారు. పొరుగు దేశాలలో అతడి పర్యటనల విషయంలోనూ ఆందోళన ఉన్నట్లు తెలిపారు. నేషనల్ సెక్యూరిటీ చట్టం (నాసా) కింద శుక్రవారం వాంగ్ చుక్ ను అరెస్ట్ చేసి రాజస్థాన్ లోని జోధ్ పూర్ సెంట్రల్ జైలుకు తరలించారని అధికార వర్గాలు తెలిపాయి. వాంగ్ చుక్ తో సంబంధం కలిగాడని భావిస్తున్న పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ అధికారిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు డిజీపీ తెలిపారు.ఈ మధ్య తరచు లడఖ్ కు వస్తున్న పాక్ కు చెందిన ఇంటెలిజెన్స్ అధికారి మళ్లీ వచ్చినట్లు తెలిసి అరెస్ట్ చేశారు. అతడి కదలికల రికార్డును పోలీసుల వద్ద ఉంది.అరబ్ స్ప్రింగ్, - అరబ్ ప్రపంచంలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు, నేపాల్ జనరల్ జెడ్ నిరసనలను వివరిస్తూ, వాంగ్ చుక్ చేసిన ప్రసంగాలతో అల్లర్లు జరిగాయని పోలీసులు తెలిపారు. నిరసనకారులు లేహ్ లో బీజేపీ ఆఫీసు, పలు వాహనాలను తగులపెట్టారని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆరోపించింది.

ఆదివారం, సెప్టెంబర్ 28, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక


## ఆదోని పట్టణం లోతట్టు ప్రాంతంలో పర్యటించి పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ సిహెచ్ లోకేశ్వరి



**ఆదోని :**ఆదోని పట్టణము నందు గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణముగా లోతట్టు ప్రాంతములు జలమయం అగుచున్నవి. కావున రాబోయే రెండు రోజులు వాతావరణ శాఖ భారీగా వర్షాలు వచ్చే అవకాశము ఉన్నదని తెలియచేసినందున పట్టణ ప్రజల సౌకర్యార్థం మునిసిపల్ ఆఫీసు నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని వరద సంబంధిత సేవలకై ఫోన్ నెంబరు 8977766403 సంప్రదించాలని, సమాచారం ఇచ్చిన వెంటనే మా సిబ్బంది మిమ్మల్ని వెంటనే సంప్రదిస్తారని, మా మున్సిపల్ అధికారులు అందరూ సహాయక చర్యలు చేపట్టేందుకు అందరూ సిద్ధంగా ఉన్నారని మా సిబ్బందికి సమాచారం అందించండి మిమ్మల్ని వెంటనే సురక్షిత ప్రాంతానికి తీసుకెళ్తారు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే సంప్రదించాలని మున్సిపల్స్ చైర్ పర్సన్ తెలిపారు

## ఆదోని రంజల చెరువు ప్రాంత ప్రజలకు హెచ్చరిక



**ఆదోని :**ఆదోని రంజల చెరువు పరిసరాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనసేన పార్టీ నాయకులు పులి రాజు సూచించారు. ఇటీవల కర్నూలు జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా రంజల చెరువు పొంగిపొర్లే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.దసరా సెలవుల కారణంగా పిల్లలు చెరువు దగ్గరికి వెళ్లే ప్రమాదం ఎక్కువగా ఉందని ఆయన తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. "పిల్లలను చెరువు వద్దకు పంపకుండా ఇంట్లోనే అప్రమత్తంగా ఉంచాలని కుటుంబ సభ్యులు దృష్టి పెట్టాలి" అని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ కమిషనర్, పోలీస్ శాఖ, పరిశుద్ధ కార్మికులు ఎప్పటికప్పుడు సహాయం అందిస్తున్నారని, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఆర్డిటీకి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయాలి



**కళ్యాణదుర్గం**

కళ్యాణదుర్గం: ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు విదేశాల నుంచి వస్తున్న నిధుల పునరుద్ధరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శోభా రాణి ఇన్చార్జ్ ఎంపిడిఓ శివశంకర్ ను కోరారు. ఆర్ డి టి స్వచ్ఛంద సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలంటూ గ్రామపంచాయతీ తీర్మాన కాపీని శుక్రవారం సర్పంచ్ అందజేశారు. ఆరు దశాబ్దాలకు పైగా స్వచ్ఛంద సంస్థ జిల్లాలో అనేక ప్రజా ఉపయోగకర కార్యక్రమాలు చేపట్టిందన్నారు ఇలాంటి సంస్థకు ఎస్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయకపోవడం బాధాకరమన్నారు. పక్కా గృహాలు నిర్మాణం,విద్య, వైద్య ,పేద రైతులకు వివిధ రకాల ప్రోత్సాహకాలు, అనేక నైపుణ్యాల ప్రోత్సాహకం, ఉత్పత్తి చేసే వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం, క్రీడలు ,పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు లాంటి అనేక మంచి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఇలాంటి ఉపయోగకరమైన కార్యక్రమాలు ఆగిపోతే జిల్లా ప్రజలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు.

## రైతు సేవా కేంద్రములో సబ్సిడీ ఏరియా పంపిణీ

**కళ్యాణదుర్గం :**కంబదూరు మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం నందు సబ్సిడీయూరియాను రైతులకు శనివారం పంపిణీ చేశామని ఏవో మహేష్ మీడి యా కు తెలిపారు. ప్రతి రైతు కు 2 బస్తాల చొప్పున ఒక బస్తా కు 266.9 రూపాయల సబ్సిడీ ధర తో ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలం లోని రైతులకు అందజేస్తామని ఆయన చెప్పారు ఈ సదవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన మండల రైతులను కోరారు .

## 1వ వార్డ్ సచివాలయంలో అప్లికేషన్ల వెరిఫికేషన్



**ధర్మవరం :** ధర్మవరం మునిసిపాలిటీలోని 1వ వార్డ్ లో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమము అప్లికేషన్ వెరిఫికేషన్ నిర్వహించామని తెలుగుదేశం పార్టీ నాయకులు రాళ్లపల్లి షరీఫ్ తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అదేశాల మేరకు GS కొట్టాల, శాంతినగర్ కాలనీ వాసులు సమర్పించిన అర్జీలను సచివాలయ అధికారుల తో వెరిఫికేషన్ చేయించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో నాగూర్ ఉమర్, మందల సురేష్ బాబు, బత్తల గంగాధర్, అంగజాల పోతలయ్య, చెడిపోతుల లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెంబకూరు హెచ్ డబ్ల్యు అంగన్వాడీ కేంద్రంను తనిఖీ చేసిన...

**సిడిపివో నాగవేణి**




**రామసముద్రం, సెప్టెంబర్ 27,** అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం, చెంబకూరు గ్రామ పంచాయతీ, దిన్నిమీద హరిజనవాడ అంగన్వాడీ మెయిన్ కేంద్రంను శనివారం మదనపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ నాగవేణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిడిపీవో మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలకు మెనూ ప్రకారం ఫుడ్ పెట్టాలని, పిల్లల పెరుగుదలపై, పోషణ తక్కువ వున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధచూపాలని తెలియజేశారు.అదేవిధంగా పిల్లల యొక్క తల్లితండ్రులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని అన్నారు. పిల్లల ఎత్తు, బరువులను చెక్ చేసి, పౌష్టిక ఆహార లోపానికి గురికాకుండా సమతుల ఆహారం అందించాలని, గర్భిణీ స్త్రీలను గుర్తించి ప్రతిరోజు వారిని సంప్రదించి,తగు సూచనలు ఇవ్వాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిడిపివో నాగవేణి, సూపర్వైజర్ రమాదేవి,అంగన్వాడి కార్యకర్తలు, పిల్లలు పాల్గొన్నారు.

## త్వరలోనే గ్రామీణ ప్రాంతాల్లో కూడా 70 అన్న క్యాంటీన్లు

**కళ్యాణ దుర్గం :**సీఎం చంద్రబాబు ఆదేశాలు 2014 2019 మధ్యకాలంలో అన్న క్యాంటీన్లో పెట్టాం తమిళనాడులో అమ్మ క్యాంటీన్లో పెడితే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం దాని మరింత అభివృద్ధి చేసింది కానీ ఏపీలో దౌర్భాగ్యం అన్నా క్యాటన్లో రద్దు చేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నా క్యాంటీన్లను మళ్లీ ప్రారంభించాం ఇప్పుడు 2004 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేయుచున్నాం ఇప్పటివరకు అన్నా క్యాంటీన్లను ద్వారా ఐదు 72 కోట్ల భోజనాలు పెట్టాం 104 కోట్ల మేరకు సబ్సిడీ అందిస్తాం అన్నారు

## మైనార్టీల్లో పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తానుమైనార్టీ సంక్షేమ అసెంబ్లీ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం :**నజీర్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అర్బన్ నియోజకవర్గంలో మైనార్టీల సమస్యలు పరిష్కరిస్తామన్న ఎమ్మెల్యే రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వర్గాల్లో మైనార్టీలు మొదటి వరుసలో ఉన్నారని.. మైనార్టీల్లో పేదరిక నిర్మూలన కోసం కృషి చేయాల్సిన ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.అసెంబ్లీ సమావేశమందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన అసెంబ్లీ కమిటీలలోని సభ్యులతో శాసన సభ స్పీకర్, శాసన మండలి ఛైర్మన్ లు సమావేశం నిర్వహించారు. ఛైర్మన్ నజీర్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన మైనార్టీ సంక్షేమ కమిటీ సమావేశంలో సభ్యుని హోదాలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అసెంబ్లీ స్పీకర్ మండలి ఛైర్మన్ సభ్యులకు పలు కీలక అంశాలపై సూచనలు సలహాలు ఇస్తూ దిశానిర్దేశ్యం చేశారు. కమిటీల సభ్యులు మీ ప్రాంతంతో పాటు ప్రతి





జిల్లాలోనూ పర్యటించాలని.మైనార్టీ వర్గాల గురించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఇవ్వాలన్నారు. వారి స్థితిగతులపై నివేదికలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో మైనార్టీల జనాభ అధిక సంఖ్యలో ఉందన్నారు.ఇక్కడ చాలా మంది నిరుపేదలు ఉన్నారని.వారికి కనీసం నివాస స్థలం, ఇళ్లు లేవన్నారు. మరికొందరు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ఇలాంటి వారికి చేయూతనందించాల్సిన అవసరం ఉందన్నారు. మైనార్టీలకు ప్రత్యేకంగా రుణాలు, ఆర్థికాభివృద్ధి తోడ్పాటునివ్వాలన్నారు. ఏం చేస్తే వారు అన్ని రంగాల్లో రాణిస్తారన్న అంశాల గురించి క్షేత్రస్థాయికి వెళ్లి తెలుసుకుంటామన్నారు. అన్ని అంశాలను శాసనసభ, శాసనమండలికి నివేదిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## అల్లూరి కలెక్టర్ కి రోడ్డు సమస్యపై అర్జీ ఇచ్చిన ఉప సర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్

**అల్లూరి: :**అల్లూరి సీతారామ రాజు జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంకి గ్రామ పంచాయితీ పంచాయతీ. సర్పంచ్ బి సత్తిబాబు. ఉప సర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్. ఎంపీటీసీ. మరి గ్రామస్తులు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ వారికి అర్జీ ఇవ్వడం. కొమరాపురం నుండి పాకవెళ్లి వరకు నిర్మించిన బీటీ రహదారి మరమ్మతులు చేయించుట కొరకు అభ్యర్థన వాతంగి పంచాయితీలో గల కొమరాపురం గ్రామం నుండి లో దొడ్డి పంచాయతీ పాకవెళ్లి గ్రామం వరకు సుమారు 20 కిలోమీటర్ల బీటీ రహదారి. 2014 2015 సంవత్సరంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో వేయడం జరిగింది. ఈ రహదారి ఇన్ని సంవత్సరాల గడుస్తున్న ఒక్కసారి కూడా మరమ్మత్తులు చేయలేదు. ఈ రహదారి గుండా వాతంగి, ఓగి పాలెం ఓకుర్తి, పెదరెల్లంగి పాడు, బట్ట వారి వీధి, లోదొడ్డి, పూదేడు, క్రొత్త పూదేడు, కేశవరం, పాక వెల్లి గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు జరిగిస్తూ ఉంటారు. ఈ గ్రామాలలో అత్యధిక జనాభా గిరిజనులమే ఉన్నాము. ఈ రహదారి వేసి సుమారు పది సంవత్సరాలు అవ్వడం వలన ప్రతి 10 నుండి 15 మీటర్లకు ఒక చోట పెద్ద పెద్ద గుంతలు ఏర్పడినాయి. కొన్నిచోట్ల బీటీ మొత్తం పోయి మట్టి రోడ్డు మాత్రమే మిగిలినది. మెరుగైన వైద్యం సేవలు పొందాలి అంటే జడ్డంగి పీహెచ్సీ గానీ, ఏలేశ్వరం సిహెచ్సి గాని లేదా జిజిహెచ్ కాకినాడకి వెళ్లాలన్న ఈ రహదారి వెంబడి ప్రయాణం సాగించాలి. గర్భిణీ స్త్రీలు బాలింతలు ఈ రహదారిలో ప్రయాణం చేయాలంటే ఏం జరుగుతుందో అనే భయం లో వారు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణం. 108 రావాలన్నా చాలా ఇబ్బంది పడుతున్నారు. అలాగే







ఉద్యోగరీత్యా లోపల ప్రాంతాలకు వచ్చే ఉద్యోగులు రెండు చక్రాల వాహనాలతో ప్రయాణం సాగించే వారు కూడా అనేక మార్లు ఈ కోతుల్లో పడిపోవడం వలన కాళ్లు చేతులు విరిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ రహదారి వెంబడి ప్రయాణం నరక ప్రాయంగా ఉంటుంది. కావున శ్రీ జిల్లా కలెక్టర్ వారు మా గిరిజనుల బాధలు గ్రహించి కొమరాపురం నుండి పాకవెల్లి గ్రామం వరకు గల రహదారిని మరమ్మతులు చేయించి మా ప్రాణాలు కాపాడాల్సిందిగా కోరు చున్నాము.

## వికసిత్ భారత్ లో యువత పాత్ర కీలకం

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్ :**వికసిత్ భారత్ లో యువత పాత్ర కీలకమని, యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం రోజున కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం లో వరంగల్ జిల్లా వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమ గోడ ప్రతిని కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూవికసిత భారత్ ని నిర్మించేందుకు యువత అంతా ఒక్కతాటిపైకి వచ్చి, దేశ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే త్వరతగతిని దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. యువత స్వామి వివేకానందని ఆదర్శంగా తీసుకోని క్రమశిక్షణ, విలువలు, దేశభక్తి, సామాజిక స్ఫూర్తితో ముందుకి సాగాలన్నారు., ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో




2047 వరకు భారత దేశాన్నీ విశ్వ గురువుగా , వికసిత భారత్ గా చేయడమే లక్ష్యంగా ముందుకు కొనసాగుతున్నారని తెలిపారు. ప్రస్తుతం వికసిత్ భరత్ యంగ్ లీడర్స్ క్విజ్ లో యువత అందరు పాల్గొనాలని, క్విజ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికీ ప్రధాన మంత్రి ని కలిసే అవకాశం తో పాటు జాతీయ యువజన ఉత్సవాల లో పాల్గొనే అవకాశం కూడా



ఉందని తెలిపారు. వాగ్దేవి కళాశాల లో త్వరలో నిర్వహించే వికసిత్ భరత్ సదస్సు కు వస్తానని బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. అలాగే వికసిత్ భారత్ కార్యకమాన్ని ముందుకు తీసుకెళ్తున్న కళాశాల జాతీయ సేవ పథక కార్యక్రమ అధికారి ప్రొఫెసర్ మొహమ్మద్ ఆజమ్ ని వాగ్దేవి కళాశాల విద్యార్థుల ను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుంజేటి శివ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడుకలు...

**కరీంనగర్ :**భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు గారి ఆధ్వర్యంలో శనివారం రోజున ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి 110 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాజా మాజీ మేయర్ సునీల్ రావు , మాట్లాడుతూ తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమంలో తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తిగా నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేశారు 1947 లో కింగ్ కోటి నుంచి బయటకు వచ్చిన నిజాం నవాబుల పైకి బాంబు విసిరిన సంఘటనలో నిందితుడిగా బడుగు బలహీన వర్గాల కోసం రాజకీయ జీవితంలో బడుగు



బలహీనతల కోసం తెగించి కొట్లాడిన వ్యక్తి తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి పదవిని త్యజించిన త్యాగశీలి మలిదశ తెలంగాణ ఉద్యమకారుల కోసం నిలుచునే నీడ లేకుంటే జలదృశ్యం లో ఉన్న తన ఇంటిని సైతం కేరాఫ్ అడ్రస్ గా మార్చి త్యాగం చేసిన వ్యక్తి వారి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వాసాల రమేష్ గుజ్జ శ్రీనివాస్ గుంజేటి శివకుమార్ తణుకు సాయికృష్ణ మాసం గణేష్ గర్దాస్ సతీష్ వేముల చంద్రశేఖర్ స్వర్గం నరసయ్య రంగు సంపత్ దేవసాని సత్యనారాయణ వేణు పోరెడ్డి శ్రీధర్ కచ్చకాయల రాజేంద్రప్రసాద్ బుస అనిల్ ఓడ్నాల రవీందర్ ఓబిసి మోర్చ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రణాళికాబద్ధంగా పటాన్ చెరు డివిజన్ అభివృద్ధి

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**- రూ.2కోట్ల 15 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**పటాన్ చెరు :**ప్రభుత్వ సహకారం, ప్రజల భాగస్వామ్యంతో నియోజకవర్గ కేంద్రమైన పటాన్ చెరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, సీతారామపురం కాలనీ, శాంతినగర్ కాలనీ, గౌతమ్ నగర్ కాలనీ, కృషి డిఫెన్స్ కాలనీలలో రెండు కోట్ల 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, బీటి రోడ్డు, వరద నీటి



కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పూర్తి పార దర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలి పారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహారాజ కేఫ్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయుడు



**రాజంపేట సెప్టెంబర్ 27:** రాజంపేట పట్టణం మన్నూరు లోని వెటర్నరీ హాస్పిటల్ ఎదురుగా కోట ఆదినారాయణ నూతనంగా ఏర్పాటుచేసిన "మహారాజ కేఫ్" శనివారం నాడు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బత్యాల షాప్ యజమాని కోట తిరుపాల్ కుమారుడు కోట ఆదినారాయణ ను కుటుంబసభ్యులను శాలువాతో సత్కరించి వెంకటేశ్వర స్వామి తీర్థ ప్రసాదాలను అందజేసి మీరు కష్టమర్ల మన్నలను పొంది దిన దినాభివృద్ధిఈ చెందాలనిలి ఆశీర్వదించారులి . ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి స్కూల్ తనిఖీ చేసిన ఎంపీడీవో




**సిద్ధవటం సెప్టెంబర్ 27 :** అంగన్వాడి ప్రీ స్కూల్ భవనాన్ని మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి మండల కేంద్రమైన సిద్ధవటం ఎగువపేట బస్టాండ్ వద్ద ఉన్న అంగన్వాడి ప్రీ స్కూల్ భవనాన్ని శనివారం తనిఖీచేబట్టి పలు రికార్డులు పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అంగన్వాడి స్కూల్ లో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యత లోపం లేకుండా చూడాలని సూచించారు స్కూలు పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత లేకుండా పరిశుభ్రంగా పెట్టాలని పిల్లల సంఖ్య పెరిగేటట్లు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి అంగన్వాడి సెంటర్లో పిల్లలను చేర్చే విధంగా కృషి చేయాలని గర్భవతులకు పలు సలహాలు సూచనలు అందించాలని ఎంపీడీవో ఫణి రాజకుమారి

## 3, లక్షల రూ, వ్యవధితో త్రాగునీటి పైపులైన్ ఏర్పాటు

### ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గురు ప్రసాద్



**సిద్ధవటం, సెప్టెంబర్ 27 :** తాగునీటి శాశ్వత పరిష్కారం దిశగా 3, లక్షల రూ, వ్యవధితో నూతనంగా పైప్ లైన్ ఏర్పాటు పనులు వేగవంతంగా జరుగుతు న్నాయని ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ గురు ప్రసాద్ తెలిపారు. సిద్ధవటం మండలంలోని ఖాజీ పల్లె గ్రామంలో గత కొన్ని రోజులుగా 60 కుటుంబాలకు త్రాగునీటి సమస్య ఏర్పడిందని గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు నూతనంగా పైపులైన్ ఏర్పాటుచేసి శాశ్వత పరిష్కార దశంగా పనులు చేపడుతున్నామని ఏ ఈ గురు ప్రసాద్ తెలిపారు. టిడిపి పార్లమెంటు కార్యదర్శి నాగ ముని రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాలతో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన ఇంటింటికి త్రాగునీరు అందించే విధంగా పంచాయతీ నిధులతో నూతన పైప్ లైన్ ఏర్పాటుచేసి దాదాపు 60 కుటుంబాల నివాసులకు శాశ్వతంగా తాగునీరు అందించేందుకు పనులు చేపడుతున్నామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతూ ప్రతి గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్లు నిర్మాణ పనులు త్రాగునీటి సమస్యలు పరిష్కారం అవుతున్నాయని గత ఐదేళ్లలో గ్రామాలు అభివృద్ధి చెందలేదని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమినేత నిమ్మకాయల జగన్మోహన్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెండు కోట్ల రూపాయలతోజంబుగుంపల నుంచి కుందుర్పి రోడ్డు పనులు ప్రారంభం




**కుందుర్పి సెప్టెంబర్ 27** ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రహదారుల నిర్మాణం నాగరికతకు చిహ్నాలు. , జంబుగుంపల నుండి కుందుర్పి మధ్య ప్రధాన రహదారి నడవడానికి కూడా వీలులేని విధంగా దుర్భరంగ తయార య్యింది. ఇందులో భాగంగా కుందుర్పి మండలం, జంబుగుంపల రోడ్డు పనులకు నాబార్డ్ సంస్థ నుండి రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించారు. ఈ మేరకు, శుక్రవారం, రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శనివారం ఉదయం స్థానిక మండల పార్టీ అధ్యక్షులు %+%.ధనుంజయ గారు, మాజీ వైస్ ఎంపీపీ జి.రవి గారు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వెట్టి హనుమంతరాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు కె.లింగయ్య,మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు రోడ్డు పనులు జరుగుతున్న ప్రదేశానికి చేరుకొని ఎమ్మెల్యే గారి కృషికి కృతజ్ఞతలు అభినందిస్తూ.కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం అందరికి మిఠాయిలు పంచి పెట్టారు.

## విజయవాడ కనకదుర్గమ్మ ఆశీస్సులు రాష్ట్రం పై ఉండాలి

### రైతులంతా పాడి పంటలతో సంతోషంగా ఉండాలి.. ఎమ్మెల్యే పరిటాల సునీత దేవి నవరాత్రుల సందర్భంగా దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత





**అనంతపురం** విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కోరుకున్నారు. ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల సందర్భంగా ఆరవ రోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా దర్శన మిచ్చారు. శనివారం తెల్లవారు జామున ఎమ్మెల్యే సునీత సన్నిహితులతో కలసి ఆలయానికి వెళ్లగా అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకునే భాగ్యం కల్గిందన్నారు. 6వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. వర్షాలు సకాలంలో కురిసి రైతులంతా పాడి పంటలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు, వీధిలైట్ల కోసం నిధులు...

### కేటాయించకుండా తమ బిల్లులకే ప్రాధాన్యం ఇవ్వడం దుర్మార్గం - ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**సింగనమల :** ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినా కూడా కొంతమంది వైసీపీ సర్పంచులు పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించకుండా, మొదటగా తమ బిల్లులు చెల్లించాలనే ధోరణి అవలంబించడం ప్రజాస్వామ్యానికి, పేద కార్మికుల జీవనానికి తీవ్రమైన అన్యాయ ం. మన గ్రామాలను ప్రతిరోజూ ఉదయం లేవగానే పరిశుభ్రంగా ఉంచి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పనిలో నిత్యం తలమునకలై పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు నెలల తరబడి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నాయి. కొందరికి సంవత్సరం రోజుల నుం చి, మరికొందరికి 10 నెలల నుంచి వేతనాలు అందక, కుటుంబాలు దుర్భర జీవితం గడుపుతు న్నాయి.అదేవిధంగా, ప్రజల రక్షణకు, గ్రామాల అభివృద్ధికి అత్యవసరమైన వీధి లైట్లకు కూడా నిధులు కేటాయించకుండా, కేవలం తమ చేసిన పనులకే ప్రాధాన్యం ఇవ్వాలనుకోవడం హర్షణీయమైన విషయం కాదని గట్టిగా



ఖండిస్తున్నాను. ప్రభుత్వం ఇచ్చిన స్పష్టమైన ఆదేశాల ప్రకారం ముందుగా పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించి, వీధి లైట్లు వంటి అవసరాలకు నిధులు కేటాయించి, తరువాత మీరు చేసిన పనులకు సంబంధించిన బిల్లులను క్లైమ్ చేసుకోవాలి. అయినా ఈ ఆదేశాలను లెక్కచేయకుండా వ్యవహరించడం పంచాయతీ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయడమే అవు తుంది. దసరా పండుగ వేళలో ఇలా చేయడం అనేది మంచి విధానం కాదు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి త్యాగం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, ప్రజల భద్రతకు అవసరమైన వీధి లైట్లు –వీటిని పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం బిల్లులు మాత్రమే ముందుకు పెట్టే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను గట్టిగా ఆదేశిస్తున్నాను. అలాగే, కొన్ని పత్రికల్లో అవాస్తవాలు ప్రచురిస్తున్నారు అనే విషయాన్ని కూడా గమనించాలి. కొంతమంది వైసీపీ నాయకులు బిల్లుల చెల్లింపు విషయంలో దుష్ప్రచారాలు కూడా చేస్తున్నారు, ప్రజలు వాస్తవాలు గ్రహించాలని తెలియజేస్తున్నాను, నిధులపై అంక్షలు పెట్టార ని వార్తలు వస్తున్నాయి. కానీ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారమే వారికి వేతనాలు ఇవ్వాలి, ఏ విధమైన అంక్షలు పెట్టలేదు.

## మాధవరం జగనన్న కాలనీలో బోరుమోటర్లు దొంగలించారా లేదా అధికారులే తీసుకెళ్లారా నిగ్గు తేల్చాలి

### సిపిఐ( ఎంఎల్ )లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్

**రాయచోటి(రూరల్ ) :** మాధవరం గ్రామం జగనన్న కాలనీలో రెండు బోర్ల మోటార్ పైపులు వైర్లు దొంగలించారా లేదా అదికారులే తిసేశారా అనేదానిపై. నిగ్గు తేల్చాలని. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాధ అన్నారు. శనివారం ఆయన జగనన్న కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మాధవరం గ్రామం వెంకటాపురం వద్ద గత ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన జగనన్న కాలనీలోమౌలిక వసతులు లేవని ఆయన విమర్శించారు. ఆ నాటి ప్రభుత్వం రెండు బోర్లు వేసి మోటర్లు



బిగించారు అన్నారు అయితే ఈ రెండు బోర్ల మోటర్లు పైపులు, వైర్లు దొంగలించారా లేదా సంబంధించిన అధికారులు తీసుకెళ్లారా అనేదానిపై విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు తాగునీటి వసతి కోసం ఏర్పాటుచేసిన రెండు బోర్లు ల్లో పుష్కలంగా వాటర్ ఉన్నప్పటికీ ఉన్న రెండు బోర్లు మోటర్లు పైపులు కేబుల్ వైర్లు లేకపోవడం వలన బాధితులు ఇల్లు కట్టుకో వడానికి ఇబ్బంది పడుతూ సగానికి పైగా పునాదులు నిర్మించి వదిలేశారు అన్నారు కొంతమంది ఇండ్లు పూర్తి చేసుకొని నివాసం ఉండడానికి వసతులు లేవని ప్రధానంగా నీటి సమస్య ఉందని నివాసం ఉండ లేదన్నారు వెంటనే జగనన్న కాలనీకి ఏర్పాటు చేసిన రెండు బోర్లు మోటర్లు పైపులు బిగించి నీటి సమస్య పరిష్కరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్). నాయకులు రమణ వెంకట చలపతి పాల్గొన్నారు.

## అనంత'లో డిజిటల్ బుక్ ఆవిష్కరణ

**అనంతపురం, :** అనంత పురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి 'డిజిటల్ బుక్' ఆవిష్కరించిన వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలకు అండగా నిలవడానికే 'డిజిటల్ బుక్' ఓపెన్ చేశామన్న అనంత వెంకటరామిరెడ్డి ఈనెల 28వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో, 29వ తేదీన మండల స్థాయిలో 'డిజిటల్ బుక్' ఆవిష్కరణ ఉంటుంది : అనంత వెంకటరామిరెడ్డి అనంత కామెంట్స్ ప్రజాప్రభుత్వం అంటే సంక్షేమం, అభివృద్ధిని పరిగణలోకి తీసుకోవాలి. కానీ దురదృష్టవశాత్తు ఏపీలో చంద్రబాబు కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలలుగా అరాచక పాలన సాగుతోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైసీపీ హయాంలో పనిచేసిన అధికారులపై అక్రమ కేసులు పెడుతూ అనాగరికంగా వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియా యాక్టివిస్ట్ సవీంద్రారెడ్డిపై అక్రమ కేసు పెట్టారు. చివరకు పోలీసుల తీరుపై మండిపడుతూ అక్రమ కేసును సీబీఐకి అప్పగిస్తూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఇలాంటి ఘటన దేశంలో ఎక్కడా జరగలేదు. కేవలం ఏపీలో మాత్రమే జరిగింది. ఎప్పటికప్పుడు కోర్టులు అక్షింతలు వేస్తున్నా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదు. సిగ్గులేని ఈ ప్రభుత్వం







అలాగే వెళ్తోంది. వైసీపీలో ఇకపై కార్యకర్తలకే పెద్దపీట ఉంటుంది. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుంది. ఈ విషయాన్ని పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే. అది మూడు నెలలైనా.. మూడేళ్ల తర్వాత అయినా వచ్చేది వైసీపీనే. ఈ రోజు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న అధికారులపై భవిష్యత్‌లో చర్యలు ఖాయం ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల మాటలు విని ముందుకెళ్తే భవిష్యత్‌లో ఎక్కడ ఉన్నా చట్టం ముందు నిలబెడతాం. ఎవరికి అన్యాయం జరిగినా 'డిజిటల్ బుక్'లో నమోదు చేస్తున్నాం. అధికారంలోకి రాగానే అందరిపై చట్టపరంగా చర్యలు ఉంటాయి. ఈ ప్రభుత్వంలో బాధితులు ఎవరైనా సరే "డీబీ.డబ్ల్యూఈవైఎస్ఆర్‌సీపీ.కామ్" అనే వెబ్‌సైట్‌లో నమోదు చేయవచ్చు. అదే విధంగా 040-49171718 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయచ్చు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి.

## ప్రజలందరికీ కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు అందాలి...

### దసరా ఉత్సావాలు ప్రతి ఇంటికీ శుభాలు అందించాలి... రాయచోటి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించిన మాజీ ఎంఎల్యేలు శ్రీకాంత్ రెడ్డి ,రమేష్ రెడ్డిలు

**రాయచోటి సెప్టెంబర్ 27 :** రాయచోటి పట్టణంలోని గాంధీబజార్ లో కొలువైన కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం రాత్రి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ ర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలాత్రిపుర సుందరీ దేవీ అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని వారు దర్శించుకున్నారు. ఆర్య వైశ్యులు శ్రీకాంత్ రెడ్డి,రమేష్ రెడ్డి లకు పూర్ణ కుంభ స్వాగతం పలికి వారి చేత పూజలు గావింపచేసారు. వేదపండితులు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. వంద సంవత్సరాలకు పైబడి చరిత్ర కలిగిన రాయచోటి లోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయాన్ని అత్యంత సుందర శిల్ప కళానైపుణ్యంతో నిర్మింప చేసుకుని ప్రతి రోజూ వైభవోపేతంగా పూజలు, దసరా ఉత్సవాలను నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ చల్లంగా ఉండాలని ఆకాంక్షించారు. దసరా ఉత్సావాలు ప్రతి ఇంటికీ శుభాలు అందించాలని ఆకాంక్షించారు. నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఆలయాన్ని నిర్మించుకుని,





ప్రొద్దుటూరు తరువాత దసరా ఉత్సవాలు రాయచోటిలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరుగుతుండడం ఆనందదాయకంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని ఆయన ఆకాంక్షిస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాంత్ రెడ్డి,రమేష్ రెడ్డి లను దుస్సాలువ తో సత్కరించిన ఆర్యవైశ్యులు.దసరా పూజలకు విచ్చేసిన సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డిలను ఘనంగా దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పబ్బిశెట్టి సురేష్ కుమార్, కార్యదర్శి కె పి ఎల్ సత్యనారాయణ, మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాష, జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, కౌన్సిలర్లు సాదక్ అలీ, సుగవాసి శ్యామ్, రియాజుర్ రెహమాన్,అన్నా సలీం,ఖలీల్,యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, కేతంరెడ్డి వాసుదేవ రెడ్డి, వాల్మీకి సంఘ అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, జబీఉల్లా, అశోక్,బేపారి అసద్, ఆర్యవైశ్య నాయకులు జోషి, పుష్పహాస్, రెడ్డిశంకర్, కృష్ణదేవరాయలు ఆంజనేయులు నాగేష్, నాగభూషణం, రాజేష్ సత్య రాజ్, రెడ్డప్ప, రామ మోహన్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలకు విక్రయిస్తే 1900 కి ఫోన్ చేయండి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ శివ మోహన్ రెడ్డి




**కుందుర్పి సెప్టెంబర్ 27** కుందుర్పి మండల కేంద్రంలోని వెలుగు ఆఫీస్ లో ఏర్పాటుచేసిన అనంతరం సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ భాగంగా. డిప్యూటీ అసిస్టెంట్ అనంతరంకమిషనర్ శివ మోహన్ రెడ్డి కుందుర్పి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి దుకాణాలను పర్యవేక్షించారు. దుకాణాల ముందు పాత ధరలు మరియు జిఎస్టి తగ్గించిన తర్వాత అమలులో ఉన్న ధరలను దుకాణం ముందు ఉంచాలని కమిషనర్ దుకాణదారులకు సూచించారు. స్థానికులు ఏ ఒక్క దుకాణంలో కూడా తగ్గించిన జిఎస్టి ధరలకు సరుకులు ఇవ్వడం లేదని, మండల కేంద్రంలో ఉన్న ప్రదీప్.సూపర్ మార్కెట్.కూడా ఇంకా రెండు నెలలు పడుతుంది జిఎస్టి రేట్లు అమల్లోకి రావడానికి కావున మేము పాత ధరల ప్రకారం సరుకులు విక్రయిస్తామని పాత సరుకు ఉన్నంతవరకు పాత ధరలకే విక్రయిస్తామని అన్నారని స్థానికులు కమిషనర్ కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బాలాజీ, ఏపీఎం సర్దానప్ప, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## దిన్నెపాడు వైఎస్ఆర్ సిపి నాయకుడు గజేంద్రా రెడ్డి తండ్రి శివ ప్రతాప్ రెడ్డి దశదిన ఖర్మఖాండలో

**పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 27 :** లక్కిరెడ్డిపల్లెమండలం దిన్నెపాడు గ్రామ వైఎస్ఆర్ సిపి నాయకుడు గజేంద్రా రెడ్డి తండ్రి శివప్రతాప్ రెడ్డి దశదిన ఖర్మఖాండ కార్యక్రమం శనివారం పర్వత రెడ్డిగారిపల్లెలో జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పాల్గొని శివప్రతాప్ రెడ్డి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, సింగిల్ విండో మాజీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, జగన్ మోహన్ రెడ్డి, సర్పంచ్ లు వెంకటనారాయణ రెడ్డి, వలి, పటాన్ ఆయుబ్ ఖాన్, ఉప సర్పంచ్ రఫీ, మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సిరాజ్, వైఎస్సార్ సీపీ నాయకులు సుబ్బరాజు, గంగిరెడ్డి, దర్బార్, తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.

## రానున్న రోజుల్లో కార్యకర్తలకే పెద్దపీట

**సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గడికోట శ్రీకాంత్ రెడ్డి**





**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 27 :** రానున్న రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే పెద్దపీట వేయనుందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సదుం మండలం యర్రాతివారిపల్లె లోమాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన పుంగనూరు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తమకు ఆదర్శమన్నారు. కార్యకర్తలు,నాయకులను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి లు గుండెల్లో పెట్టుకుంటున్నారన్నారు. వారు పుంగనూరు ను అభివృద్ధిలో రోల్ మోడల్ గా అభివృద్ధి చేశారన్నారు.సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుని, వైఎస్ జగన్ ను మరిసారి సీఎం ను చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జలరామకృష్ణరెడ్డి , అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి. అమరనాథ్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన. కరుణాకర్ రెడ్డి ,పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల. రామచంద్రారెడ్డి ,కోడూరు శాసన సభ్యులు శ్రీనివాసులు , మదనపల్లి ఇంచార్జి నిస్సార్ అహ్మద్ , చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డెప్ప,పుంగనూరు నేతలు,శ్రీనాథ రెడ్డి, అమాసషరెడ్డి,మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి , ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ ఎమ్మెల్యే లు, వైఎస్సీపీ పార్టీ నాయకులు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## చింతలపూడి లోని యూ పి హెచ్ సి సెంటర్ లో ఉచిత వైద్య శిబిరం



**ఏలూరు జిల్లా స్టాఫ్ :** చింతలపూడి నియోజకవర్గం, నువన్ కాలనీ లో ప్రియతమ యంగ్ అండ్ డైనమిక్ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆదేశాల మేరకు డా: గీత ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమములో పట్టణ పార్టీ అధ్యక్షులు తాటి అప్పారావు ,అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ యూ పి హెచ్ సి చైర్మెన్ శ్రీ సొంగా యేసుపాదం , జిల్లా కార్యదర్శి కొత్తపూడి శేషగిరి పట్టణ నాయకులు కర్లపూడి రాజారత్నం, కంభం రమేష్,మన్యం సత్తిబాబు ,నత్తా చిన్ని, పూడి సుబ్బారావు , మద్దా ఆనంద్ కుమార్(పండు)... మరియు జనసేన, బిజెపి నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రేచర్లలో సారా భట్టీలపై అత్యంతలప్పుడు ఎక్సైజ్ శాఖ దాడులు



**ఏలూరు జిల్లా :** అధికారుల తో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ,ఏలూరు శ్రీమతి. బి.శ్రీలత మేడం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ , ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్, ఏలూరు శ్రీ. కె.వి.ఎన్. ప్రభు కుమార్ మరి యు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు వి.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము దసరా పండగ సందర్భం గా ఇచ్చిన రైడ్ షెడ్యూల్ లో భాగంగా చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో, ఏలూరు ఎక్సైజ్ఎక్సైజ్ శాఖ శాఖవి ఈ ఎస్ జి పాండురంగారావు వారి ఆధ్వర్యంలో చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది, కలిసి చింతలపూడి మండలం రేచర్ల గ్రామము ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా రేచర్ల గ్రామానికి చెందిన భూక్యా విజయ్ కుమార్ అను వ్యక్తి వద్ద నుండి (01) లీటరు నాటు సారాయిని స్వాధీనపరచుకొని అతనిని అదుపులో తీసుకొని, అతనిపై కేసు నమోదు చేయడమైనది.దసరా సందర్భంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నాటు సారాయి స్థావరాలపై దాడులు ముమ్మరంగా జరుగుతాయని తెలియజేయడమైనది. ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్ ఐ జె. జగ్గారావు , అబ్దుల్ ఖలీల్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు అని, ఏలూరు జిల్లా ఎక్సైజ్ ఏఈఅయిన పాండు రంగారావు తెలిపారు.

## జిఎస్టి తగ్గింపు పై మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం

**ఏలూరు జిల్లా:** లింగపాలెంమండల పరిషత్ కార్యాలయము, శనివారం శనివారం లింగపాలెం లో ది.27 న సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్ ప్రజలకు జీఎస్టీఫలాలు అందించడం పై మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ సిబ్బంది కి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి వస్తువుపై వేస్తున్న భారాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గించిందని అన్నారు.

## ధర్మాజీ గూడెం ప్రతిభ జూనియర్ కాలేజీలో విద్యార్థినీ విద్యార్థులకుసైబర్ నేరాలపై స్వీయ రక్షణ అవగాహన సదస్సు





**ఏలూరు :** ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్శివ్కిశోర్ విద్యార్థులకు శివ కిషోర్ ఐపీఎస్ గారి యొక్క ఆదేశాలపై ఈ రోజు అనగా 27.09.2025 వ తేది నాడు జంగారెడ్డి గూడెం డీఎస్పీ శ్రీ యు రవిచంద్ర చింతల పూడి ఇన్స్పెక్టర్ శ్రీ క్రాంతి కుమార్ గారు ధర్మాజీ గూడెం ఎస్ఐ వెంకన్న గారు వారి యొక్క సిబ్బంది తో కలిసి లింగపాలెం మండలం ధర్మజీ గూడెం గ్రామములో ఉన్న ప్రతిభా జూనియర్ కాలేజీ లో విద్యార్థిని విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు %c% స్వీయ రక్షణపై అవగాహన కల్పిస్తున్న చింతలపూడి ఇన్స్పెక్టర్ పోలీసులు విద్యార్థుల భవిష్యత్తు కోసం చైతన్యంతో ముందుకు సాగుతున్న గుడ్ పోలీసింగ్ కార్యక్రమముఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపిఎస్., ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో పాఠశాలలు మరియు కళాశాల విద్యార్థులకు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు, సైబర్ నేరాలు, శక్తి యాప్ మరియు డయల్ 112 సేవలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో ముఖ్యంగా విద్యార్థినులకు. మంచి మరియు చెడు టచ్ మధ్య తేడా స్వీయ రక్షణ పద్ధతులు ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు మహిళలపై జరిగే నేరాలపై చట్టాల వివరణ సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోలీసులు విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కోసం క్రమ శిక్షణ, బాధ్యతాయుతమైన చదువు ఎంతో ముఖ్యమని తెలియ చేశారు. అత్యవసర సమయం లో డయల్ 112 ద్వారా సత్వర సహాయం పొందవ చ్చని వివరించారు. పోలీసుల శక్తి దళం సభ్యులు ప్రతి రోజూ స్కూల్ కాలేజీ ప్రాంగణంలో ఎటువంటి ఆకతాయి వేధింపులకు విద్యార్థులు గురి కాకుండా గస్తీని ఏర్పాటు చేసినట్లుగా విద్యార్థి ని విద్యార్థులకు జంగారెడ్డి గూడెం డీఎస్పీ తెలియ చేసినారు.

## గ్రామ పంచాయితీల పురోగతి సూచిక పై శిక్షణ కార్యక్రమం

**లిగ్రామపంచాయతీల నిధులు చెల్లించడంలో జాప్యం చేస్తున్న అధికారుల తీరును నిరసిస్తూ సమావేశాన్ని బాయ్ కాట్ చేసి నిరసన తెలిపిన సర్పంచులు**

**మద్దతు తెలిపిన ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి**

**జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా సర్పంచ్ నిధులు నిలిపివేతలి .**






**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 27 :** మండల స్థాయి అధికారులకు , పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు ఎంపీటీసీలకు, పంచాయతీల పురోగతి సూచిక శిక్షణ పైన మండల పరిషత్ సభాభవనంలో మండల స్థాయి వర్క్ షాప్ ఒకరోజు సమావేశం ఈరోజు ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, ఎంపీడీవో రెడ్డయ్య ఆధ్వర్యంలో జరిగింది. పేదరికం లేని మెరుగైన జీవనోపాధి పొందగలిగిన పంచాయతీలలో ఆరోగ్యము , నీటి సమృద్ధి , పరిశుభ్రత, పచ్చదనం, స్వయం సమృద్ధి , మౌలిక సదుపాయాలు , సామాజిక న్యాయం, సుపరిపాలన పై ఈ వర్క్ షాప్ లో చర్చించడం జరిగింది. మండల పరిధిలోని గ్రామ పంచాయతీ లోని సర్పంచ్ లు వెంకటనారాయణరెడ్డి ,వెంకటరమణ తదితర సర్పంచులు లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామపంచాయతీలకు అరకొర నిధులు విడుదలైనప్పటికీ గ్రామ పంచాయతీ బిల్లులు సర్పంచులకు చెల్లించలేదని విమర్శించారు. గత ప్రభుత్వం మూడున్నర సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు సర్పంచ్లకు నిధులు తూతూ మంత్రంగా ఇచ్చిందని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 16 నెలల అయినప్పటికీ సర్పంచులకు గౌరవ వేతనం 3000 నుంచి 10 వేల రూపాయలు అందిస్తామని ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినప్పటికీ అమలు కాలేదు. ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గ్రామపంచాయతీల పనితీరు మెరుగు చేస్తామని సర్పంచులకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ నిలబెట్టుకోలేదని సర్పంచులు ఆరోపించారు. ప్రస్తుతం గ్రామపంచాయతీలకు విడుదల చేసిన నిధులను కూడా సాకులు చెబుతూ పంచాయతీ అధికారులు నిధులను చెల్లించలేదని వారు విమర్శించారు. గ్రామపంచాయతీలలోని ప్రభుత్వ కార్యాలయాల కు, వీధిలైట్లు విద్యుత్ చార్జీల బిల్లులు గ్రీన్ అంబాసిడర్ వేతనాలు బిల్లులు చెల్లిస్తే ఇస్తామని చెప్పి గ్రామ పంచాయతీ సెక్రెటరీలు సంతకాలు పెట్టించుకుని వారికి మాత్రం బిల్లులు చెల్లించేలా చేశారని ఆరోపించారు. గత సంవత్సరం ఈ సంవత్సరం వేసవికాలంలో త్రాగునీరు, శానిటేషన్ పనులు, కాలిపోయిన వీధిలైట్లు పునరుద్ధరణ, కొత్త లైట్లు అమర్చడం పనులు చేపట్టినప్పటికీ అదో బిల్లులు పెడతాం ఇదో బిల్లులు పెడతాం అంటూ జాప్యం చేస్తున్నారని వారు విమర్శించారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి సర్పంచులు సొంత నిధులు చెల్లించి అభివృద్ధి చేస్తున్నప్పటికీ బిల్లులు చెల్లించడంలో చిన్నచూపు చూస్తున్న జిల్లా మండల అధికారులు గ్రామల అభివృద్ధి పై ఇలాంటి సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్రామల అభివృద్ధి కొరకు సర్పంచులు పాటుపడాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రీన్ అ%శీ%జనిటర్లతో ప్రతి రోజు ఇంటింటికి చెత్త సేకరణ,ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం,మరికి నీటి గుంతలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, జేసీబీతో కంపచెట్ల తొలగింపు కార్యక్రమాలు చేసినప్పటికీ సొంత నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో రెడ్డయ్య ఈవోపిఆర్డీ ఉషారాణి వివరణ ఇస్తూ వారం రోజుల లో జిల్లాలోని పై అధికారులతో మాట్లాడి గ్రామ పంచాయతీ బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ సర్పంచ్ లు మండల అధికారులు ఇచ్చిన హామీపై అనుమానం వ్యక్తం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైనా నిధులు చెల్లించటానికి అడ్డంకులు వేస్తూ అదిగో చెల్లిస్తాం ఇదిగో చెల్లిస్తామంటూ సాకులు చెబుతున్న అధికారుల తీరుకు నిరసనగా మండలంలోని సర్పంచులు అందరూ సమావేశాన్ని బాయ్ కాట్ చేశారు. ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఎంపీటీసీలు ఎల్లమ్మ లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ అమీర్ తదితరులు సర్పంచులకు మద్దతుగా మండల సభాభవనం నుంచి సర్పంచులతోపాటు బాయ్ కాట్ చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఎదుట సర్పంచులు గ్రామపంచాయతీ నిధులను వెంటనే సర్పంచులకు చెల్లించాలని వారు నినాదాలు చేశారు. లేని పక్షంలో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైతే కలెక్టర్ని కూడా గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం రోజున కలుస్తామని గ్రామపంచాయతీ నిధుల పైన సర్పంచుల సాధకబాధలను ఆయన దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారు విలేకరులకు తెలిపారు.


## బాలకృష్ణ.. ఓ ఉన్మాది




**అనంతపురం, :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డిపై అసెంబ్లీ వేదికగా హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అనంతపురంలోని వైఎస్పీ జిల్లా కార్యాలయంలో 'డిజిటల్ బుక్' ఆవిష్కరించాక మీడియాతో మాట్లాడిన అనంత వెంకటరామిరెడ్డి బాలకృష్ణ.. ఓ ఉన్మాది. అతడికి మతిస్థిమితం లేదు. ఉన్మాదంతో పాటు అహం నెత్తికెక్కడంతోనే బాలకృష్ణ వ్యాఖ్యలు బాలకృష్ణ పేరు ఇప్పటికే 'డిజిటల్ బుక్'లో నమోదైంది(ప్రజాస్వామ్యంలో బాలకృష్ణ వంటి వాళ్లకు ప్రజలే బుద్ది చెబుతారు మూడు సార్లు ఎమ్మెల్యే, చంద్రబాబుకు వియ్యంకుడు, మంత్రి లోకేష్‌కు మామగా ఉన్న బాలకృష్ణ వ్యాఖ్యలు చేస్తే సభలో అందరూ చప్పట్లు కొట్టడం వారి పైత్యానికి పరాకాష్ట. బాలకృష్ణ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి, మంత్రులు స్పందించలేదు. దేవాలయం వంటి అసెంబ్లీలో కనీసం ఖండించకపోవడం బాధాకరం. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. వైఎస్ జగన్ వ్యక్తిత్వం ఏంటో చిరంజీవి తన లేఖలో పేర్కొన్నారు. గతంలో సినీ పరిశ్రమపై చిన్నచూపు చూశారని వైఎస్ జగన్‌పై ఆరోపణలు చేశారు. కానీ ఈ రోజు అవన్నీ అబద్ధాలని తేలిపోయింది. డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సోదరుడు, మాజీ కేంద్రమంత్రి చిరంజీవి గతంలో ఏం జరిగిందో తన లేఖ ద్వారా తెలియజేశారు. ఇంతకంటే సాక్ష్యం కావాలా?బాలకృష్ణ వ్యాఖ్యలపై పవన్ కళ్యాణ్ స్పందించాల్సిన అవసరం ఉంది. పవన్ కళ్యాణ్ అధికారం కోసం దాసోహమై చంద్రబాబు వెంట వెళ్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, మేనిఫెస్టోను అమలు చేయాలన్న ఆలోచన పవన్ కళ్యాణ్‌తో పాటు చంద్రబాబు, బీజేపీకి లేదు. దీనిపై కూడా ప్రధాని స్పందించాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ లో మూడు పార్టీలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డిపై అసెంబ్లీ వేదికగా హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను ఖండించిన వైఎస్పీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అనంతపురంలోని వైఎస్పీ జిల్లా కార్యాలయంలో 'డిజిటల్ బుక్' ఆవిష్కరించాక మీడియాతో మాట్లాడిన అనంత వెంకటరామిరెడ్డి బాలకృష్ణ.. ఓ ఉన్మాది. అతడికి మతిస్థిమితం లేదు. ఉన్మాదంతో పాటు అహం నెత్తికెక్కడంతోనే బాలకృష్ణ వ్యాఖ్యలు బాలకృష్ణ పేరు ఇప్పటికే 'డిజిటల్ బుక్'లో నమోదైంది(ప్రజాస్వామ్యంలో బాలకృష్ణ వంటి వాళ్లకు ప్రజలే బుద్ది చెబుతారు మూడు సార్లు ఎమ్మెల్యే, చంద్రబాబుకు వియ్యంకుడు, మంత్రి లోకేష్‌కు మామగా ఉన్న బాలకృష్ణ వ్యాఖ్యలు చేస్తే సభలో అందరూ చప్పట్లు కొట్టడం వారి పైత్యానికి పరాకాష్ట. బాలకృష్ణ వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి, మంత్రులు స్పందించలేదు. దేవాలయం వంటి అసెంబ్లీలో కనీసం ఖండించకపోవడం బాధాకరం. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. వైఎస్ జగన్ వ్యక్తిత్వం ఏంటో చిరంజీవి తన లేఖలో పేర్కొన్నారు. గతంలో సినీ పరిశ్రమపై చిన్నచూపు చూశారని వైఎస్ జగన్‌పై ఆరోపణలు చేశారు. కానీ ఈ రోజు అవన్నీ అబద్ధాలని తేలిపోయింది. డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సోదరుడు, మాజీ కేంద్రమంత్రి చిరంజీవి గతంలో ఏం జరిగిందో తన లేఖ ద్వారా తెలియజేశారు. ఇంతకంటే సాక్ష్యం కావాలా?బాలకృష్ణ వ్యాఖ్యలపై పవన్ కళ్యాణ్ స్పందించాల్సిన అవసరం ఉంది. పవన్ కళ్యాణ్ అధికారం కోసం దాసోహమై చంద్రబాబు వెంట వెళ్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, మేనిఫెస్టోను అమలు చేయాలన్న ఆలోచన పవన్ కళ్యాణ్‌తో పాటు చంద్రబాబు, బీజేపీకి లేదు. దీనిపై కూడా ప్రధాని స్పందించాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ లో మూడు పార్టీలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.

## లక్కిరెడ్డిపల్లి లో ఘనంగా మంత్రి తనయుడు జన్మదిన వేడుకలు

**లక్కిరెడ్డిపల్లె ఇంచార్జ్ యనమల మదన్ మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి. షేక్ షఫీ నాయక్ ,ఆధ్వర్యంలో**



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 27 :** లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలో రాయచోటి మార్గంలో పెట్రోల్ బంక్ ఆపోజిట్ పార్టీ ఆఫీస్ నందు ఘనంగా మంత్రి తనయుడు జన్మదిన వేడుకలు.రవాణా ,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుమారుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి జన్మదినం శుభాకాంక్షలు తెలుపుతూ లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సాయంత్రం ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్న ,మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షేక్ షఫీ నాయక్ ఆధ్వర్యంలో మండిపల్లి అభిమానులు, తెలుగుదేశం పార్టీ కుటుంబం, కూటమి నాయకులు , సభ్యులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ చేసి, మిఠాయిలు పంచుకొని, నిచ్చల్ నాగిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కుటుంబసభ్యులు ,కార్యకర్తలు ,నాయకులు, అభిమానులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఫైనల్‌కు ముందు పాక్‌కు చెమటలు

ఆసియా కప్ టీ20 చరిత్రలో 41 ఏళ్ల తర్వాత భారత్, పాకిస్తాన్ ఫైనల్‌లో తలపడనున్నాయి. ఈ దాయాదుల మధ్య జరిగే ప్రతి మ్యాచ్ ఉత్కంఠగా సాగుతుంది. అయితే, కొన్నిసార్లు ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లలో బ్యాట్స్‌మెన్‌లు నిరాశపరిచి, చాలా తక్కువ స్కోర్లు నమోదైన సందర్భాలూ ఉన్నాయి. భారత్-పాకిస్తాన్ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఇరు జట్ల అత్యల్ప స్కోర్లు ఏవి? ముఖ్యంగా పాకిస్తాన్ జట్టు తక్కువ స్కోర్లకు ఆలౌట్ అయిన సందర్భాలు ఏంటి? ఈ ఫైనల్ మ్యాచ్‌కు ముందు ఆసక్తికర రికార్డుల గురించి వివరంగా తెలుసుకుందాం.

41 ఏళ్ల తర్వాత ఆసియా కప్ ఫైనల్‌లో భారత్-పాకిస్తాన్ఆసియా కప్ టీ20 చరిత్రలో 41 సుదీర్ఘ సంవత్సరాల తర్వాత భారత్, పాకిస్తాన్ జట్లు ఫైనల్‌లో ముఖాముఖి తలపడనున్నాయి. ఈ దాయాదుల మధ్య జరిగే ప్రతి మ్యాచ్ అభిమానులకు ఉత్సాహాన్ని, ఉత్కంఠను అందిస్తుంది. అయితే, కొన్నిసార్లు ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లలో బ్యాట్స్‌మెన్‌లు అనుకున్నంతగా రాణించలేక, చాలా తక్కువ స్కోర్లు నమోదైన సందర్భాలూ ఉన్నాయి.

పాకిస్తాన్ అత్యల్ప స్కోరు %-% 83 పరుగులు (2016 ఆసియా కప్)భారత్-పాకిస్తాన్ టీ20 చరిత్రలో పాకిస్తాన్ జట్టు నమోదు చేసిన అత్యల్ప స్కోరు 83 పరుగులు. ఇది 2016 ఫిబ్రవరి 27న మీర్‌పూర్‌లో జరిగిన ఆసియా కప్ టీ20 మ్యాచ్‌లో నమోదైంది. ఈ మ్యాచ్‌లో భారత బౌలర్ల అద్భుత ప్రదర్శన ముందు పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్‌లు నిలబడలేకపోయారు. కేవలం 17.3 ఓవర్లలోనే పాకిస్తాన్ జట్టు ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్‌ను భారత్ సులభంగా గెలుచుకుంది. ఇప్పటి వరకు ఇరు జట్ల టీ20 చరిత్రలో ఇదే అత్యల్ప స్కోరు రికార్డుగా నిలిచింది.న్యూయార్క్‌లో డబుల్ లో-స్కోర్ థ్రిల్లర్ (2024)2024 జూన్ 9న



న్యూయార్క్‌లో జరిగిన మ్యాచ్‌లో ఇరు జట్ల బ్యాట్స్‌మెన్‌లు నిరాశపరిచారు. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి కేవలం 113 పరుగులు మాత్రమే చేసింది. దీనికి సమాధానంగా, భారత్ కూడా లక్ష్యాన్ని చేరుకోవడానికి చాలా కష్టపడింది. కేవలం 119 పరుగులు మాత్రమే చేయగలిగింది. అయితే, చివరి ఓవర్‌లో ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌ను భారత్ 6 పరుగుల తేడాతో గెలిచి పాకిస్తాన్‌ను ఓడించింది. ఇది భారత్-పాక్ చరిత్రలో అత్యంత తక్కువ స్కోరుతో కూడిన థ్రిల్లర్‌లలో ఒకటిగా గుర్తుండిపోయింది. దుబాయ్, కొలంబోలలో పాకిస్తాన్ బ్యాటింగ్ వైఫల్యాలు దుబాయ్‌లో పాకిస్తాన్ ఫ్లాప్ షో (2025): 2025 సెప్టెంబర్ 14న దుబాయ్‌లో జరిగిన మ్యాచ్‌లో కూడా పాకిస్తాన్ బ్యాటింగ్ విఫలమైంది. జట్టు 20 ఓవర్లు పూర్తిగా ఆడి 9 వికెట్ల నష్టానికి 127 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. ఈసారి ఆసియా కప్ ఫైనల్ కూడా దుబాయ్‌లోనే జరగనుంది. ఈ చరిత్రను పాకిస్తాన్ మళ్ళీ పునరావృతం చేయకుండా చూసుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. కొలంబోలోనూ తక్కువ స్కోరు (2012): ఇంతకుముందు 2012 సెప్టెంబర్ 30న కొలంబోలో జరిగిన మ్యాచ్‌లోనూ పాకిస్తాన్ జట్టు భారత్ ముందు తక్కువ స్కోరుకే ఆలౌట్ అయింది. భారత బౌలర్ల అద్భుత ప్రదర్శన కారణంగా పాకిస్తాన్ కేవలం 128 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ మ్యాచ్‌లోనూ భారత్ సునాయాసంగా విజయం సాధించింది. అత్యల్ప స్కోర్ల రికార్డులో ఎవరు ముందు?భారత్, పాకిస్తాన్ మధ్య ఇప్పటి వరకు నమోదైన అత్యల్ప స్కోర్ల రికార్డులలో పాకిస్తాన్ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తుంది. టాప్ 5 అత్యల్ప స్కోర్ల రికార్డులలో పాకిస్తాన్ జట్టు 4 సార్లు ఉంది. భారత్ పేరు కేవలం ఒకసారి మాత్రమే ఉంది, అది 2024లో న్యూయార్క్‌లో చేసిన 119 పరుగులు. అయితే, భారత్ ఆ మ్యాచ్‌ను కూడా గెలుచుకుంది. ఈ గణాంకాలను బట్టి చూస్తే, ఫైనల్‌లో పాకిస్తాన్ తమ బ్యాటింగ్ ప్రదర్శనపై మరింత దృష్టి పెట్టాలని తెలుస్తోంది.

# తొలి సీజన్ నుంచి తడబాటు

క్రికెట్ అభిమానులను రంజింపజేస్తూ భారత పురుషుల జట్టు రెండు పర్యాయాలు వన్డే వరల్డ్ కప్ ను ముద్దాడింది. కానీ, మహిళల జట్టు మాత్రం ఒక్కటంటే ఒక్కసారి కూడా ఈ ట్రోఫీని అందుకోలేదు. గతంలో రెండు పర్యాయాలు ఫైనల్ చేరినా రన్నరప్‌తోనే సరిపెట్టుకుంది టీమిండియా. ఆరంభ ఎడిషన్ నుంచి అందని ద్రాక్షలా ఊరిస్తున్న ప్రపంచకప్‌ను పట్టేయాల్సిన సమయం వచ్చింది. సొంతగడ్డపై మరో మూడు రోజుల్లో మెగా టోర్నీ ప్రారంభం కానుంది. దాంతో.. వరల్డ్ కప్ ఛాంపియన్ అనిపించుకునేందుకు ఇంతకంటే మంచి తరుణం ఉండదంటున్నారు విశ్లేషకులు. హర్మన్‌ప్రీత్ కౌం) సేన 'ఇప్పుడు కాకుంటే ఇంకెప్పుడు' అనే స్లోగన్‌తో ట్రోఫీ వేటకు సిద్ధమవుతోంది.వరల్డ్ కప్.. ఒక్కసారి గెలిచినా చాలు జన్మధన్యమైనట్టే అనుకుంటారు క్రికెటర్లు. జాతీయ జట్టుకు ఆడడం ఎంత షంతోషాన్ని ఇస్తుందో.. ప్రపంచకప్ విజేత అనే ట్యాగ్ అంతకు వెయ్యిరెట్ల ఆనందాన్ని ఇస్తుంది ఎవరికైనా. అదేంటోగానీ.. భారత మహిళా జట్టు మాత్రం ఏళ్లుగా ట్రోఫీ కోసం నిరీక్షిస్తోంది. ఆసియా కప్‌ను రికార్డు స్థాయిలో ఏడుసార్లు గెలుపొందిన భారత్.. వరల్డ్ కప్ ట్రోఫీ వేటలో తడబడుతూ వస్తోంది.ఫైనల్ ఫోబియాతో రెండుసార్లు టైటిల్ వేటలో తడబడింది మన టీమ్. 2005లో ఫైనల్ చేరినా ఆస్ట్రేలియా చేతిలో 98 పరుగుల తేడాతో ఓటమి ఎదురైంది. అనంతరం 2017లో ఇంగ్లండ్ 9 పరుగుల తేడాతో టీమిండియాను ఓడించింది. ఫలితంగా వెటరన్ ప్లేయర్లు మిథాలీ రాజ్, ఝులాన్ గోస్వామి.. నుంచి హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన వరకూ వన్డే వరల్డ్ కప్ కలను



నిజం చేసుకోలేకపోయారు.ఓపెనర్లు ఫామ్‌లో. సెప్టెంబర్ 30 నుంచి జరుగబోయే వరల్డ్ కప్ పోటీలకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. స్వదేశంలో మెగా టోర్నీ నిర్వహిస్తుండడంతో ఈసారి ట్రోఫీపై ఆశలు పెట్టుకుంది హర్మన్‌ప్రీత్ బృందం. ఎందుకంటే.. ఈ ఏడాది జట్టు సూపర్ ఫామ్‌లో ఉంది. ముఖ్యంగా ఓపెనర్లు స్మృతి మంధాన ప్రతీకా రావల్ పరుగుల వరద పారిస్తున్నారు. ఈ సంవత్సరలో టీమిండియా 14 వన్డేల్లో పదింటా విజయం సాధించింది. ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో మంధాన రెండు సెంచరీలతో చెలరేగింది.భారత జట్టు వరల్డ్ కప్ ట్రోఫీ నిరీక్షణకు తెరపడాలంటే టాపార్డర్‌లో ప్రతీకా, మంధాన, కెప్టెన్ కౌర్, జెమీమా రాణించడం చాలా ముఖ్యం. మిడిలార్డర్‌లో హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, రీచా ఘోష్, రాధా యాదవ్ బ్యాట్ ఝులిపించాలి. బౌలింగ్ యూనిట్‌లోని రేణుకా సింగ్, శ్రీ చరణి, స్నేహ్ రానాలు.. వికెట్ల వేట కొనసాగించాల్సి ఉంటుంది. మొత్తంగా.. సమిష్టిగా చెలరేగి ఆడితేనే తొలిసారి వరల్డ్ కప్‌ను ఒడిసిపట్టడం ఖాయమే.ఒక్కసారి వరల్డ్ కప్ అందుకొని మురిసిపోవాలని భారత జట్టు ఆరాటపడుతుంటే.. ఆస్ట్రేలియా ఏకంగా ఏడుసార్లు ట్రోఫీని ఎగరేసుకుపోయింది. ఇంగ్లండ్ మూడు పర్యాయాలు, న్యూజిలాండ్ ఒకసారి ప్రపంచ కప్‌ను తన్నుకుపోయాయి. టీమిండియా సహా దక్షిణాఫ్రికా, వెస్టిండీస్, శ్రీలంక, పాకిస్థాన్.. జట్లు కూడా ట్రోఫీ గెలవాలనే పట్టుదలతో ఉన్నాయి. అయితే.. వరల్డ్ కప్ చరిత్రలో తిరుగులేని ఆధిపత్యం చెలాయిస్తున్న ఆసీస్‌కు చెక్ పెడితినే కప్ అందుతుంది. మరి.. కంగారూలను దాటి కొత్త ఛాంపియన్‌ను చూస్తామా? లేదా? అనేది నవంబర్ 2న తేలియనుంది.

# పాక్‌తో మ్యాచ్ అనంతరం పొలిటికల్ కామెంట్స్ చేసిన టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

పై ఐసీసీ జరిమానా విధించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అతడి మ్యాచ్ ఫీజలో 30 శాతం ఫైన్ కింద చెల్లించాలని ఐసీసీ పేర్కొంది. ఆసియా కప్‌లో భాగంగా పాక్‌తో తొలి మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. మ్యాచ్ అనంతరం మీడియాతో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ మాట్లాడుతూ ఈ విజయాన్ని భారత సాయుధ దళాలకు అంకితమిస్తున్నామని అన్నారు. పహల్గాం దాడుల బాధితులకు కూడా సంఘీభావం తెలిపారు ఈ ప్రకటనపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పాక్ క్రికెట్ బోర్డు ఐసీసీకి ఫిర్యాదు చేసింది. ఇటీవల ఐసీసీ మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ ఆధ్వర్యంలో ఈ విషయమై విచారణ కూడా జరిగింది. అయితే, తానేమీ తప్పు చేయలేదని సూర్యకుమార్ యాదవ్ ఈ సందర్భంగా స్పష్టం చేయలేదు. కానీ తదుపరి మ్యాచ్‌ల్లో ఎలాంటి రాజకీయ కామెంట్స్ చేయొద్దని ఐసీసీ అతడికి స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. ఇక ఈ విషయమైన పత్రికా ప్రకటన కూడా విడుదల చేస్తామని ఐసీసీ వర్గాలు మీడియాకు తెలిపాయి. అయితే, ఫైనల్స్ తరువాతే ఈ ప్రకటన ఉంటుందని కూడా పేర్కొన్నాయి ఇదిలా ఉంటే.. పాక్ ఫాస్ట్ బౌలర్ హరీస్ రవూఫ్‌పై కూడా ఐసీసీ జరిమానా విధించింది. ఆసియా కప్ సూపర్ 4



మ్యాచ్‌లో దురుసుతగా ప్రవర్తించినందుకు అతడి మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానాగా చెల్లించాలని ఆదేశించింది. మరో పాక్ క్రికెటర్ విడిచిపెట్టింది. అతడిపై ఎలాంటి ఫైన్ విధించలేదు. గన్ షాట్ ఇస్తున్నట్టు సైగలు చేసిన ఫలితంగా ఈ ఫైన్ విధించింది. అయితే, తామేమీ తప్పు చేయలేదని రవూఫ్, ఫర్హాన్ కూడా విచారణ సందర్భంగా పేర్కొన్నారు ప్రభుత్వం భారత్, పాక్ మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాక్‌తో తొలి మ్యాచ్‌లో టీమిండియా క్రీడాకారులు పాక్ జట్టు సభ్యులకు కరచాలనం చేయకుండా సైలెంట్ బాయ్‌కాట్ చేసిన విషయం తెలిసిందే.

# ఔషధాలపై 100% సుంకం అక్టోబర్ 1 నుంచి అమలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి టారిఫ్ గన్ పేల్చారు.తమ దేశంలోకి వచ్చే ఔషధ రంగ దిగుమతులపై ఏకంగా 100 శాతం సుంకాలుంటాయని ప్రకటించారు.

వచ్చే నెల మొదలు అమల్లోకి వచ్చే ఈ నిర్ణయంతో భారతీయ ఫార్మా రంగంలో ఒక్కసారిగా ప్రకంపనలు చెలరేగాయి. మన విదేశీ మార్కెట్లలో అగ్రరాజ్యం వాటానే ప్రధానం మరి.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ సుంకాల మోత మోగించారు. తమ దేశంలోకి వచ్చే అన్ని బ్రాండెడ్, పేటెంటెడ్ ఫార్మాస్యూటికల్స్ దిగుమతులపై అక్టోబర్ 1 నుంచి 100 శాతం సుంకాలుంటాయని అమెరికా కాలమానం ప్రకారం గురువారం తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్' ద్వారా ప్రకటించారు. దీంతో భారతీయ ఫార్మా రంగం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. మెజారిటీ ఔషధ తయారీ సంస్థలకు అమెరికా మార్కెట్ నుంచి వచ్చే ఆదాయమే కీలకం. ఇప్పుడీ సుంకాలు దానికి గండికొట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి మరి. కాగా, విదేశీ సంస్థలు అమెరికాలో ఏర్పాటు చేసిన తమ ప్లాంట్లలో ఔషధాలను తయారుచేస్తే, లేదా అమెరికాలో ప్లాంట్ల నిర్మాణం చేపడుతున్నాగానీ ఆయా సంస్థల ఉత్పత్తులపై ఈ సుంకాలు ఉండబోవని ట్రంప్ తెలిపారు. కాగా, భారీ ట్రక్కుల దిగుమతిపై 25 శాతం, కిచెన్ క్యాబినెట్, బాత్రూం వానిటీలపై పడనున్నాయి.నిపుణులేమంటున్నారు?ట్రంప్ తాజా టారిఫ్‌లు బ్రాండెడ్, పేటెంటెడ్ ఫార్మాస్యూటికల్స్‌పైనేనని ఇండస్ట్రీ నిపుణులు చెప్తున్నారు. కాబట్టి భారతీయ ఫార్మా సంస్థలపై ఈ సుంకాల పెద్దగా ప్రభావం ఉండబోదని అంటున్నారు. అమెరికాకు భారత్ నుంచి పెద్ద మొత్తంలో జనరిక్ ఔషధాలే ఎగుమతి అవుతున్నాయని గుర్తుచేస్తున్నారు. కానీ ట్రంప్ తర్వాతి లక్ష్యం జనరిక్ ఔషధాల ఎగుమతులే అయితే భారత్‌కు తిప్పలు తప్పవన్న అభిప్రాయాన్ని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్ పెట్టుబడుల ప్రధాన వ్యూహకర్త డాక్టర్ వీకే విజయకుమార్ వ్యక్తం చేస్తున్నారు. కాగా, జనరిక్ ఔషధాలపైనా టారిఫ్‌లు పడుతాయా? లేదా? అన్నదానిపై స్పష్టత లేదని చాయిస్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్‌కు చెందిన మైత్రీ




సేథ్ అంటున్నారు. అయితే 2022లో భారతీయ సంస్థలు ఎగుమతి చేసిన ఔషధాలతో అమెరికన్ల వైద్య ఖర్చులు 219 బిలియన్ డాలర్లు ఆదా అయ్యాయి. 2013-2022 మధ్య 1.3 ట్రిలియన్ డాలర్లని అంచనా. ఇదంతా జనరిక్ ఔషధాల వల్లేనని, కనుక వాటిపై సుంకాలు అమెరికన్లకే నష్టమని భారతీయ పరిశ్రమ ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. ఫార్మా షేర్లు ధమాల్‌ఫార్మాపై ట్రంప్ టారిఫ్‌లు ఒక్కసారిగా భారతీయ స్టాక్ మార్కెట్లలోని ఔషధ రంగ సంస్థల షేర్లను షేక్ చేశాయి. నిజానికి అమెరికా మార్కెట్ నుంచి చాలా సంస్థలకు వస్తున్న ఆదాయం జనరిక్ ఔషధాల అమ్మకాలతోనేనని తెలిసినా నష్టాలు తప్పలేదు. శుక్రవారం బీఎస్ఈ ట్రేడింగ్‌లో మదుపరులు భయాందోళనలకు గురికావడంతో వోక్‌హార్డ్ లిమిటెడ్ షేర్ విలువ అత్యధికంగా 9.40 శాతం క్షీణించింది. అలాగే ఇండొకో రెమెడీస్ 5.35 శాతం, జైడస్ లైఫ్‌సైన్సెస్ 4.21 శాతం, గ్లెన్‌మార్క్ ఫార్మా 2.99 శాతం, నాట్కో ఫార్మా 2.65 శాతం, సన్ ఫార్మా 2.55 శాతం, లుపిన్ 2.07 శాతం, డాక్టర్ రెడ్డీస్ 1.73 శాతం, సిప్లా, అరబిందో ఫార్మా షేర్లూ పడ్డాయి.

సన్ ఫార్మా, రెడ్డీస్‌పై.సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్‌పై టారిఫ్‌ల ప్రభావం ఉండొచ్చన్న అంచనాలున్నాయి. బ్రాండెడ్ జనరిక్స్‌పై ప్రభావం ఉంటుందా? ఉండదా? అన్నదానిపై అస్పష్టత నెలకొన్నదని ఎస్బీఐ సెక్యూరిటీస్‌కు చెందిన సునీల్ అగర్వాల్ అంటున్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఔషధ రంగ సంస్థ రెడ్డీస్ ఆదాయంలో 47 శాతం అమెరికా మార్కెట్ నుంచే వస్తున్నది. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) 1.5 బిలియన్ డాలర్లకు చేరవచ్చని చెప్తున్నారు. గత ఏడాది అరబిందో ఫార్మా అమెరికా అమ్మకాలు 1.6 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇక సన్ ఫార్మా ఆదాయంలో ఈసారి 2.1-2.3 బిలియన్ డాలర్ల వాటా అమెరికాది ఉండొచ్చన్న అంచనాలున్నాయి. ఇందులో 55-57 శాతం ప్రత్యేక బ్రాండ్ల ద్వారానే సమకూరుతున్నది. సిప్లా, లుపిన్, జైడస్, గ్లాండ్ ఫార్మా, ఆల్కెమ్, టొరెంట్ ఆదాయాల్లోనూ అమెరికా వాటా 3 బిలియన్ డాలర్లదాకా ఉంటుందని అంచనా. భారతీయ ఔషధ రంగ సంస్థలకున్న ప్రధానం. అగ్రరాజ్యంలో వాడుతున్న ఔషధాల్లో మూడింటా ఒక వంతు భారత్ నుంచి వచ్చినవే.జనరిక్ మందుల్లో 45 శాతానికిపైగా, బయోసిమిలర్ డ్రగ్స్‌లో 15 శాతం మనవే.రెడ్డీస్, అరబిందో, జైడస్, సన్, గ్లాండ్ ఫార్మా వార్షిక ఆదాయాల్లో అమెరికా నుంచే 30-50 శాతం.ఏటా భారతీయ ఔషధ ఎగుమతుల్లో అమెరికా వాటా సుమారు 35 శాతం.గత ఆర్థిక సంవత్సరం అమెరికాకు భారత ఔషధ ఎగుమతుల విలువ దాదాపు 10 బిలియన్ డాలర్లు.

# క్రెడిట్ స్కోర్ పెరగాలా క్రెడిట్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన 5 విషయాలు

క్రెడిట్ కార్డ్ బిల్లులను సకాలంలో, పూర్తిగా చెల్లించడం మీ క్రెడిట్ స్కోర్‌కు చాలా ముఖ్యం. ఆలస్య చెల్లింపులు, కనీస బకాయిలు లేదా డిస్కౌంట్‌తో సెటిల్‌మెంట్లు మీ స్కోర్‌ను తగ్గిస్తాయి. కార్డ్ లిమిట్‌ను పూర్తిగా ఉపయోగించడం, పాత కార్డులను రద్దు చేయడం కూడా మంచిది కాదు.చెల్లించని బిల్లు.. క్రెడిట్ కార్డ్ ఉన్న వాళ్లు చెల్లించని బిల్లులు లేదా బకాయిలు ఉండకూడదు. వాటిని సకాలంలో చెల్లించాలి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ బిల్లులు, లోన్ లు గడువు తేదీకి ముందు ఎప్పుడైనా చెల్లించవచ్చు. కొంతమంది ఒక్క రోజే కదా లేట్ అయింది.. ఏం కాదులే అని అనుకుంటారు. కానీ, లేట్ ఫీజు పడుతుంది. క్రెడిట్ స్కోర్ కూడా తగ్గుతుంది. చెల్లించని బిల్లు.. క్రెడిట్ కార్డ్ ఉన్న వాళ్లు చెల్లించని బిల్లులు లేదా బకాయిలు ఉండకూడదు. వాటిని సకాలంలో చెల్లించాలి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ బిల్లులు, లోన్ లు గడువు తేదీకి ముందు ఎప్పుడైనా చెల్లించవచ్చు. కొంతమంది ఒక్క రోజే కదా లేట్ అయింది.. ఏం కాదులే అని అనుకుంటారు. కానీ, లేట్ ఫీజు పడుతుంది. క్రెడిట్ స్కోర్ కూడా తగ్గుతుంది.పూర్తి చెల్లింపు.. క్రెడిట్ కార్డ్ బకాయిలను క్లియర్ చేసేటప్పుడు, కనీస బకాయికి బదులుగా మొత్తం బిల్లును చెల్లించాలని నిర్ధారించుకోవాలి . కనీస బకాయి చెల్లించడం సరైందే అయినప్పటికీ, క్రెడిట్ స్కోర్‌ను పెంచుకోవాలంటే మాత్రం పూర్తి బిల్లు కట్టేయడం మంచిది. పూర్తి చెల్లింపు.. క్రెడిట్ కార్డ్



క్రెడిట్ కార్డ్ వినియోగదారులలో ఒక సాధారణ పద్ధతి. అధిక క్రెడిట్ స్కోరు కలిగి ఉండాలంటే అలా చేయకండి. మీ క్రెడిట్ కార్డ్ బిల్లు రూ.1 లక్షకు చేరుకున్నప్పుడు, దానిని రూ.70,000 కు పరిష్కరించడం మంచిగాకార్డులో పూర్తి లిమిట్‌ను ఉపయోగించడం.. క్రెడిట్ కార్డ్ వినియోగదారులలో మరొక అపోహ ఏమిటంటే, అవసరం వచ్చినప్పుడు మీరు మీ కార్డును పూర్తిగా ఉపయోగించుకోవచ్చు.

బకాయిలను క్లియర్ చేసేటప్పుడు, కనీస బకాయికి బదులుగా మొత్తం బిల్లును చెల్లించాలని నిర్ధారించుకోవాలి . కనీస బకాయి చెల్లించడం సరైందే అయినప్పటికీ, క్రెడిట్ స్కోర్‌ను పెంచుకోవాలంటే మాత్రం పూర్తి బిల్లు కట్టేయడం మంచిది.పెండింగ్ బిల్లులు క్లియర్.. బిల్లులు భారీగా పెరిగినప్పుడు డిస్కౌంట్‌తో బకాయిలను పరిష్కరించడం కొంతమంది క్రెడిట్ కార్డ్ వినియోగదారులలో ఒక సాధారణ పద్ధతి. అధిక క్రెడిట్ స్కోరు కలిగి ఉండాలంటే అలా చేయకండి. మీ క్రెడిట్ కార్డ్ బిల్లు రూ.1 లక్షకు చేరుకున్నప్పుడు, దానిని రూ.70,000 కు పరిష్కరించడం మంచిగా అనిపించినా.. ఇది మీ స్కోర్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.పెండింగ్ బిల్లులు క్లియర్.. బిల్లులు భారీగా పెరిగినప్పుడు డిస్కౌంట్‌తో బకాయి లను పరిష్కరించడం కొంతమంది ఇలా చేయడం తప్పు కాకపో యినా.. ఇది మీ క్రెడిట్ స్కోరు తగ్గడానికి దారితీస్తుంది. కార్డులో పూర్తి లిమిట్‌ను ఉపయోగించడం.. క్రెడిట్ కార్డ్ వినియోగదారులలో మరొక అపోహ ఏమిటంటే, అవసరం వచ్చినప్పుడు మీరు మీ కార్డును పూర్తిగా ఉపయోగించుకోవచ్చు. ఇలా చేయడం తప్పు కాకపోయినా.. ఇది మీ క్రెడిట్ స్కోరు తగ్గడానికి దారితీస్తుంది.మీరు ఉపయోగించని పాత క్రెడిట్ కార్డు మీ దగ్గర ఉండవచ్చు, దానిని రద్దు చేయాలని అనుకుంటే మీ క్రెడిట్ స్కోరు దెబ్బతింటుంది. అధిక క్రెడిట్ పరిమితి మీరు అధిక స్కోరును నిర్వహించడానికి సహాయపడుతుంది. మీరు ఉపయోగించని పాత క్రెడిట్ కార్డు మీ దగ్గర ఉండవచ్చు, దానిని రద్దు చేయాలని అనుకుంటే మీ క్రెడిట్ స్కోరు దెబ్బతింటుంది. అధిక క్రెడిట్ పరిమితి స్కోరును నిర్వహించడానికి సహాయపడుతుంది.

# అమెజాన్‌కు భారీ జరిమానా

అమెజాన్ ప్రపంచంలోనే అతిపెద్ద ఈ-కామర్స్ సంస్థ. తన ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ సేవలపై అమెరికా ఫెడరల్ ట్రేడ్ కమిషన్ ఆరోపణలను పరిష్కరించడానికి ఏకంగా 2.5 బిలియన్ (రూ. 22,178 కోట్లు) చెల్లించడానికి అంగీకరించింది. ఈ సెటిల్‌మెంట్‌లో బిలియన్ జరిమానాగా, 1.5 బిలియన్ కస్టమర్లకు రీఫండ్‌ల రూపంలో చెల్లించబడుతుంది. కస్టమర్లను తప్పుదారి పట్టించే విధంగా ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్‌లలో చేర్చడం, ఆ తర్వాత వాటిని రద్దు చేయడంలో ఇబ్బందులు వస్తున్నాయని అనేక మంది ఫిర్యాదు చేశారు. యాంటీ ట్రస్ట్, కన్స్యూమర్ ప్రొటెక్షన్‌ను పర్యవేక్షించే సంస్థ. ఆ క్రమంలో 2023లో అమెజాన్, దాని ముగ్గురు ఎగ్జిక్యూటివ్‌లపై కేసు దాఖలు చేసింది. అమెజాన్ తన కస్టమర్లను 2010లో ఆన్‌లైన్ షాపర్ల రక్షణ కోసం రూపొందించిన చట్టాన్ని ఉల్లంఘించే విధంగా ప్రవర్తించిందని %ఖీజ% ఆరోపించింది.ప్రకారం లక్షలాది కస్టమర్లు తెలియకుండానే ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్‌లో చేరారు. దీంతోపాటు ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ రద్దు ప్రక్రియ అమెజాన్‌లో ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఆ క్రమంలో కస్టమర్లను రద్దు చేయకుండా నిరోధించేలా, తప్పుదారి పట్టించేలా



రూపొందించబడిందని ఆరోపించి ంది. ఇది కస్టమర్లను గందరగోళానికి గురిచేస్తుందని తెలిపింది.దీనిపై అమెజాన్ సెటిల్ చేసుకునేందుకు సిద్ధం కాగా, దీనిని చారిత్రాత్మకంగా అభివర్ణించింది. ఇది 10 సంవత్సరాల పాటు అమల్లో ఉంటుందని తెలిపింది. దీంతోపాటు అమెజాన్‌కు చెందిన ఇద్దరు ఎగ్జిక్యూటివ్‌లు, నీల్ లిండ్‌సే, జమీల్ ఘనీ, ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్‌లకు సంబంధించి మోసపూరిత పద్ధతుల్లో పాల్గొనకుండా నిషేధించబడ్డారు. మూడో ఎగ్జిక్యూటివ్ రస్సెల్ గ్రాండినెట్టి ఈ కేసు నుంచి తప్పించబడ్డారు.దీనిపై అమెజాన్ ప్రతినిధి మార్క్ బ్లాఫ్కిన్ స్పందించారు. అమెజాన్, మా ఎగ్జిక్యూటివ్‌లు ఎల్లప్పుడూ చట్టాన్ని అనుసరించారని తెలిపారు. కానీ ఈ సెటిల్‌మెంట్ మేము ముందుకు సాగడానికి, కస్టమర్లకు మరింత సేవలు అందించేందుకు అవకాశం ఇస్తుందని తెలిపింది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ ధర %వి%139 లేదా నెలకు ఈ సెటిల్‌మెంట్‌లో భాగంగా, అమెజాన్ కస్టమర్లకు గరిష్ఠంగా వరకు రీఫండ్‌లు అందించబడతాయి. అమెజాన్ తన ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ రద్దు ప్రక్రియను సులభతరం చేసేందుకు కూడా అంగీకరించింది. తద్వారా కస్టమర్లు సులభంగా

ఆదివారం, సెప్టెంబర్ 28, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12

# లగ్జరీ కార్ల స్మగ్లింగ్ కేసు

మలయాళ స్టార్ నటుడు దుల్కర్ సల్మాన్ ఇళ్లల్లో కస్టమ్స్ అధికారులు ఇటీవల అకస్మిక దాడులు చేసిన విషయం తెలిసిందే. 'ఆపరేషన్ నమకూర్'పేరుతో దేశవ్యాప్తంగా ఉన్న లగ్జరీ కార్ల స్మగ్లింగ్‌పై కస్టమ్స్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ దర్యాప్తులో భాగంగానే దుల్కర్ వద్ద ఉన్న 2004 మోడల్ ల్యాండ్ రోవర్ డిఫెండర్ కారుని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ వాహనానికి సరైన పత్రాలు లేకుండా అక్రమ మార్గంలో దిగుమతి అయ్యాయని పన్ను ఎగవేతకు పాల్పడ్డారని కస్టమ్స్ అధికారులు ఆరోపిస్తున్నారు. అయితే కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న తన లగ్జరీ కారును విడుదల చేయాలని కోరుతూ దుల్కర్ కేరళ హైకోర్టును ఆశ్రయించారు. దుల్కర్ తన పిటిషన్‌లో పేర్కొంటూ.. కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న తన 2004 ల్యాండ్ రోవర్ డిఫెండర్ కారు అంతర్జాతీయ రెడ్ క్రాస్ కమిటీ ద్వారా న్యూఢిల్లీలోని ఐసీఆర్సీ ప్రాంతీయ ప్రతినిధి కార్యాలయానికి రవాణా చేయబడి కన్సైన్‌మెంట్ బిల్లు ద్వారా క్లియర్ చేయబడిందని దుల్కర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆ వాహనానికి మోటార్ వెహికల్ అథారిటీ నుంచి రిజిస్ట్రేషన్ జరిగిందిని అన్నారు. ఆ కారును 'ఆర్‌పీ ప్రమోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్' నుంచి కొనుగోలు చేశానని ఆ సంస్థ దానిని హబీబ్ మొహమ్మద్ అనే వ్యక్తి నుండి తీసుకుందని అతని పేరు మీదే అది రిజిస్టర్ అయి ఉందని దుల్కర్ వివరించారు. వాహన పత్రాలను పరిశీలించకుండా కస్టమ్స్ అధికారులు తొందరపాటుగా కారును స్వాధీనం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. కేసు విచారణ పూర్తయ్యే వరకు కారు నిరుపయోగంగా ఉండిపోతే వాతావరణ పరిస్థితుల వల్ల అది పాడైపోతుందని, అందుకే దాన్ని తనకు విడుదల చేస్తే కండీషన్‌లో ఉంచుతానని ఆయన హామీ ఇచ్చారు. అందుకే జప్తు మెమోను రద్దు చేసి వాహనాన్ని తనకు విడుదల చేయాలని కోరారు. దుల్కర్ సల్మాన్ పిటిషన్‌పై విచారణ జరిపిన కేరళ హైకోర్టు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్‌ను వివరణ కోరింది. అలాగే తదుపరి విచారణను సెప్టెంబర్ 30వ తేదీకి వాయిదా వేసింది.



# కాంతార ప్రీక్వెల్ కోసం బరిలోకి దిగుతున్న ఎన్టీఆర్




# అందాలు ఫుల్లు ఆఫర్స్ నిల్లు

టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒకటి రెండు చిత్రాలతో ఫేమస్ అయిన హీరోయిన్లలో రాశిసింగ్ ఒకరు. అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. కానీ ఈ ముద్దుగుమ్మకు ఆశించిన స్థాయిలో మాత్రం ఆఫర్స్ రావడం లేదు. ప్రస్తుతం ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట వైరలవుతున్నాయి.రాశి సింగ్.. తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనకంటూ మంచి ఇమేజ్ సంపాదించుకుంద. ఆది సాయి కుమార్ జోడిగా శశి మూవీతో తెలుగు తెరకు పరిచయమైంది ఈ అమ్మడు. రాశి సింగ్.. తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనకంటూ మంచి ఇమేజ్ సంపాదించుకుంద. ఆది సాయి కుమార్ జోడిగా శశి మూవీతో తెలుగు తెరకు పరిచయమైంది ఈ అమ్మడు.ఆ తర్వాత సంతోష్ శోభన్ సరసన ప్రేమ్ కుమార్, భూతద్దం భాస్కర నారాయణ, ప్రసన్న వదనం, బ్లైండ్ స్పాట్ వంటి సినిమాలతో ప్రేక్షకులను అలరించింది. అలాగే ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు చిత్రంల నటించింది. ఆ తర్వాత సంతోష్ శోభన్ సరసన ప్రేమ్ కుమార్, భూతద్దం భాస్కర నారాయణ, ప్రసన్న వదనం, బ్లైండ్ స్పాట్ వంటి సినిమాలతో ప్రేక్షకులను అలరించింది. అలాగే ఒక పార్వతి ఇద్దరు దేవదాసులు చిత్రంల నటించింది.అందం, అభినయంతో కుర్రాళ్లకు కునుకు లేకుండా చేసిన ఈ ముద్దుగుమ్మకు అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. వరుస హిట్స్ అందుకున్నప్పటికీ ఈ భామకు అంతగా అవకాశాలు రావడం లేదు. ప్రస్తుతం ఆఫర్స్ కోసం వెయిట్ చేస్తుంది. అందం, అభినయంతో కుర్రాళ్లకు కునుకు లేకుండా చేసిన ఈ ముద్దుగుమ్మకు అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. వరుస హిట్స్ అందుకున్నప్పటికీ ఈ భామకు అంతగా అవకాశాలు రావడం లేదు. ప్రస్తుతం ఆఫర్స్ కోసం వెయిట్ చేస్తుంది.అటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న రాశి సింగ్.. నిత్యం ఏదోక ఫోటోషూట్ షేర్ చేస్తుంది. ట్రెడిషనల్, గ్లామరస్ ఫోటోలతో రచ్చ చేస్తుం ది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న రాశి సింగ్.. నిత్యం ఏదోక ఫోటోషూట్ షేర్ చేస్తుంది. ట్రెడిషనల్, గ్లామరస్ ఫోటోలతో రచ్చ చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పు డు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.చీరకట్టులో చిరునవ్వుతో మెస్మరైజ్ చేస్తుంది ఈ ముద్దుగుమ్మ. రాశి సింగ్ షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు తెగ వైరలవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగులో మరిన్ని ఆఫర్స్ కోసం వెయిట్ చేస్తుంది. చీరకట్టులో చిరునవ్వుతో మెస్మరైజ్ చేస్తుంది ఈ . రాశి సింగ్ షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు తెగ వైరలవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగులో మరిన్ని ఆఫర్స్ కోసం వెయిట్ చేస్తుంది.



అందాల ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ ఇటీల 'కిష్కింధకాండ' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రం ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ సందర్భంగా మీడియాతో మాట్లాడిన అనుపమ, ఓ విలేఖరి వ్యాఖ్యపై ఘాటుగా స్పందించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆమె రియాక్షన్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ఓ విలేఖరి అనుపమను ఉద్దేశించి, మీరు 'టిల్లు స్క్వేర్' లాంటి సినిమాల్లో నటించడం జీర్ణించుకోలేక పోయాం అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు.ఇది విన్న అనుపమ ఒక్కసారిగా సీరియస్ అయ్యి, తీవ్ర అసహనంతో స్పందిస్తూ.. "మీరు టిల్లు స్క్వేర్ చూసి డైజెస్ట్ కాలేదంటారు%ౌ% కానీ నేను 'పరదా' అనే మంచి ఫీల్ గుడ్ సినిమా చేశాను. అది మీరు చూశారా? లేదుగా! ఎందుకంటే మంచి సినిమాలు చూసేందుకు మీరు ముందుకు రారు. అలాంటి సినిమాల గురించి ఎవ్వరూ మాట్లాడరు కూడా. కానీ ఒక హాట్ టాపిక్ ఉంటే మాత్రం ఏదో ఒక కామెంట్ చేయడానికి ముందు వరుసలో ఉండిపోతారు అని అనుపమ అనడంతో విలేఖరి కాస్త అవాక్కయ్యాడు. మిగతా మీడియా ప్రతినిధులంతా కూడా కాసేపు సైలెంట్ అయ్యారు. తర్వాత అనుపమ మళ్లీ నవ్వుతూ మాట్లాడింది.అనుపమ ఇచ్చిన సమాధానానికి అభిమానుల నుంచి మాత్రం మంచి స్పందన అందుకుంది. అనుపమ నటించిన తాజా హారర్-థ్రిల్లర్ మూవీ 'కిష్కింధకాండ' ఇటీవలే విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన ఈ సినిమా, అనుపమకు నటిగా కొత్త ఊపును ఇచ్చిందనే చెప్పాలి. ఆమె పాత్రలోని పరిణతి ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయింది. అనుపమ గత కొంతకాలంగా కమర్షియల్ పాత్రలతో పాటు, వైవిధ్యమైన కంటెంట్ ప్రాజెక్టులపై దృష్టి పెట్టింది. 'పరదా' వంటి హృద్యమైన సినిమాలు చేసినా, అవి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించలేక పోయాయి. కాగా, ఇదే సమయంలో ఓ స్టార్ హీరో ఇలా చేసి ఉంటే అదే వాళ్ల రొమాంటిక్ యాటిట్యూడ్ అంటారు, కానీ అమ్మాయిలపై మాత్రం ప్రశ్నల దాడి ఎందుకు?" అనే డిస్కషన్ ఇప్పుడు తెరపైకి వచ్చింది.

# మంచి సినిమా చేస్తే చూడరు, కమర్షియల్ మూవీ చేస్తే డైజెస్ట్ చేసుకోలేరు



పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'కాంతార: ఏ లెజెండ్ . కన్నడలో సంచలన విజయం సాధించిన 'కాంతార' చిత్రానికి ఇది ప్రీక్వెల్. రిషబ్ శెట్టి ఈ సినిమాకు కథ, దర్శకత్వం అందించడంతో పాటు ప్రధాన పాత్రలో నటించారు. తాజాగా ఈ చిత్రం తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు సంబందించిన కీలక సమాచారం బయటకు వచ్చింది. ఈ భారీ ఈవెంట్‌కు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. సెప్టెంబర్ 28న సాయంత్రం 5 గంటలకు, హైదరాబాద్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ఈ వేడుక ఘనంగా జరగనుంది.తెలుగు ట్రైలర్‌ను ఇటీవల రెబల్ స్టార్ ప్రభాస్ విడుదల చేయగా, ఇప్పుడు ప్రీ రిలీజ్ వేడుకకి ఎన్టీఆర్ హాజరవుతుండటం సినిమాపై మరింత హైప్ పెంచుతోంది. రిషబ్ శెట్టి, ఎన్టీఆర్‌ల మధ్య ఉన్న స్నేహబంధం, అనుబంధం ఈ సందర్భంగా మరోసారి కనిపించనుంది. ఎన్టీఆర్ తల్లి కర్ణాటక కావడంతో ఆయనకు కన్నడ భాషపై ప్రత్యేక అభిమానం ఉంది. గతంలో కుటుంబంతో కలిసి కర్ణాటక దేవాలయాలకు వెళ్లిన సమయంలో రిషబ్ శెట్టి కుటుంబాన్ని కలిసాడు జూనియర్. అందుకు సంబంధించిన పిక్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. చాలా రోజుల తర్వాత కాంతార ప్రీక్వెల్ ఈవెంట్‌లో ఎన్టీఆర్, రిషబ్ కలిసి కనిపించి సందడి చేయనున్నారు.చిత్ర కథ విషయానికొస్తే%ౌ% ఈసారి కథను పూర్తిగా కొత్త కోణంలో చూపించనున్నారు. 'కాంతార'లో సప్తమీ గౌడ కథానాయికగా కనిపించగా, ఈ ప్రీక్వెల్‌లో యువరాణిగా రుక్మిణీ వసంత్ నటిస్తున్నారు. దిల్జాన్ దేవయ్య కీలక పాత్రలో కనిపించనున్నారు. హొంబలే ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి విజయ్ కిరగందూర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా రిలీజ్ అవుతున్న 'కాంతార: ఏ లెజెండ్' ఇప్పటికే భారీ అంచనాలు పెంచుకుంది. ట్రైలర్‌కు వచ్చిన స్పందన చూస్తే, ఈ సినిమాకి అన్ని భాషల్లోనూ భారీ ఓపెనింగ్స్ ఖాయంగా కనిపిస్తున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన 'కాంతార'కి ప్రీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం ఎలా ఉంటుందో చూడాలని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో సినిమా ప్రమోషన్ మరింత ఊపందుకోనుంది.

# సీక్రెట్ రూంలో సంజన వెక్కి వెక్కి ఏడ్చిన ఇమ్మాన్యుయేల్



బిగ్‌బాస్ సీజన్ 9.. మూడో వారం కొత్త కొత్త మలుపులతో మొదలైంది. హౌస్ లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీగా వచ్చిన దివ్య నిఖితా కామనర్స్ కు షాకిచ్చింది. వారి బిహేవియర్, తప్పులను చెబుతూ గట్టిగానే ఇచ్చిపడేసింది. ఇక ఆ తర్వాత కెప్టెన్సీ టాస్కులు, గొడవలతో సాగింది. చివరకు మిడ్ వీక్ ఎలిమినేషన్ అంటూ అందరికి మరోసారి హడలెత్తించాడు బిగ్‌బాస్. నిన్నటి ఎపిసోడ్ లో కెప్టెన్సీ టాస్కులో ఐదుగురు పోటీ పడగా.. ఇమ్మాన్యుయేల్ గెలిచి మూడో కెప్టెన్ అయ్యాడు. ఆ తర్వాత అందరూ నిద్రలో ఉండగా.. అర్ధరాత్రి సైరన్ మోగించి కంటెస్టెంట్లను నిద్ర లేపాడు బిగ్‌బాస్. దీంతో అందరూ నిద్రలేచి గార్డెన్ ఏరియాకు వచ్చారు. నా చక్రవ్యూహం మొదటి అధ్యాయంలో దివ్య ఇంట్లోకి అడుగుపెట్టింది. ఇప్పుడు అందులోని మరో అధ్యాయానికి సమయం వచ్చింది. హౌస్మేట్స్ అందరూ మీకు లభించిన ఫలాల్లోని బ్లూ, బ్లాక్ సీడ్స్ ఏం తీసుకొచ్చాయో చూశారు. ఇప్పుడు రెడ్ సీడ్ పొందినవారు వంతు. ఎప్పుడూ లేని విధంగా రెడ్ సీడ్ వచ్చినవారిలో ఒకరిని హౌస్ నుంచి బయటకు పంపే అధికారాన్ని ఇస్తున్నాను. దివ్య నేను పంపిన సభ్యురాలు. ఫ్లోరా ఇమ్యూనిటీ గెలుచుకున్నారు. వీరిద్దరిని కాకుండా రెడ్ సీడ్ వచ్చినవారిలో ఒకరిని హౌస్ నుంచి బయటకు పంపేందుకు నిర్ణయించాల్సి ఉంటుంది అంటూ బిగ్‌బాస్ చెప్పాడు.దీంతో రెడ్ సీడ్ వచ్చిన భరణి, హరీష్, కళ్యాణ్, డీమాన్, రాము మాట్లాడుకోవడానికి లోపలికి వెళ్లారు. ముందుగా హరీష్ సంజన పేరు చెప్పాడు. బిగ్‌బాస్ షో దొంగతనాల షో అనిపించుకోవడం ఇష్టం లేదు అంటూ చెప్పుకొచ్చాడు. ఇక ఆమె సేఫ్ గేమ్ ఆడుతుందని రాము అన్నాడు. సంజన తర్వాత సెకండ్ ఆప్షన్ ఎవరి పేరు చెప్తారు అని భరణి అడిగితే.. నాకు ఎవరూ కనపడట్లేదు అంటూ హరీష్ చెప్పాడు. దీంతో సంజన పేరే డిసైడ్ చేద్దామా అని కళ్యాణ్ అన్నాడు. ఆ తర్వాత బిగ్‌బాస్ ముందు సంజన పేరు చెప్పారు హరీష్. ఆవిడ ఎమోషన్స్ తో ప్లే చేయడం చేస్తున్నారని డీమాన్ పవన్ అన్నాడు. దివ్యగారిని పర్సనల్ టార్గెట్ చేసి మరీ ఆవిడకు సంబంధించిన కాస్ట్యూమ్స్ దాచేయడం నచ్చలేదు అంటూ రీజన్ చెప్పాడు. ఇక అందరూ మాట్లాడక నేను మాట్లాడొచ్చా అంటూ సంజన తన అభిప్రాయం చెప్పింది. దివ్య వస్తువుల దొంగతనంలో నేను ఒంటరిగా లేను కాద.. వాళ్లకు నేను ఒక్కదాన్నే కనిపిస్తున్నానా నాకు తెలీదు. ఈరోజు నాకు దివ్య థర్డ్ ర్యాంక్ ఇచ్చింది. నేను థర్డ్ ప్లేస్ లో ఉన్నాను కాబట్టి తను స్ట్రాంగ్ గా ఉందని అని పక్కకి జరిపేస్తే మా దారి క్లియర్ అవుతుందని అనుకున్నారో.. కాంపిటేషన్ లో నన్ను కార్నర్ చేసి బయటకు పంపిస్తున్నారా నాకు తెలీదు.. నేను ఎవరినీ పర్సనల్ హర్ట్ చేయలేదు. నా దగ్గరికి వచ్చి అటాక్ చేస్తే నేను డిఫెండ్ చేసుకున్నాను. నన్ను క్లియర్ గా కార్నర్ చేస్తున్నారు. నేను మాత్రం షో కోసం 100 కాదు 500 పర్సంట్ ఇచ్చాను అంటూ చెప్పుకొచ్చింది సంజన.సంజన మిడ్ వీక్ ఎలిమినేషన్ కావడంతో ఇమ్మాన్యుయేల్ వెక్కి వెక్కి ఏడ్చాడు. నువ్వు ఏడిస్తే నేను ఏడుస్తా.. దేవుడికి చూడు నాకు బయట ఇంకొక బిడ్డ ఉన్నాడు.. నేను పోయి తనని చూడాలని ఉందేమో.. నువ్వు టైగర్ ఏడవకూడదు. నేను ఒంటరిగా పోతున్నాను. నీతో అందరూ ఉన్నారు అంటూ కన్నీళ్లు పెట్టుకుంది సంజన. ఆ తర్వాత ఇమ్మా మరింత ఎమోషనల్ అయ్యాడు. నేను షో కోసం ఏదోకటి చేస్తాను.. అది నెగిటివ్ అయినా పర్లేదు.. నా తప్పులు నీ మీద పడకూడదు అంటీరీ తను తప్పు చేసేటప్పుడు నన్ను దగ్గరకు రానివ్వలేదు అనుకుంటూ ఇమ్మా ఏడుస్తుంటాడు. ఇదంతా సంజన సీక్రెట్ రూంలో నుంచి చూస్తుంది. ఆ తర్వాత ఆ ఐదుగురు డిస్కస్ చేసిన వీడియో కావాలని రిక్వెస్ట్ చేస్తుంది సంజన. వచ్చిన రెండు వారాలు కంటిన్యూగా రాత్రంతా ఏడ్చింది. అందుకే ఆమెను అరగంట నవ్వించి పడుకోవడం స్టార్ట్ చేశా.. అప్పుడు పడుకునేది. పిల్లల్ని మిస్ అవుతున్నాను అనేది. కానీ ఆ బాధ ఎప్పుడూ చూపించలేదు అని చెబుతూ ఏడ్చాడు ఇమ్మాన్యుయేల్.

# సినిమా బాన్ చేయాలని డిమాండ్ చేశారు



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం విశ్వంభర చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.ఇందులో ఆషిక రంగనాథ్, త్రిష హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ మూవీపై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీజర్ ఆకట్టుకున్నాయి. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాతోపాటు డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓప్రాజెక్ట్ చేస్తున్నారు చిరంజీవి. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ కూడా జెట్ స్పీడ్ తో జరుగుతుంది. ఈ సినిమా మన శంకరవరప్రసాద్ గారు పండక్కి వస్తున్నారు అనే టైటిల్ ను ఖరారు చేశారు.హీరోయిన్‌గా ఇండస్ట్రీని ఊపేసింది.. నాగార్జున మాత్రం రిజెక్ట్ చేశాడు.. ఆమె ఎవరో తెలుసా.?ఇదిలా ఉంటే మెగాస్టార్ సినిమాను ఒకానొక సమయంలో బ్యాన్ చేయాలని పెద్దెత్తున వాదనలు జరిగాయి. మహిళా సంఘాలు చిరంజీవి సినిమా పై మండిపడ్డారు. కానీ ఆ సినిమా విడుదల తర్వాత మంచి విజయాన్ని అందుకుంది. ఏకంగా 100రోజులు ఆడింది ఆ సినిమా.. ఇంతకూ ఆ సినిమా ఏదో తెలుసా.? ఆ సినిమానే అల్లుడా మజాకా.. 1995లో విడుదలైన ఈ సినిమా మంచి విజయం సాధించింది. ఈ.వి.వి. సత్యనారాయణ డైరెక్టర్ చేశారు. చిరంజీవి హీరోగా, రమ్యా కృష్ణ, రంభ, లక్ష్మి, కోట శ్రీనివాస రావు ఇతరులు కీలక పాత్రల్లో నటించారు. పోసాని కృష్ణము రాలి రాసిన స్క్రిప్ట్ కు రాజ్-కోటి సంగీతం అందించారు. ఈ సినిమాలో చిరంజీవి పాత్ర అల్లుడు సీతారాముడు, అతని అత్త లక్ష్మి పాత్ర మధ్య కామెడీ సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.విడుదలైన రెండు నెలల తర్వాత సినిమా వివాదాలకు గురయింది. మహిళల పాత్రలు, ముఖ్యంగా అసభ్య సన్నివేశాలు (వల్గర్ సీన్స్) కారణంగా కమ్యూనిస్టులు, హిందూ తీవ్రవాదులు బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. కానీ చిరంజీవి అభిమానులు పెద్ద సంఘటనలు చేసి ప్రతిఘటించడంతో, బ్యాన్ చేయకుండా వివాదాస్పద సీన్స్‌ను కట్ చేశారు. ఆతర్వాత కూడా మహిళా ప్రేక్షకుల నుంచి కూడా బాక్‌లాష్ వచ్చింది. కానీ సినిమా విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఏకంగా 100రోజులు ఆడింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com